


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప అన్నమయ్య

మంగళవారం | 24 ఫిబ్రవరి 2026

పేజీలు 8





### మండలస్థాయి నుండి

## పార్టీ బలోపేతానికి కృషి

### -ఇంఛార్జి చమర్తి జగన్ మోహన్ రాజు

**నందలూరు, మేజర్ న్యూస్:** మండల స్థాయి నుండి పార్టీ బలోపేతానికి కృషి చేయడం జరుగుతుందని రాజంపేట తెలుగు దేశం పార్టీ ఇంఛార్జి చమర్తి జగన్ మోహన్. రాజు అన్నారు. మండల అధ్యక్షుడు జంగం శెట్టి సుబ్బయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంకి హాజరైన చమర్తి సోమవారం నందలూరు లోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంను ప్రారంభించడం జరిగింది. అనంతరం టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు చిత్ర పట్టానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మిగతా 2లో

# కాసులు మీకు... కాలుష్యం మాకా..?



### -పంటలతోపాటు ప్రాణాలు పోయేలా ఉన్నాయి?

### -కాలుష్యంతో నిత్యం నరకయాతన పడుతున్నాం..







### -నిబంధనలకు విరుద్ధంగా క్రషర్ ఏర్పాట్లు,,,
### -చుట్టుపక్కల గ్రామాల్లో కాలుష్యం
### పెరుగుతున్న పట్టించుకోరా?
### -ఉన్నతాధికారులకు ప్రజల వినతి

**రాజంపేట, మేజర్ న్యూస్** నిబంధనల విరుద్ధంగా కాలుష్యానికి కారణమైన క్రషర్లను ఏర్పాటు చేసి కాసులు వారు సంపాదించుకుంటుంటే వారి ధన దాహానికి కాలుష్యంతో తాము మిగతా 2లో



## నేడు మాజీ సీఎం వైఎస్ జగన్ పర్యటన

### - పులివెందుల క్యాంప్ కార్యాలయంలో ప్రజాదర్బార్
### - శ్రీనందీశ్వరుడి విగ్రహ ప్రతిష్ట, ప్రత్యేక పూజల్లో పాల్గొంటారు..

**పులివెందుల(వేంపల్లె) మేజర్ న్యూస్:** వైఎస్ఆర్సీపి అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పులివెందుల నియోజకవర్గంలో రెండు రోజుల పర్యటన ఖరారు అయింది. నేడు మంగళవారం సాయంత్రం 4 గంటలకు భాకరపురంలోని క్యాంప్ కార్యాలయానికి ఆయన చేరుకుంటారు. అనంతరం ప్రజలతో మమేకమై ప్రజాదర్బార్ నిర్వహిస్తారు. రాత్రి అక్కడే నివాసంలో బస చేస్తారు. బుధవారం 25న ఉదయం 9.30లకు పులివెందుల నుంచి బయలుదేరి వేంపల్లె మండలం, మిగతా 2లో

## ఏసిబి అధికారుల ఆకస్మిక తనిఖీ

### -సింహాద్రిపురం పోలీస్ స్టేషన్‌లో తనిఖీతో ఉలిక్కిపడిన జిల్లా పోలీసు శాఖ
### -లంచం తీసుకుంటూ పట్టుబడిన సిఐ ఎస్ఐలు




**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందుల నియోజకవర్గంలోని సింహాద్రిపురం పోలీస్ స్టేషన్‌లో ఏసిబి అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మిగతా 2లో



## పేదల ఇంటికి ఏప్రిల్‌లో కేంద్రం నిధులు

### -అత్యంత పేదలకే మొదటి ప్రాధాన్యం
### -వెలువెత్తిన దరఖాస్తులు -అందరికీ మంజూరయ్యేనా...?



**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** పేదల సొంతింటి కలను సాకారం చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమవుతున్నట్లు విమర్శలు బలంగా ఉన్నాయి. పక్కా గృహాల నిర్మాణ వ్యయం నానాటికి భారీగా పెరుగుతుండడంతో నిరుపేదలకు వాటిని అందించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని చెప్పవచ్చు. ఫలితంగా సమాజంలో సొంత ఇల్లు లేని వారి సంఖ్య అధికంగా ఉంది. రాజకీయ పార్టీలు తమ ఎన్నికల ప్రచారంలో పక్క గృహాలు కట్టించి ఇచ్చే బాధ్యత తమదేనంటూ చెప్పడం అందరికీ తెలిసిందే. కానీ ఏ ప్రభుత్వం కూడా పేదల సొంతింటి కలను సాకారం చేసిన దాఖలాలు లేవు. గ్రామీణ ప్రాంతాల్లో పేదల ఇంటి నిర్మాణానికి దరఖాస్తులు వెల్లువెత్తాయి. ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పిఎంఏవై) గ్రామీణ 2.0 పథకం కింద జిల్లాలో మిగతా 2లో

### ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద

## పటిష్టమైన పోలీసు బందోబస్తు




**కడప క్రైమ్ మేజర్ న్యూస్ :** సోమవారం నుండి జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ నచ్చితే విశ్వనాథ్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నందున పరీక్షా కేంద్రాలు ఆవరణలో బయట వ్యక్తులు లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. పరీక్షా కేంద్రాల సమీపంలోని అన్ని జిరాక్స్ సెంటర్లను మూసివేయించేలా చర్యలు చేపట్టి జిల్లాలో జరుగుతున్న ఇంటర్ పరీక్షల సెంటర్ల వద్ద సిఐ లు, ఎస్ఐలతో పాటు, పోలీస్ సిబ్బందిని నియమించి పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. సెంటర్ల వద్ద మొబైల్ మిగతా 2లో

## నందీశ్వర ఆలయ ప్రతిష్ట, కుంభాభిషేక మహోత్సవాల్లో ఎంపి వైఎస్ అవినాష్

### - మంగళ వాయిద్యాల నడుమ ఎంపికీ ఘన స్వాగతం
### - ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కడప ఎంపీ

**వేంపల్లె మేజర్ న్యూస్:** మండలంలోని నందిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీనందీశ్వర ఆలయ ప్రతిష్ట, కుంభాభిషేక మహోత్సవాల్లో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పాల్గొన్నారు. సోమవారం కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని మంగళ వాయిద్యాల నడుమ ఆలయ ఛైర్మన్ మారం శ్రీకాంత్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజల్లో ఎంపి పాల్గొన్నారు. అలాగే మహోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. ఆలయ మిగతా 2లో



# పేదల ఇంటికి ఏప్రిల్‌లో కేంద్రం నిధులు

**(మొదటి పేజీ తరువాయి)**29,631 మంది సొంతింటి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో సొంతస్థలంలో ఇంటి నిర్మాణానికి కొందరు, స్థలం ఇంటి కోసం మరికొంతమంది దరఖాస్తు చేసుకున్న వారిలో ఉన్నారు. ఇంటి కోసం వచ్చిన దరఖాస్తుల్ని క్షేత్రస్థాయి గృహ నిర్మాణ శాఖ అధికారులు తనిఖీ చేసి ఆమోదం తెలిపారు. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం మరోసారి ఆ వివరాలను పరిశీలిస్తోంది. మార్చి 3 వరకు కేంద్రం పరిశీలన గడువు ఉంది. పిఎంఏవై గ్రామీణ్ 2.0కి వచ్చిన దరఖాస్తుల్లో ఎస్సీ, ఎస్టీ లతోపాటు దివ్యాంగులు, ఇతరులు ఉన్నారు. పేదలఇళ్ల నిర్మాణాన్ని ప్రభుత్వం రెండు విభాగాలుగా చేపడుతోంది. సొంతస్థలం ఉండి అక్కడే నిర్మాణం చేపడతామనే వారికి ఇల్లు (ఆర్థిక సాయం) మంజూరు చేయనుంది. స్థలం లేకపోతే గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్ల ను కేటాయించి అక్కడ నిర్మాణం చేపట్టేందుకు ఇల్లు మంజూరు చేస్తుంది. సొంత స్థలం ఉన్న, స్థలం లేని వారి వివరాలను అధికారులు సేకరించారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో గ్రామీణ ప్రాంతాల్లో భూములు కొనుగోలు చేసి పేదలకు ఇళ్ల స్థలాలను కేటాయించిన సంగతి అందరికీ తెలిసిందే. కాగా కేంద్ర ప్రభుత్వం దరఖాస్తుదారుల్లో అత్యంత పేదలకే తొలిగా ఇళ్లను మంజూరు చేయనుంది. ఆమేరకు దరఖాస్తుదారుల నుంచి తీసుకున్న వివరాల ఆధారంగా ఎంపిక చేయనుంది. ఒంటరి మహిళలు, వితంతువులు, ఎస్సీ ,ఎస్టీ లు, బీసీలు ఇలా ప్రాధాన్య క్రమంలో ఇల్లు మంజూరు చేస్తారు. ఇదిలా ఉండగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుపేదలకు ఉచితంగా పక్కా గృహాలను పూర్తిగా నిర్మించి ఇచ్చే పరిస్థితి లేకపోవడంతో అరకొర సాయంతో లబ్ధిదారులు తమ సొంతింటి కలను సాకారం చేసుకోలేక పోతున్నారన్నది నిజం. నిర్మాణ వ్యయం భారీగా పెరిగిన కారణంగా ఇళ్ల నిర్మాణం పనులు అసంపూర్తిగా నిలిచి దర్శనమిస్తుంటాయి. ఈ పరిస్థితిపై పాలకవర్గాలు దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

## పటిష్టమైన పోలీసు బందోబస్తు

**(మొదటి పేజీ తరువాయి)**ఫోన్లు ,ఎలక్ట్రానిక్ పరికరాలు, తీసుకురాకుండా కట్టుదిట్టమైన తనిఖీలు చేపట్టామని తెలిపారు. అలాగే ప్రశ్నపత్రాల రవాణా భద్రతా పరంగా ప్రత్యేక ఎస్కార్ట్ ఏర్పాటు చేశారు. సెంటర్ల పరిసర ప్రాంతాలలో అనుమానస్పద వ్యక్తులపై నిఘా ఏర్పాటు చేసి ఎలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోపాలు ,సంఘటనలు తలెత్తకుండా పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. విద్యార్థిని, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ సూచించారు.

## నందీశ్వర ఆలయ ప్రతిష్ట, కుంభాభిషేక మహోత్సవాల్లో ఎంపి వైఎస్ అవినాష్

**(మొదటి పేజీ తరువాయి)**పరిసరాల్లో పలు ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. పూజల్లో భాగంగా మొదటి రోజు కలశ స్థాపన, గోపూజ తదితర విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 25న మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఆలయంలో నిర్వహించే పూజాది కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. ప్రజలు కూడా నందీశ్వరుడి ప్రతిష్టా కార్యక్రమాల్లో పాల్గొని కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యుడు రవికుమార్ రెడ్డి, వైసిపి కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, సర్పంచ్ సులోచనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మాజీ సీఎం వైఎస్ జగన్ పర్యటన

**(మొదటి పేజీ తరువాయి)**నందిపల్లి గ్రామానికి చేరుకుంటారు. అక్కడ వెలసిన నూతన నందీశ్వర ఆలయ విగ్రహ ప్రతిష్టా, మహోత్సవాల్లో భాగంగా నిర్వహించే ప్రత్యేక పూజల్లో పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం పులివెందుల చేరుకుని భాకరపురంలోని క్యాంప్ కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొనున్నారు.

## ఏసిబి అధికారుల ఆకస్మిక తనిఖీ

**(మొదటి పేజీ తరువాయి)**మూడు లక్షల రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన పులివెందుల రూరల్ సీ ఐ వెంకట రమణ, సింహాద్రిపురం ఎస్ఐ అనిల్ కుమార్. వివరాల్లోకి వెళ్తే, సింహాద్రిపురం పోలీస్ స్టేషన్లో ఎస్ఐ గా బాధ్యతలు నిర్వహిస్తున్న అనిల్ కుమార్, రూరల్ సీఐ వెంకట రమణలు ఒక చైన్ స్నాచింగ్ కేసులో ద్విచక్ర వాహనాన్ని గుర్తించారు. ఆ వాహనం గురించి ఆరా తీయగా అది ముందుగానే చోరీ అయిన వాహనం అని, కాశ్మీర్ నుంచి చోరీ చేసి ఆంధ్ర ప్రదేశ్ లో దాని నెంబర్ ను మార్చి విక్రయించారని తెలిసింది. దాన్ని కదిరికి చెందిన ఏజెంట్ బ్రహ్మం కొనుగోలు చేసాడని, బ్రహ్మం ని స్టేషన్ కి పిలిచి విచారించగా, తనకేమీ తెలీదని వాపోయాడని తెలిసింది. అంతట వదలని పోలీస్ లు లోతుగా విచారించగా ఆ ద్విచక్ర వాహనం ఉపయోగించి సుమారు 15 లక్షలు చోరీ చేసినట్లు తేలింది. దాంతో పోలీస్ లు ఏజెంట్ బ్రహ్మం ను 4 లక్షలు డబ్బులు ఇవ్వమని ఒత్తిడి తెచ్చారు. గత శనివారం ఒక లక్ష రూపాయలు అందచేసిన బ్రహ్మం, మిగిలిన డబ్బులు కోసం చేసిన ఒత్తిడి తట్టుకోలేక, చేసేదేమీ లేక ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. పథకం ప్రకారం సోమవారం నాడు బ్రహ్మం లక్షన్నర రూపాయలు తీసుకుని పోలీస్ స్టేషన్ కు వెళ్లగా, ఏసీబీ అధికారులు రూరల్ సీ ఐ మరియు ఎస్ ఐ లను లంచం తీసుకుంటూ ఉండగా పట్టుకున్నారు. వెంటనే లంచం సొమ్ము ను సీజ్ చేసి, అధికారులను విచారించారు. డబ్బుపై ఆశతోనే బ్రహ్మం ను డబ్బులు డిమాండ్ చేసినట్లు ఏసీబీ అధికారులకు తెలిపారు. అనంతరం ఏసీబీ అధికారులు రూరల్ సీ ఐ వెంకట రమణ ఇంటిలో కూడా సోదాలు నిర్వహించారు. ఈ ఒక్క కేసు విషయంలోనే చేశారా లేక మిగతా కేసుల్లో కూడా లంచం తీసుకున్నారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.





## మండలస్థాయి నుండి పార్టీ బలోపేతానికి కృషి

**(మొదటి పేజీ తరువాయి)** మాట్లాడుతూ నందలూరు మండలం రాజంపేట నియోజక వర్గంలోనే బలమైన పార్టీ.అని అన్నారు. తెలుగు దేశం పార్టీ కార్యకర్తల పార్టీ అని, వారికి ఏవైనా సమస్యలు వేస్తే వాటిని పరిష్కారం చేసే విధంగా మండలం లోని పార్టీ కార్యాలయం పని చేస్తుందని తెలిపారు. మండలంలో ఏ సమస్య అయిన అధ్యక్షుడు కార్యకర్తలకు అండ ఉండాలని సూచించారు. రానున్న ఎన్నికల్లో టిడిపి జెండా మండలంలో ఎగురవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ అబ్జర్వ్ చిట్టిబాబు, మాజీ ఆర్.టి. సి.చైర్మన్ ఎద్దల సుబ్బరాయుడు, సింగిల్ విండో ప్రెసిడెంట్ పసుపులేటి ప్రవీణ్, టీయన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణు గోపాల్, మాజీ ఎఎంసి చైర్మన్ ఎద్దల విజయ్ సాగర్, రాష్ట్ర బిసి కార్యదర్శి తాటి సుబ్బరాయుడు, మండల కార్యదర్శి సుబ్బరాయుడు, కో క్లస్టర్ చుక్కా యానాది, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాసులు మీకు కాలుష్యం మాకా?

**(మొదటి పేజీ తరువాయి)**నిత్యం నరకం అనుభవిస్తూ పంటలతో పాటు ప్రాణాలను కూడా కోల్పోయే పరిస్థితి వచ్చిందని రాజంపేట మండలం లింగరాజు పల్లి, హస్తివారి పల్లి, మిట్టపల్లి, దొమ్మరాచుపల్లి, పెద్ద కారంపల్లి, గుండాలపల్లి, చెర్లోపల్లి గ్రామస్తులు సోమవారం కడప జిల్లా కలెక్టర్ తో పాటు పొల్యూషన్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజంపేట మండలం మన్నూరు గ్రామంలోని సర్వే నెంబర్ 1443, 1444 సర్వే నెంబర్లలో నిబంధనలకు విరుద్ధంగా రోడ్ మెటల్ స్టోన్ క్రషర్ మరియు తార్ మిక్సింగ్ ప్లాంట్లను నడుపుతున్నారని, ఇక్కడ జరుగుతున్న పనులతో దట్టమైన చుట్టూ ఉన్న అరటి తోట, మామిడి తోటలపై పడుతుండడంతో తీవ్ర నష్టం వాటిల్లుతుందని, వ్యవసాయం చేసుకునే వారి ఆరోగ్యం దెబ్బతింటుందని వారు తెలియజేశారు. తమ గ్రామాలలో ఉండే వృద్ధులు చిన్నపిల్లలు తీవ్ర అస్వస్థకు గురవుతున్నారని, అలాగే తమ గ్రామాలకు దగ్గరలోనే సర్వేనెంబర్ 1862లో భారీ యంత్రాలతో మరో ప్రచారం ఏర్పాటు చేసేందుకు సిద్ధమయ్యారని, ఎన్నిసార్లు అధికారులకు విన్నవించుకున్న పట్టించుకోవడంలేదని, కావున ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని కాలుష్యాన్ని వెదజల్లుతున్న ఈ క్రషర్లపై దర్యాప్తు చేసి న్యాయం చేయాలని వారు కోరారు. దట్టమైన కాలుష్య పోగ వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, నిత్యం అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్నామని వారు తెలియజేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని వారు కోరారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై ఎమ్మార్వోకి ఏఐటీయూసీ వినతిపత్రం

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** భవన నిర్మాణ రంగాన్ని కాపాడండి కార్మికులకు ఉపాధి కల్పించండి మాధరాజు గంగాధర్ ఏఐటియుసి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఏఐటియుసి భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర సమితి నిర్ణయంలో భాగంగా రైల్వేకోడూరు ఎమ్మార్వో కార్యాలయం లో స్థానిక ఎంఆర్ఓ అమరేంద్ర గారికి కార్మికుల సమస్యల పైన వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలోఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మాదరాజు గంగాధర్ మాట్లాడుతూభవన నిర్మాణ కార్మికుల కనీస సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి సరైనది కాదని ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు.భవన నిర్మాణ కార్మిక చట్టం 1996 నుండి పటిష్టంగా అమలు చేయాలిప్రభుత్వ పథకాలతో సంబంధంలేకుండా వెల్ఫేర్ బోర్డు ద్వారా స్కీములను కార్మికులకు ఇవ్వాలిఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కార్మికుల క్లయములను వెంటనే మంజూరు చేయాలిప్రభుత్వం దారి మళ్లించిన వెల్ఫేర్ బోర్డు నిధులను వెంటనే బోర్డుకి జమా చేయాలిసుప్రీంకోర్టు తీర్పు ప్రకారం వెల్ఫేర్ బోర్డు నిధులను కార్మిక ప్రయోజనాలకే వినియోగించాలిపెరుగుతున్న స్టీలు సిమెంటుఇసుకతదితర నిర్మాణరంగ సామాగ్రి ధరలను అదుపు చేయాలి మన బతుకుభద్రత.భవిష్యత్తు కోసం అనేక పోరాటాలు చేసి సంక్షేమ బోర్డు చట్టాన్ని సాధించుకున్నాం ఫలితంగా లేబర్ బోర్డు ద్వారా అనేక సౌకర్యాలను కార్మికులు పొందుతూ ఉండేవారు. సంక్షేమ బోర్డు లో ఉన్న కార్మికుల వేల కోట్ల రూపాయలు నిధులను ఈ ప్రభుత్వం అత్త సొమ్ము అల్లుడు దానం లాగా మన సొమ్మును ప్రభుత్వ ము ఇతర ప్రయోజనాలకు మళ్లించి లక్షలాదిమంది బాగుంటారు మన




కార్మికులు నోట్లో మట్టు కొడుతుంది. ఇసుక కొరత వల్ల కరోనాకాలంలో పనులు లేక పోస్టులతో అల్లాడిపోతున్న కార్మికుల ఆదుకోవాలని. ఈ ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా చెవిటి వాడి ముందు శంఖం ఊదినట్లుగా ఉంది. చట్టాలు కోర్టు తీర్పులు మనకు అనుకూలంగా ఉన్న ఈ ప్రభుత్వశీ అవేవీ పట్టించుకోకుండా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం పట్ల చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తరుణంలో మన హక్కులు మనం కాపాడుకోవడం కోసం పోరాటం తప్ప వేరే మార్గం లేదని విషయాన్ని అందరూ గమనించాలని. అడగనదే అమ్మైనా అన్నం పెట్టదు అన్నట్టు. పోరాడకుండా ఫలితాలు రావన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని విజ్ఞప్తి చేశారు .ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రైల్వేకోడూరు అధ్యక్షులు కామ్రేడ్ పాండురంగయ్య భవనకార్మిక సంఘం రైల్వే కోడూరు కార్యదర్శి కామ్రేడ్ మల్లికార్జున, నరసింహులు, భాస్కర్ హరిబాబు, హేమంత్ గోపి భవన నిర్మాణకార్మికులు పాల్గొన్నారు.

## విద్యార్థులూ... మాదకద్రవ్యాల జోలికి వెళ్లొద్దు : సీఐ విశ్వనాథరెడ్డి

**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:**మాదక ద్రవ్యాల జోలికి వెళ్లి మంచి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఎర్రగుంట్ల అర్బన్ సీఐ విశ్వనాథరెడ్డి విద్యార్థులకు సూచించారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మాదకద్రవ్యాల పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తుపదార్థాలకు బానిసలైతే మీతో పాటు మీ కుటుంబం సమాజంలోతలెత్తుకోలేదన్నారు. మత్తుకు బానిసలై ఎంతో మందితమజీవితాలనునాశనం చేసుకున్నారని గుర్తు చేశారు. దీనితో ఎన్నో కుటుంబాలు రోడ్డుపాలయ్యారని తెలిపారు. కావున మంచి భవిష్యతను నాశనం చేసుకోవద్దన్నారు. అందరూ స్నేహపూర్వకంగా మెలగాలని కోరారు. మాదకద్రవ్యాలు రహిత సమాజమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు తప్పని బస్సుల కష్టాలు

**-పట్టించుకోని ఆర్టీసీ అధికారులు -ఆటోలు ఆశ్రయిస్తున్న విద్యార్థులు**



**సంబేపల్లి మేజర్ న్యూస్:** మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆదర్శ పాఠశాలలు ఉన్నాయి వీటిలో సుమారు 1000 మంది విద్యార్థులకు పైగా విద్యను అభ్యసిస్తున్నారు చాలామంది విద్యార్థులు రాయచోటి పట్టణ కేంద్రం నుంచి ఈ పాఠశాలకు వస్తుంటారు వారికి ఉదయం సాయంత్రం సమయంలో సరిపడా బస్సులు లేకపోవడంతో ఆటోలను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొందిని విద్యార్థులు వాపోతున్నారు. రాయచోటి నుంచి సంబేపల్లి వరకు ఎక్కడ చూసినా బస్టాప్ ల వద్ద విద్యార్థులు బస్సుల కోసం పడిగాపులు కాస్తుంటారు ఆర్టీసీ అధికారులు విద్యార్థులకు సరిపడా బస్సులను ఏర్పాటు చేయాలని పదేపదే విన్నవించుకుంటున్న పట్టించుకోవడంలేదని విద్యార్థులు చెబుతున్నారు నిత్యం ఆటోలో ఏదో ఒకచోట ప్రమాదం జరుగుతూనే ఉంది అయినా విదిలేని పరిస్థితిలో విద్యార్థులు ఆటోలను ఆశ్రయించాల్సి వస్తుందని పేర్కొంటున్నారు ఉదయం సాయంత్రం సమయంలో విద్యార్థులకు సరిపడా బస్సులను కేటాయించి విద్యార్థులకు సమస్యలు లేకుండా చూడాలని విద్యార్థులు ఉపాధ్యాయులు కోరుతున్నారు.

## వీఆర్వోలు సచివాలయంలో అందుబాటులో ఉండాలి

**-తహసీల్దార్ శివకుమార్**



**పీలేరు మేజర్ న్యూస్:** వీఆర్వోలు సోమవారం తప్ప మిగిలిన పని దినాల్లో వారి వారి సచివాలయం ఉంటు రైతులకు విద్యార్థులకు గ్రామస్తులకు కావలసిన పనులు చేయాలని తాసిల్దార్ శివకుమార్ తెలిపారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వోల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి ఈ మండలంలో రీ సర్వే జరుగుతున్నదని గ్రామ సర్వేయర్లతో వీఆర్ఏ తో ఉంటూ రైతులకు రైతుకు భూమికి భూమికి మధ్య తగరాదులు, వ్యత్యాసాలు రాకుండా చూడాలన్నారు. విద్యార్థులకు ఇతరులకు సర్టిఫికెట్ల కోసం వస్తుంటారు. వారిని తిప్పించుకోకుండా పనులు చేయాలని ఇప్పటివరకు వీఆర్వోల పై రైతుల నుండి ఇలాంటి ఫిర్యాదు రాలేదని భవిష్యత్తులో ఫిర్యాదులు రాకుండా చూడాలని మోటేషన్ కొరకు వచ్చే రైతులకు నుండి ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా పనులు చేయాలని కొంతమంది గ్రామస్థాయి నాయకులు చట్టాన్నికి న్యాయానికి విరుద్ధంగా పనులు చేసి ఇవ్వమని అడుగుతుంటారు. వారు ఇచ్చే డబ్బుకు ఆశపడి పనులు చేస్తే ప్రత్యర్థి మీపై ఫిర్యాదు చేస్తే పై అధికారులు విచారణ జరిపి నిజమని తెలిస్తే మీరు శాశ్వతంగా ఇండ్లకు పోవాల్సి ఉంటుందని తాసిల్దార్ శివకుమార్ తెలిపారు. ఈ సమావేశంలో వీఆర్ఏలు తోపాటు సీనియర్ సహాయకుడు వెంకటేశ్వరయ్య డిప్యూటీ తాసిల్దార్ ఎం ప్రసాద్ ఆర్ఐ మురుగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**- ప్రిన్సిపాల్ బి.ఎస్ లిషా నందిని వెల్లడి**



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** ఆదర్శ పాఠశాలలో 2026-2027 విద్యా సంవత్సరంలో ఆరో తరగతి ప్రవేశాల కొరకు ప్రవేశ పరీక్ష ద్వారా చేర్చుకొనుటకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ బి.ఎస్.లిషా నందిని,మండల విద్యాశాఖ అధికారులు రెడ్డి శేఖర్,భీమేశ్వర చారిలు తెలియజేశారు.ఈ సందర్భంగా సోమవారం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రవేశ అర్హతలు వయసు ఓసి,బీసీ కులాలకు చెందిన విద్యార్థులు 1-9- 2014 నుండి 31-8-2016 మధ్య జన్మించి ఉండాలని,అలాగే ఎస్సీ ఎస్టీ కులాలకు చెందిన విద్యార్థులు 1-9-2012నుండి 31-8-2016 మధ్య పుట్టిండాలన్నారు. ప్రభుత్వము లేక ప్రభుత్వం గుర్తింపు పొందిన పాఠశాలలో నిరవధికంగా 2024 - 25 మరియు 2025 -26 విద్యా సంవత్సరంలో చదివి ఉండాలని,2025 - 26 విద్యా సంవత్సరంలో 5వ తరగతి చదువుతూ ప్రమోషన్ అర్హత పొంది ఉండాలన్నారు.ఆన్లైన్ దరఖాస్తులు 23-2-2026 నుండి 31-3-2026 వరకు ఏదైనా ఇంటర్నెట్ సెంటర్లో ఆఆఆ.ఎంవ.ఖజూ ప్రశీజ.అఅ./ఘజూఎం.ఖజూ.ప్రశీజ.అఅ వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో అప్లై చేసుకుని తగిన డాక్యుమెంట్స్,అప్లికేషన్ ఫామ్,స్టడీ సర్టిఫికెట్,ఆధార్ కార్డ్,క్యాస్ట్ సర్టిఫికెట్,బర్త్ సర్టిఫికెట్,పాఠశాలకు చేర్చవలెను దరఖాస్తు చేయడానికి ఓసి,బీసీలకు 200 రూపాయలు మరియు ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు 125 రూపాయలు మాత్రమే ప్రవేశములు ప్రతిభ ఆధారంగా అనగా ప్రవేశ పరీక్షలు పొందిన మార్కులు ఆధారంగా మరియు రిజర్వేషన్ రూల్స్ ప్రకారం కేటాయించడం జరుగుతుందన్నారు.ప్రవేశ పరీక్ష తేదీ 12 - 4 - 2026 ఆదర్శ పాఠశాలలో జరుగునని ఆమె తెలిపారు.ఇతర వివరాలకు 9391 7342 43 అనే మొబైల్ నెంబరుని సంప్రదించాలని,ఈ అవకాశాన్ని మండల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు

**- 14,442 మంది హాజరు,761 మంది గైర్హాజరు**

**- పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** సోమవారం ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి.జిల్లా వ్యాప్తంగా 15,203 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా అందులో 14,442 మంది విద్యార్థులు హాజరు కాగా 761 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. వీరిలో జనరల్ విభాగానికి 14,012 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా,13,420 మంది విద్యార్థులు హాజరై పరీక్షలు రాశారు.592 మంది గైర్హాజరయ్యారు.అదేవిధంగా ఒకేషనల్ విభాగంలో గ్రూపులో 1,191 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 1,022 మంది హాజరు కాగా 169 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు డీఐఈఓ రవి తెలిపారు.జిల్లావ్యాప్తంగా 700 పరీక్ష కేంద్రాలలో ఇంటర్ పరీక్షలు నిర్వహించారు.ఉదయం 9 గంటలకే పరీక్ష ప్రారంభం కాగా విద్యార్థులు 8 గంటలకే ఆయా పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు.8:30 గంటలకు విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు. విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీలు చేసిన అనంతరం అనుమతించారు. పరీక్ష కేంద్రాల పరిసరాలలో జిరాక్స్ సెంటర్లు,బుక్ షాపులు, దుకాణాలను మూసివేయించారు.అన్ని పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి పలు జాగ్రత్తలు తీసుకున్నారు.పరీక్ష హాలులోకి విద్యార్థులు సెల్ ఫోన్లు,ఎలక్ట్రానిక్ పరికరాలు,స్మార్ట్ వాచ్ ల వంటివి తీసుకెళ్లకుండా క్షుణ్ణంగా తనిఖీలు చేసిన తరువాతే సెంటర్లోకి పంపించారు.పట్టణంలో ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గుంపులు,గుంపులుగా ఉండేదుకు వీలు లేకుండా 144 సెక్షన్ అమలు చేశారు.ట్రాఫిక్ సమస్య కొంతమేర ఇబ్బందులు పెట్టినా విద్యార్థులందరూ సకాలంలో తమకు కేటాయించిన సెంటర్లకు చేరుకున్నారు.విద్యార్థులకు సెంటర్ల వద్ద ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక సదుపాయాలను కల్పించారు.దీంతో విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాశారు.





# నేరాల కట్టడికే కార్డన్ సెర్చ్-సీఐ విశ్వనాథరెడ్డి

**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** నేరాల కట్టడి కోసమే కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నామని సీఐ విశ్వనాథ్ రెడ్డిఅన్నారు. సోమవారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జమ్మలమడుగు డిఎస్పి సూచనల మేరకు పట్టణ పరిధిలోని సుందరయ్య నగర్ కాలనీలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీల్లో ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలపై ఆరా తీశారు. అలాగే నెంబర్ ప్లేట్లు, సరైన సర్టిఫికెట్లు లేని 2ఆటోలు, 12ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్డన్ సెర్చ్ ముఖ్య ఉద్దేశం ప్రజలను అప్రమత్తం చేయడమే అన్నారు. ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ ప్రయాణించే సమయంలో వాహనాల అన్ని సర్టిఫికెట్లను వెంట ఉంచుకోవాలన్నారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. చట్టవిరుద్ధ కార్యకలపాలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. కార్డెన్ సెర్చ్‌లో ముద్దనూరు సీఐ నగేష్ బాబు, కొండాపురం సీఐ రాజు ఎర్రగుంట్ల ఎస్సై 2 రామాంజనేయులు, ముద్దనూరు ఎస్సై మధుసూదన్ రెడ్డి, తాళ్ల పొద్దుటూరు ఎస్సై మంజునాథ్ లతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎవరీ పల్లె పోగు ప్రసాద్....!

**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** వాహనాల దొంగతోపాటు అతడి నుంచి వాటిని కొనుగోలు చేస్తూ సహకరిస్తున్న మరో వ్యక్తిని మార్కాపురం జిల్లా బేస్తవారిపేట పోలీసులు అరెస్టు చేసిన ఉదంతం ఎర్రగుంట్లలో చర్చనీయాంసంగా మారింది. కాకినాడ జిల్లా తిమ్మాపురానికి చెందిన ఆచంట. గంగాధర్ రావు అనే వ్యక్తి మార్కాపురం జిల్లా బేస్తవారిపేట మండలం చింతల పాలెంలో ఈనెల 14న ట్రాలీ ఓ ట్రాక్టర్ ను అపహరించాడు. గంగాధరరావు బనగానపల్లి, మహానంది, ఐజా పోలీస్ స్టేషన్ల పరిధిలో మరో నాలుగు ద్విచక్ర వాహనాలు, గిద్దలూరు పరిధిలో ట్రాలీ ఆటో తస్కరించాడు. చోరీ చేసిన వాహనాలను వైయస్సార్ కడప జిల్లా ఎర్రగుంట్ల నివాసి అయిన పల్లె పోగు ప్రసాద్ అనే వ్యక్తికి విక్రయిస్తుండేవాడు. ప్రసాద్ వాటిని బయట మార్కెట్లో అధిక ధరలకు అమ్మేవాడు కంభం ఇన్చార్జి సిఐ రామకోటయ్య, ఎస్సై రవీంద్రారెడ్డి సిబ్బందితో కలిసి కోనపల్లి అడ్డరోడ్డు వద్ద వాహన తనిఖీ చేస్తుండగా గంగాధరరావు, ప్రసాద్ ట్రాక్టర్ లో వస్తూ పోలీసులకు చిక్కారు. గత ఆదివారం బేస్తవారిపేట పోలీస్ స్టేషన్ లో డిఎస్పి నాగరాజు వెల్లడించిన వివరాల మేరకు వారిద్దరి నుండి సుమారు రూ.14 లక్షల విలువైన వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించారు కాగా వాహనాలను తక్కువ ధరతో కొనుగోలు చేసి వాటిని ఇతరులకు అమ్మే సొమ్ము చేసుకున్న ప్రసాద్ వ్యవహారంపై ప్రస్తుతం ఎర్రగుంట్ల ప్రాంతంలో తీవ్ర చర్చ జరుగుతోంది. ఎవరీ ప్రసాద్ అంటూ పలువురు వాకబు చేయడం కనిపించింది.

**CHANGE OF SURNAME**

I BHATALA VEENA (OLD SURNAME) Residing at D.NO.00, VADDIPALLI PONDALUR ANNAMAYYA DISTRICT, Andhra Pradesh 516128. I changed my Surname to BATHALA VEENA W/O BATHALA SUBRAMANYAM. Henceforth, I will be known as BATHALA VEENA (NEW SURNAME).

**CHANGE OF SURNAME**

I BHATALA SUBRAMANYAM (OLD SURNAME) Residing at D.NO.00, VADDIPALLI PONDALUR ANNAMAYYA DISTRICT, Andhra Pradesh 516128. I changed my Surname to BATHALA SUBRAMANYAM S/O BATHALA CHINNA VENKATESH. Henceforth, I will be known as BATHALA SUBRAMANYAM (NEW SURNAME).

# నూతన ఆర్ఓ తాగునీటి ప్లాంట్, ఇన్‌క్వెస్ట్ రూమ్ ప్రారంభం



**కడప రిమ్స్ మేజర్‌న్యూస్** : జీజీహెచ్ కడప మార్చురీ వద్ద నూతన రివర్స్ ఓస్మోసిస్ ఆర్ ఓ తాగునీటి ప్లాంట్ మరియు ప్రత్యేక ఇన్‌క్వెస్ట్ గదిని ఘనంగా ప్రారంభించారు. కష్ట సమయంలో ఆసుపత్రికి వచ్చే కుటుంబాలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ సదుపాయాలను ఏర్పాటు చేశారు. సామాజిక సంక్షేమ కార్యక్రమంలో భాగంగా కడపలోని చైతన్య కెమికల్స్ యాజమాన్యం ఈ ఆర్ఓ తాగునీటి ప్లాంట్‌ను విరాళంగా అందించింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి దాత శ్రీ రామకృష్ణ, సూపరింటెండెంట్ డాక్టర్ కె.ఎస్.ఎస్. వెంకటేశ్వరరావు గారు, డాక్టర్ వై. శ్రీనివాసులు సి ఎస్ ఆర్ ఎం ఓ , డాక్టర్ రాజేశ్వరి సిఎస్ఆర్ఎం ఓ డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి ఇన్చార్జిప్రిన్సిపల్ డాక్టర్ గురువయ్య ఏవో ,డిప్యూటీ కలెక్టర్ ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ ఎం. బాబు హాజరై సదుపాయాలను ప్రజల కోసం అధికారికంగా ప్రారంభించారు.ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ ఎం. బాబు గారి ఆలోచనతో ఈ ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “మార్చురీకి వచ్చే బంధువులు, సందర్శకులకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే అభిలాషతో ఈ ప్రయత్నం చేశాం. ఇలాంటి విషాద సమయంలో ఒక గుక్కెడు నీరు వారికి కొంత ఉపశమనాన్ని అందిస్తుందనిఆశిస్తున్నాము” అని తెలిపారు. తీవ్రమైన వేసవి కాలం సమీపిస్తున్న నేపథ్యంలో ఆసుపత్రికి వచ్చే ప్రజలు, సిబ్బందికి సురక్షితమైన తాగునీటిని అందించడం ద్వారా ఈ సదుపాయం కీలక





అవసరాన్ని తీర్చనుంది.ఆర్ఓ ప్లాంట్‌తో పాటు మార్చురీ పక్కనే ఏర్పాటు చేసిన కొత్త ఇన్‌క్వెస్ట్ రూమ్‌ను కూడా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ రిమ్స్ కడప (రిమ్స్) సీఐ శ్రీ రామకృష్ణ రెడ్డి హాజ రయ్యారు. ఈప్రత్యేక గది మెడికో–లీగల్ విధానాలను వేగవంతం చేయడంలో సహాయ పడనుంది.ఈ కార్యక్రమంలో ఫోరెన్సిక్ విభాగం ఫ్యాకల్టీ సభ్యులు, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు పీజీఎస్ , అలాగే కడప జీఎంసీ విద్యార్థులు సహా వైద్య సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం దాతను అధికార వర్గం సన్మానంతో సత్కరించారు

# క్రీడా జట్ల ఎంపికలో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటిన కెఎస్ఆర్ఎమ్ విద్యార్థులు



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్** :
కడపలోని ప్రతిష్ఠాత్మకమైన కే యస్ ఆర్ యం విద్యార్థులు జేఎన్‌టీయూఏ క్రీడా మండలి నిర్వహించిన జట్ల ఎంపిక ట్రయల్స్, వార్షిక క్రీడా పోటీలు మరియు అథ్లెటిక్స్ మీట్‌లో అద్భుత ప్రతిభ కనబరిచి విశేష విజయాన్ని సాధించారు. 202526 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఈ ఎంపికల్లో కళాశాలకు చెందిన వివిధ శాఖల, వివిధ సంవ త్సరాల విద్యార్థులు జూడో, బాల్ బ్యాడ్మింటన్, హ్యాండ్‌బాల్, హాకీ, వాలీబాల్, క్రికెట్ విభాగాల్లో మొత్తం 11 మంది జట్లకు ఎంపికై కళాశాలకుగర్వకారణంగానిలిచారు. జేఎన్‌టీయూఏ స్పోర్ట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ట్రయల్స్‌లో కాన్‌స్టిట్యుయెంట్, ఆటోనమస్ మరియు అను బంధ కళాశాలల విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. తీవ్ర పోటీ మధ్య కెఎస్ ఆర్ఎమ్ విద్యార్థులు తమ ప్రతిభను చాటుకొని జేఎన్‌టీయూఏ జట్లలో స్థానం సంపాదించడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ మరియు వైస్ చైర్మన్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ, క్రీడా రంగంలో ఈ విజయాలు సాధించడానికి విద్యార్థులు చూపిన కృషి, క్రమశిక్షణ, అంకితభావం ప్రశంసనీయమని తెలిపారు. భవిష్యత్ పోటీల్లో కూడా జేఎన్‌టీయూఏకు మరియు కళాశాలకు మరింత కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడారంగంలోనూ,అకాడెమిక్‌రంగంలోనూ సమాన ప్రతిభ కనబరుస్తున్న కెఎస్ఆర్ఎమ్ విద్యార్థుల అంకితభావం, పట్టుదల సంస్థ నిబద్ధతను ప్రతిబింబిస్తోందని యాజమాన్యం పేర్కొంది. ఈ విజయాలు రాబోయే తరాలకు ప్రేరణగా నిలుస్తాయని తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టీ.ఎన్. ప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్లు టీ. నారాయణ, బీ. వంశీ నాయక్, రాజ్ కుమార్ నాయక్‌లు ఎంపికైన విద్యార్థులను హృదయపూర్వకంగా అభినందించారు.

# వైవియు పిజి పరీక్షలు ప్రారంభం...వీసీ ఆకస్మిక తనిఖీ



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :**
యోగివేమనవిశ్వవిద్యాలయం పోస్ట్ గ్రాడ్యుయేషన్ మొదటిసెమిస్టర్ పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి.కడపలోనియోగివేమన విశ్వవిద్యాలయం, ప్రొద్దుటూరు ఎస్సీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కేంద్రాలుగా విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. విశ్వవిద్యాలయంలో జరుగుతున్న పరీక్షా కేంద్రాన్ని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల హాల్ టికెట్ లను పరిశీలించారు. 422 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 08 మంది గైర్హాజరయ్యారు. ప్రొద్దుటూరు ఎస్.సి.ఎన్నార్ ప్రభుత్వ కళాశాలలో 71 మంది పరీక్షలకు హాజరు కాగా ఇద్దరు గైర్హాజరయ్యారని పరీక్షల కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ కె ఎస్ వి కృష్ణారావు తెలిపారు. వై వి యు పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ ఆచార్య కాత్యాయని పరీక్షల నిర్వహణ గురించి వివరించారు. సీసీ కెమెరాలు ద్వారా సూపరింటెండెంట్ గది నుంచి పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వి.సి. సూచించారు. పరీక్షల నిర్వ హణలో సహాయ పర్యవేక్షకులు డా టి. లక్ష్మీ ప్రసాద్, సిబ్బంది చంద్రమౌళి పాల్గొన్నారు.

# దివ్యాంగుల ప్రగతి – కోరుకుంటోంది జగతి

### పావని గంగ జన్మదిన సందర్భంగా ఏఎస్ఐ చంద్రశేఖర్ రెడ్డి దివ్యాంగులకు నిత్యావసరాల పంపిణీ



**పులివెందుల మేజర్‌న్యూస్:** అంగవైకల్యం శాపం కాదని,అవయవలోపం శరీరానికే గానీ, మనసుకు కాదని, మానసికంగాదృఢంగా ఉంటే, పట్టుదల ఆత్మవిశ్వాసం, వజ్రసంకల్పంతో వైకల్యాన్ని జయించవచ్చునని, తమ వికలత్వాన్ని అధిగమించి ఎంతోమంది మహానుభావులు ఎన్నోఉన్నత శిఖరాలు అధిరోహించి, చరిత్రసృష్టించారని, వారందరిని స్ఫూర్తిగా తీసుకొని దివ్యాంగులు అన్ని రంగాలలో రాణించాలని, సమాజసేవలో భాగంగా తమ కుటుంబసభ్యుల ఉత్సవాలలో ప్రతిఏటా అవయవాలులేని దివ్యాంగులకు చేయూతనందిస్తామని, వారికి చేసే సేవ, దైవసేవతో సమానమని ఏఎస్ఐ మాదిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.ఏఎస్ఐ చంద్రశేఖర్ రెడ్డి కోడలు సాఫ్ట్ వేర్ ఇంజనీర్ మాదిరెడ్డి పావని గంగా 25వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని వారికుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో స్థానిక ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో పావని జన్మదినోత్సవ కేక్ కట్ చేసి, దివ్యాంగులకు అందించి, ఘనంగా జన్మదినశుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఏఎస్ఐ చంద్రశేఖర్ రెడ్డి, ఆయన సతీమణి మల్లీశ్వరిచేతులమీదుగా 30 మంది దివ్యాంగులకు 30 వేల రూపాయలు విలువచేసే బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. తన కోడలిని కూతురుతో సమానంగా చూసుకుంటూ, ఆమెజన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి, ఈసందర్భంగా, అవయవాలు లేని వికలాంగులకు చేయూతనందించిన మాదిరెడ్డి కుటుంబసభ్యుల సేవాస్ఫూర్తి అందరికీ ఆదర్శమని వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి ప్రశంసించారు.ఈకార్యక్రమంలో ఏఎస్ఐ మాదిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మల్లీశ్వరి, వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు రఘునాథరెడ్డి, కార్యదర్శి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# విధ్యార్థి విజయానికి ఏడు విజయ సోపానాలు

### – మాజీ ఎంపీ డా.తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్ న్యూస్:** పండంటి కాపురానికీ 12 సూత్రాలు ఉన్నట్లే విధ్యార్థి విజయానికి ఏడు విజయ సోపానాలు ఉన్నాయని మాజీ ఎంపీ డా.ఎన్. తులసిరెడ్డిఅన్నారు.స్థానిక శ్లోక పాఠశాల పదోతరగతి విద్కోలు సమావేశంలో తులసిరెడ్డి పాల్గొని విధ్యార్థులకు దిశానిర్దేశాలు సూచించారు. ఆత్మవిశ్వాసం, అవిశ్రాంత కృషి, ఏకాగ్రత, పవిత్రమైన భావన, ఉత్సాహం, సమయపాలన, చొరవ అనే ఏడు సూత్రాలను పాటిస్తే పదోతరగతి పరిక్షల్లో, జీవితంలో విజయం సాధించవచ్చని వెల్లడించారు. విద్యతో పాటు సంస్కారం ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారి నాగభూషణంరెడ్డి, మోటివేషనల్ స్పీకర్ హర్షకిరణ్, కరెస్పాండెంట్ నవనీశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# 50 లక్షల ఎంపీ నిధులతో భాకరాపురం సీసీ రోడ్డు నిర్మాణం



**పులివెందుల మేజర్‌న్యూస్:** భాకరా పురం సచివాలయం దగ్గర నుంచి త్రిలోక్ మార్ట్ వరకు 50 లక్షల రూపాయల ఎంపీ నిధులతో సీ సీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన వైఎస్ మనోహర్ రెడ్డి , చైర్మెన్ వరప్రసాద్ ..ప్రభుత్వం మారిన వెంటనే పాడా నిర్వీర్యం కావడం తో అటకెక్కిన అభివృద్ధి పనులను ఎంపీ నిధులతో పూర్తి చేయాలని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి , వైఎస్ అవినాష్ రెడ్డి దాదాపు 2 కోట్ల రూపాయల నిధులను పులివెందుల మున్సిపాలిటీకి మంజూరుచేయించడం జరిగింది.కార్యక్రమంలో వైస్ చైర్మెన్ హఫీజ్,పట్టణఉపాధ్యక్షుడుపార్నపల్లి కిషోర్, కౌన్సిలర్ కోడి రమణ, రాజశేఖర్ రెడ్డి, గండి రాము,,మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది

# రాష్ట్రస్థాయి అబాకస్ పోటీల్లో ఉషాకిరణ్ విద్యార్థుల ప్రతిభ

**వేంపల్లె మేజర్ న్యూస్:** రైజింగ్ నాలెడ్జ్ ఎడ్యుటెక్ సొల్యూషన్స్, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అబాకస్ పోటీల్లో ఉషాకిరణ్ పాఠశాలకు చెందినవిద్యార్థులు నాలుగో తరగతికి చెందిన నాగూరు బ్రాహ్మణి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానాన్ని, రెండవ తరగతికి చెందిన ఓ. ధనుష్, ఒకటవ తరగతికి చెందిన పి.తనీషాశ్రీ లు రాష్ట్రస్థాయిలో మూడవ స్థానాన్ని, నాల్గవ తరగతికి చెందిన బి.దీక్షిత ప్రోత్సాహక బహుమతిని సాధించారు. దీంతో ఆ పాఠశాల కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం కడపపట్టణంలోని శ్రీహరిడిగ్రీకళాశాలలోనిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లోవిజేతలైన చిన్నారులకు ఆర్కే ఎడ్యుటెక్ సొల్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్కే.రవీంద్రరాజు ట్రోఫీ,పతకాన్ని, ప్రశంసాపత్రాన్ని అందజేశారు. విజేతలైన చిన్నారులనుఅభినందిస్తూ భవిష్యత్‌లోమరింతఉన్నతంగారానించాలని కరస్పాండెంట్ఆకాంక్షించారు. ఉపాధ్యాయులుఎన్.మల్లేశ్వరి,పి.కళ్యాణి పాల్గొన్నారు.



# డ్రగ్స్ గంజాయి యువత భవిష్యత్తుకు శత్రువు



■ సిద్ధవటం ఎస్సై హారిక ■ జనవిజ్ఞాన వేదిక కరపత్రం విడుదల

**సిద్ధవటం, మేజర్ న్యూస్ :** యువతను నేరాల బాట పట్టిస్తున్న డ్రగ్స్ మరియు గంజాయి వినియోగంపై అవగాహన కల్పించేందుకు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాన్ని సిద్ధవటం ఎస్సై హారిక విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్సై హారిక మాట్లాడుతూ డ్రగ్స్ మరియు గంజాయి యువత జీవితాలను నాశనం చేస్తున్నాయని తెలిపారు. చిన్న వయసులోనే చెడు అలవాట్లకు బానిసలవుతున్న విద్యార్థులు తమ కుటుంబాల భవిష్యత్తును కూడా ప్రమాదంలోకి నెడుతున్నారని చెప్పారు. యువత అప్రమత్తంగా ఉండి ఇలాంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. మాదకద్రవ్యాల ప్రభావంతో సమాజంలో సామాజికరుగ్మతలుపెరుగుతున్నాయనిఆమె పేర్కొన్నారు. గొడవలు, దొంగతనాలు, వేధింపులు, రోడ్డు ప్రమాదాలు, హత్యలు, అత్యాచారాలు వంటి హింసాత్మక చర్యలకు యువత ప్రేరేపితమవుతున్నారని తెలిపారు. గంజాయి ఇతర మాదకద్రవ్యాల మాఫియాయువతను పరోక్షంగా ప్రోత్సహిస్తూ ప్రక్కదోవ పట్టిస్తున్నదని హెచ్చరించారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు సమీర్ బాష మాట్లాడుతూ సమాజంలో పెరుగుతున్న మాదక ద్రవ్యాల వినియోగం ఆందోళనకరమని అన్నారు. యువతలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడమే తమ లక్ష్యమని తెలిపారు. డ్రగ్స్వ్యసనంవల్ల ఆరోగ్యం, విద్య, కుటుంబ జీవితం, భవిష్యత్తు అన్నీ దెబ్బతింటా యని చెప్పారు. అందుకే అవగాహన కార్యక్రమా లను విస్తృతంగానిర్వహిస్తున్నామనిపేర్కొన్నారు. జన విజ్ఞాన వేదిక సిద్ధవటం మండల అధ్యక్షులు రామకేశవమాట్లాడుతూ ప్రతిగ్రామంలో,ప్రతి పాఠశాలలోడ్రగ్స్వ్యతిరేకఅవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. యువత తమ లక్ష్యాలనుగుర్తుంచుకునిచెడుఅలవాట్లకు దూరంగా ఉండాలనిపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర చెకుముకి కన్వీనర్ బాలు గారి వెంకటసుబ్బయ్య,ఉపాధ్యాయులు డా.హరి కొండయ్య, నరసింహులు,పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

# విదేశాల్లో ఇంజనీరింగ్‌తో ప్రపంచస్థాయిలో ఉద్యోగావకాశాలు

■ మిట్స్ వర్సిటీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ■ హాజరైన ఎమ్ఎస్ అబ్రాడ్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ మురళీకృష్ణ



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలోని (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు స్టూడెంట్ వెల్ఫేర్ సెల్ ఆధ్వర్యంలో సోమవారం విదేశాలలో ఉన్నత విద్య కార్యక్రమాల కోసం యూనివర్సిటీ వారి ప్రైవేట్ స్కాలర్‌షిప్స్ అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తిరుపతికి చెందిన ఎమ్.ఎస్ అబ్రాడ్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ మురళీకృష్ణ పురాణం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలని ఆశించే విద్యార్థులకు ప్రత్యక్షంగా విదేశీ విశ్వవిద్యాలయాలు అందించే స్కాలర్‌షిప్ లు అందిస్తున్నాయన్నారు. విద్యార్థుల విద్యార్హతలు,ఆసక్తి మరియు కెరీర్ లక్ష్యాలను బట్టి సరైన యూనివర్సిటీ మరియు కోర్సు ఎంపికలో సహకరిస్తామని,అలాగే వీసా డాక్యుమెంటేషన్,ఇంటర్వ్యూ సన్నాహాలు తన కన్సల్టెన్సీ ద్వారా అందిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులకు ఉన్నత విద్యలో అధునాతన తయారీ సాంకేతికతలు,రోబోటిక్స్,ఆటోమొబైల్,ఏరోస్పేస్ వంటి ప్రత్యేక విభాగాల్లో నైపుణ్యం పొందడానికి విదేశీ విశ్వవిద్యాలయాలు స్కాలర్‌షిప్‌లు,స్టైపెండ్లు ద్వారా అవకాశాలను కల్పిస్తున్నాయని తెలిపారు. ఆధునిక ప్రయోగశాలలు,పరిశోధన సదుపాయాలుపరిశ్రమలతో అనుసంధానం ద్వారా విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి జ్ఞానం లభిస్తుందన్నారు. విదేశాల్లో ఇంజనీరింగ్‌లో ఉన్నత విద్య అభ్యసించడం వల్ల ప్రపంచ స్థాయి కెరీర్ అవకాశాలు,పరిశోధనఇన్నోవేషన్‌లోపాల్గొనే అవకాశం, మెరుగైన ఉద్యోగ అవకాశాలు పొందడానికి విద్యార్థులు సరైన ప్రణాళికతో ముందుకు సాగడం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్,సీనియర్ మేనేజర్ – స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ పి.అథాహర్ సమీనా ఖాన్,రాగ దీప్తి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# మిట్స్ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో గట్టులో ప్రత్యేక శిబిరం




– స్కంధ ఆసుపత్రి వారిచే ప్రజలకు ఉచిత దంత పరీక్షలు

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలో గల మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు ఎన్.ఎస్.ఎస్ విభాగం వారి ఆధ్వర్యంలో సోమవారం బి.కొత్తకోట సమీపంలోని గట్టు గ్రామంలో ఫిబ్రవరి 22 నుంచి 28 వరకు ఎన్ఎస్ఎస్ ప్రత్యేక క్యాంపులో భాగంగా దంత,కంటి ప్రత్యేక వైద్య శిబిరం మరియు పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమ మొదటి రోజులో భాగంగా మదనపల్లిలోని స్కంద డెంటల్ మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో దంత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్కంద డెంటల్ మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ డాక్టర్ రెడ్డి అఖిల్ మాట్లాడుతూ గ్రామాల్లో ఇలాంటి దంత వైద్య శిబిరాలు నిర్వహించడం చాలా అవసరమని, చిన్న సమస్యలను కూడా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరీక్ష చేయించుకోవాలన్నారు. రోజుకు రెండుసార్లు పళ్ళు తోమడం,ప్రతి ఆరు నెలలకు ఒకసారి దంత పరీక్ష చేయించుకోవడం మంచి అలవాటు అని అన్నారు. పళ్ల సమస్యలు మొదటి దశలో నొప్పి లేకుండా ఉండవచ్చు కానీ సమయానికి పరీక్ష చేయించుకోకపోతే దంత క్షయం, మసూళ్లవాపు,రక్తస్రావం,ఇన్‌ఫెక్షన్లువంటి సమస్యలుతీవ్రమయ్యేప్రమాదం ఉంది. క్రమం తప్పకుండా దంత పరీక్ష చేయించుకోవడం ద్వారా సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి సులభంగా చికిత్స చేయవచ్చునన్నారు. ఇలాంటి దంత వైద్య శిబిరాలు ఆరోగ్యవంతమైన గ్రామ సమాజ నిర్మాణానికి ఎంతో దోహదపడతాయని ఆయన తెలిపారు. గట్టు గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించి దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ ఆఫీసర్ పి.రాజేష్,50 మంది ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

# పుల్లంపేటలో స్వచ్ఛ రథం ప్రారంభం

మండల వ్యాప్తంగా పరిశుభ్రతకు నూతన దిశ

**పుల్లంపేట మేజర్‌న్యూస్ :** తిరుపతి జిల్లా పుల్లంపేట మండలం పుల్లంపేట గ్రామ కూడలిలో స్వచ్ఛ రథం కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండలఅధ్యక్షుడుముద్దా వెంకట సుబ్బారెడ్డి స్వచ్ఛ రథానికి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జయశ్రీ మాట్లాడుతూ, స్వచ్ఛ రథం పుల్లంపేట మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పర్యటిస్తూ ప్రజల వద్ద ఉన్న ఉపయోగపడని వస్తువులు ఇనుము, అట్టపెట్టెలు, పేపర్లు, స్టీల్ సామగ్రి, గాజు సీసాలు వంటి రీసైకిల్ చేయగల వ్యర్థాలను సేకరిస్తుందని తెలిపారు. సేకరించిన వ్యర్థాల బదులుగా నిత్యావసర వస్తువులు అందజేయబడతాయని చెప్పారు. ఈవిధానంద్వారా వ్యర్థాలను శాస్త్రీయంగా నిర్వహించడం, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం లక్ష్యంగా పెట్టు కున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమం ప్రజలందరికీ ఉపయోగకరంగా ఉంటుందనిపరిశుభ్రతపైఅవగాహన పెరుగుతోం దని పలువురు అభిప్రాయపడ్డారు. పుల్లంపేట మండల వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని మరింత విస్తరించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పుల్లంపేట సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసరెడ్డి, ఏవో శ్రీధర్ రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ దినేష్, పంచాయతీ కార్యదర్శి కరుణ, ఇతర అధికారులు, సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





# ఫిర్యాదుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి పెట్టండి



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్:** ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు జిల్లా పోలీసు అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా ఎస్పీ నచికేతి విశ్వనాథ్ ఆదేశించారు. సోమవారము జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని, జిల్లా నలుమూలల నుండివచ్చిన ప్రజలనుండి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఫిర్యాదుదారులతోముఖాముఖి మాట్లాడిసమస్యలనుతెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, వాటిని పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్‌లో మాట్లాడారు. చట్టపరమైన పరిమితులలోనిర్ణీత గడువులోపు వాటిని పరిష్కరించాలంటూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కె. ప్రకాష్ బాబు , మహిళా పోలీస్ స్టేషన్ డి.ఎస్.పి ఇ.బాలస్వామి రెడ్డి , పాల్గొన్నారు.

# బాధితులకు అండగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక

– అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి స్పష్టం



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** బాధితులకు అండగా పిజిఆర్ఎస్ నిలుస్తుం దని,ప్రజల సమస్యలను పరిష్కరించి వారికి న్యాయం చేయడమే పోలీసు శాఖ ప్రథమ కర్తవ్యమని ఎస్పీ ధీరజ్ కునుబిల్లి పేర్కొన్నారు. సోమవారం డీఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో బాధితుల నుండి ఫిర్యాదులు తీసుకున్న ఎస్పీ ప్రతి బాధితుడితో ముఖాముఖి మాట్లాడివారిసమస్యలనువివరంగాఅడిగితెలుసుకున్నారు. ఆయా ఫిర్యాదులను సంబంధిత అధికారులకు బదిలీ చేసి,నిర్దేశిత సమయంలోగా వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా వికలాంగులు, వృద్ధులు, మహిళలు ఇచ్చే ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి,మొదటి ప్రాధాన్యతగా, బాధ్యతగా,జవాబుదారీతనంతోవ్యవహరించి న్యాయం చేయాన్నారు. సమస్యల పరిష్కారానికి ఈ వేదికను సద్వినియోగం చేసుకోవాలని,పోలీసు శాఖ ప్రజల భద్రత,న్యాయం కోసం కట్టుబడి ఉంటుందని ఎస్పీ తెలిపారు.

# రహదారులున్న బస్సు సౌకర్యాలు లేవు

ఇబ్బందులు పడుతున్న ప్రజలు – పట్టించుకోని అధికారులు

**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** మండలంలోని పలు గ్రామాలకు రహదారులున్న ఆర్టీసీ బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి గ్రామాలకు తారులు ఏర్పాటు చేశారు అయితే ఆర్టీసీ బస్సులను నడపడం మర్చిపోయారు ఆటోలను ఆశ్రయించిన పరిస్థితి నెలకొంది నిత్యం ఏదో ఒకచోట ప్రమాదాలు జరుగుతున్న తప్పనిసరి పరిస్థితుల్లో ప్రజలు ఆటోలలో వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది మండలంలో శెట్టిపల్లి పంచాయతీ పెద్ద బడికి చిన్న బిడ్డకి గ్రామాలకు బస్సు సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు ఇటీవల ఓటమి ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో గ్రామాలకు బస్సులు లేవని పలువురు మహిళలు వాపోతున్నారు ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి మారుమూల ప్రాంతాలకు ఆర్టీసీ బస్సులను నడిపి ప్రజలకు చూడాలని పలువురు కోరుతున్నారు



## వైసిపి కార్యకర్త బాలుడు చనిపోవడం బాధాకరం

ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్** : పోరుమామిళ్ల పంచాయతీ దమ్మనపల్లె గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కమలాపురం బాలుడు కుమారుడు వైసిపి పార్టీ వీరాభిమాని కమలాపురం సునీల్ అకస్మాత్తుగా మరణించారు. విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి వారి స్వగృహానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కమలాపురం బాలుడు చనిపోవడం చాలా బాధాకరమన్నారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. పార్టీ తరపున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ పంచాయతీరాజ్ ప్రభుత్వ సలహాదారులు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి, వైస్ ఎంపీపీ సీఎం భాష, ఎంపీటీసీలు గురప్ప, వెంకటేశ్వర్లు, మండలా అనుబంధనాయకులు శివయ్య, గంగయ్య, జె కె, గురుస్వామి, వెంకట సుబ్బయ్య, సీతారాం రెడ్డి, శ్రీను, పీరయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యతకు విద్యావాలంటీర్



– హర్షం వ్యక్తం చేసిన ప్రిన్సిపాల్

**వేంపల్లె మేజర్‌న్యూస్:** జాతీయ సమైక్యత శిబిరానికి స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ విద్యా వాలంటీర్ ఎం.భాగ్యరాజు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర అన్నారు. ఈనెల 24 నుంచి మార్చి 2వ తేదీ వరకు కర్ణాటక, బెల్గావిలో నిర్వహించే ఈ శిబిరంలో విద్యా వాలంటీర్ పాల్గొంటారన్నారు. యోగి వేమన యూనివర్సిటీ ద్వారా రాష్ట్రం తరపున జాతీయస్థాయిలో ప్రాతినిధ్యంవహించడం కళాశాలకు గర్వకారణం అన్నారు. వివిధ రాష్ట్రాల యువతను ఒకే వేదికపై విభిన్న భాషలు, సంస్కృతి, సాంప్రదాయాల మధ్యపరస్పర అవగాహన పెంపుదలపై కీలకపాత్ర పోషిస్తాయని ప్రిన్సిపాల్ వెల్లడించారు. విద్యా వాలంటీర్ పట్ల ఎన్ఎస్ఎస్ అధికారులు డా.ఓబుల్ రెడ్డి, డా.మల్లేశ్వరమ్మ, అధ్యాపక బృందం అభినందించారు.

## 24న జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘం సమావేశం

**కడప క్రైమ్ మేజర్‌న్యూస్** : ఉమ్మడి కడప జిల్లా జడ్పీ ఏడవ స్థాయి సంఘం సమావేశాన్ని ఈనెల 24వ తేదీన నిర్వహిస్తున్నట్లు జిల్లా పరిషత్ అధ్యక్షుడు ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం జడ్పీ కార్యాలయం నుంచి విడుదలైన పత్రిక ప్రకటన మేరకు ఈనెల 24వ తేదీన ఉదయం 10 గంటలకు జిల్లా ప్రజా పరిషత్ యందు నిర్వహించు ఏడవ స్థాయి సంఘం సమావేశానికి ఉమ్మడి కడప, అన్నమయ్య జిల్లాలోని జిల్లా ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు, జడ్పిటిసిలు, అధికారులు అందరూ పాల్గొనాలని తెలిపారు.

## ఇంటర్ పరీక్షలు ప్రారంభం



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి ఇందులో భాగంగా పోరుమామిళ్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఓఎల్ఎఫ్, శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాల, సాయిరాం జూనియర్ కళాశాల లలో విద్యార్థులు ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకు హాజరయ్యారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 392మంది విద్యార్థులకు గాను 18 మంది గైర్హాజరు, శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో 261 మంది విద్యార్థులకు గాను 11 మందిగైర్హాజరు,ఓఎల్ఎఫ్ జూనియర్ కళాశాలలో 251 మంది విద్యార్థులకు గాను 9 మంది గైర్హాజరు, శ్రీ సాయిరాం జూనియర్ కళాశాలలో 246 మంది విద్యార్థులకు గాను 15 మంది గైర్హాజరు అయినట్లు తెలిసింది. పోరుమామిళ్లలో మొదటి రోజు ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి.

# రైతుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

శనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఆది, జిల్లా ఉపాధ్యక్షులు భూపేష్



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్** : కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాత ప్రభుత్వమని ప్రభుత్వ విప్ జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో శనగల కొనుగోలు కేంద్రాన్ని టిడిపి జిల్లా అధ్యక్షులు భూపేష్ రెడ్డి, మండల కూటమి బాధ్యులు మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగరాజు, వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి జగదీశ్వర్ రెడ్డిలతోకలిసిఆయనప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు శనగ రైతులను ఆదుకునే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం మార్కెట్‌యార్డుల ద్వారా శనగ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిందని అన్నారు. రైతుల నుంచి శనగలను కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. క్వింటా శనగలు రూ.5875క్వింటా చొప్పున రైతుల నుంచి కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు భూపేష్ రెడ్డి మాట్లాడుతూ రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని మద్దతు ధర కల్పించేందుకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారని అన్నారు. ఈ కేంద్రం ద్వారా రైతులు తమ శనగ పంటను సులభంగా విక్రయించుకోవచ్చునితెలిపారు. దళారుల ప్రమేయంతగ్గుతుందని అన్నారు. రైతులు ఈ కేంద్రాన్ని సద్వినియోగంచేసుకోవాలనికోరారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ జయప్రకాశ్ నారాయణ బాబు, డీసీఎంఎస్ జెడి పరిమళ జ్యోతి, ఏడి నరసింహారెడ్డి,మున్సిపల్ కమిషనర్ శేష ఫణి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ ముక్తిరామలింగేశ్వర స్వామి దేవస్థానంలో హుండీ లెక్కింపు



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** పట్టణంలోని రామేశ్వరంలో వున్న శ్రీముక్తి రామలింగేశ్వర స్వామి ఆలయ హుండీలను సోమవారం భక్తులు, అర్చకులు, ధర్మకర్తల సమక్షంలో లెక్కించగా 2025 డిసెంబర్ 29వ తేదీ నుండి సోమవారం వరకు అనగా దాదాపు 1 నెల 25 రోజులకు గాను ₹80,035/–రాబడి వచ్చిందని ఆలయ కార్యనిర్వహనాధికారి ఈ ఏ. శ్రీధర్ తెలిపారు. ఈ లెక్కింపు పర్యవేక్షణకు దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, ఆలయ ధర్మకర్త సన్నుతి శ్రీనివాసులు, ఆలయ అర్చకులు బి. రాజశేఖర్ శర్మ, టి. శివయ్య శర్మ ఆలయ సిబ్బంది, భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వైఎమ్ఆర్ కాలనీ పిహెచ్సీ లో మరమ్మత్తులు త్వరగా చేయాలని బిజేపి వినతి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు వంకదార నరేంద్ర రావ్ సోమవారం కడప కలెక్టరెట్ లో పబ్లిక్ గ్రీవెన్స్ రీ అడ్రసల్ సిస్టమ్ నందు పట్టణంలోని వైఎమ్ఆర్ కాలనీ నందలి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు రిపేర్స్ కాంపౌండ్ లోపల ఫ్లోరింగ్ కొరకు ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ తో మాట్లాడి సిడిఎంఏ నుండి గత ఏడాది జనవరి 8వ తేదిన లెటర్ వచ్చిందని, కాని ఇప్పటి వరకు దానిపై ఎలాంటి స్పందన లేదని పిజీఆర్ఎస్‌లో విన్నవించారు. డిఆర్వో ప్రొద్దుటూరు మునిసిపల్ కమీషనర్ కి ఫోన్ చేసి త్వరగా పనులు చేయించాలని తెలిపారు.

## కలికిరి సైనిక్ స్కూల్‌లో బాంబు తనిఖీలు

▪ ఆందోళన వద్దు, అప్రమత్తంగా ఉన్నాం ▪ జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి

**కలికిరి మేజర్ న్యూస్:** దేశవ్యాప్తంగా ఉన్న సైనిక్ స్కూళ్లతో పాటు ఇతర ముఖ్యమైన ప్రదేశాలకు 'ఖలిస్థానీ గ్రూప్' పేరుతో ఈ–మెయిల్ ద్వారా బాంబుబెదిరింపులువచ్చిననేపథ్యంలో, అన్నమయ్య జిల్లా పోలీస్ యంత్రాంగం తక్షణమే స్పందించి జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు కలికిరిలోని సైనిక్ స్కూల్‌లో బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ పోలీసులు అత్యంత క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు.కలికిరి సిఐ అనిల్ కుమార్‌నేతృత్వంలో,స్కూల్ ప్రిన్సిపాల్‌తో సమన్వయంచేసుకుంటూ పోలీస్ బృందాలు పాఠశాల ప్రాంగణాన్ని జల్లెడ పట్టాయి. ఈ తనిఖీల్లో భాగంగా ఆడిటోరియం, డాక్టర్ రాధాకృష్ణ బ్లాక్, విద్యార్థుల క్లాస్ రూమ్‌లు, స్టాఫ్ రూమ్స్, ప్రిన్సిపాల్ వైస్ ప్రిన్సిపాల్ కార్యాలయాలు, విద్యార్థుల డార్మెటరీలు, (వసతి గృహాలు) మెస్ మరియు స్టాఫ్ క్వార్టర్స్‌ను అంగుళం అంగుళం తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో ఎటువంటి అనుమానాస్పద వస్తువులు గానీ, పేలుడు పదార్థాలు గానీ లభించలేదని, బెదిరింపుకాల్/మెయిల్‌కేవలంపుకారు మాత్రమేనని అధికారులు నిర్ధారించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ధీరజ్‌కునుబిల్లి మాట్లాడుతూ"ప్రజలు, ముఖ్యంగా విద్యార్థుల తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సైనిక్



స్కూల్ వద్ద భద్రతను పర్యవేక్షిస్తున్నామని గుర్తు తెలియని వ్యక్తుల నుండి వచ్చే ఇలాంటి మెయిల్స్ లేదా ఫోన్ కాల్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను నమ్మవద్దని జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రజల రక్షణ కోసం 24 గంటలు సిద్ధంగా ఉందని ఏదైనా అనుమానాస్పద వస్తువు లేదా వ్యక్తి కనిపిస్తే, వెంటనే డయల్ 112 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## భువనేశ్వర్‌లో సీనియర్ సిటిజన్స్ జాతీయ మహాసభలు

▪ రైల్వే రాయితీని పునరుద్ధరించాలని ప్రముఖుల డిమాండ్ ▪ అన్నమయ్య జిల్లా నుండి హాజరైన డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణ




**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** అల్ ఇండియా సీనియర్ సిటిజన్స్ కాన్ఫెడరేషన్ నేషనల్ కాన్ఫెరెన్స్ సమావేశాలు ఒరిస్సా రాష్ట్రంలోని భువనేశ్వర్ నగరం,రైల్వే ఆడిటోరియం నందు 2026 సంవత్సరం ఫిబ్రవరి 22,23 తేదీలలో జాతీయ సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు మతురాజ్ కృష్ణ రెయినా,జాతీయ సెక్రటరీ జనరల్ శ్రీహరి షిథాయి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ జాతీయ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ నుండి ఎపి సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణ,ఎపి రాష్ట్ర అధ్యక్షులు నారాయణ మూర్తి,సెక్రటరీ జనరల్ రామచంద్రరావ్,జాతీయ జాయింట్ సెక్రటరీ వీరారావ్, మోతుకూరివెంకటేశ్వర రావ్,నాగేంద్ర రెడ్డి,వెంకటరమణలు హజరయ్యారు.ఈ సమావేశంలో ముఖ్యంగా ఎనిమిది సీనియర్ సిటిజన్స్ సమస్యలను టీపీఆర్ ఉన్ని వివరించారు.అందరి మొదటి సమస్య సీనియర్ సిటీజన్లకు రైల్వే రాయితీని కొవిడ్ సమయంలో తాత్కాలికంగా కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది.రైల్వే రాయితీ మా హక్కు,దానిని తిరిగి పునరుద్ధరిం చాలని కేంద్ర ప్రభుత్వానికి జాతీయ డిమాండుగా తెలియజేశారు. అన్ని సమస్యలను పరిష్కరించాలని జాతీయ స్థాయితోసీనియర్‌సిటిజన్స్‌ఏకగ్రీవంగా ఆమోదించి నిరసన తెలియజేశారు.సెంట్రల్ కాన్సిల్ సమావేశంలో డాక్టర్ మునిగోపాలకృష్ణ ఆంధ్రప్రదేశ్ తరపున రైల్వే రాయితీని పునరుద్ధరించాలని,ఎపి గొంతుకను జాతీయ స్థాయిలో వినిపించారు.దీనిపై జాతీయ అధ్యక్షులు రెయినా స్పందిస్తూ ఈ రైల్వే రాయితీ ప్రధమజాతీయసీనియర్ సిటిజన్స్ సమస్యగాప్రకటించారు.అలాగేమోతుకూరి వేంక టేశ్వర రావుకు జాతీయస్థాయిలోఉత్తమ సినియర్ సిటిజన్ అవార్డునుప్రధానంచేశారు.సాంస్కృతిక కార్యక్రమాలను పద్మాకిని ఛైర్ పర్సన్ చక్కగా నిర్వంచారు.



# లింగాల మండలంలో శనిగల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**వేంపల్లి టిడిపి ఇన్చార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి**



లింగాల మేజర్‌న్యూస్: లింగాల మండలంలో శనగల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన వేంపల్లి టిడిపి ఇన్చార్జి అర్జిగుట్టు రఘునాథరెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూరైతులకు ఉపశమనంకలిగించేలాపప్పుధాన్యాల కొనుగోలును ప్రభుత్వం మద్దతు ధరలతో ప్రారంభించింది. ఈ కార్యక్రమాన్ని ఏపీ మార్కుఫెడ్ ఆధ్వర్యంలో, నాఫెడ్ సహకారంతో అమలు చేశామ న్నారు .రైతులు పండించిన ధాన్యాలకు గిట్టుబాటు ధర కల్పించడమే ఈ కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఆయన అన్నారు.లింగాల టిడిపి ఇన్చార్జ్ దేవ రెడ్డి సంజీవరెడ్డి మాట్లాడుతూప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరల ప్రకారంశనగ మద్దతు ధర క్వింటాల్‌కు రూ. 5875మినుముల మద్దతు ధర క్వింటాల్‌కు రూ. 7800కంది మద్దతు ధర క్వింటాల్‌కు రూ. 8000 పెసలు మద్దతు ధర క్వింటాల్‌కు రూ. 8768గా నిర్ణయించారు. కొనుగోలు కేంద్రాలు మినుములు, కందులు, పెసలు, ఇవి మాత్రం పులివెందుల మార్కెట్ యార్డ్ వద్దకు రైతులు తీసుకువెళ్లాలి ఇవి అక్కడనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఇవి పండించిన ప్రతి రైతు ఈక్రాప్ పంట నమోదు తప్పనిసరిగా చేయించి ఉండాలి అలాగే రైతు సేవ కేంద్రం వద్ద రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేయించుకుని వెళ్లాలని ఆయన తెలిపారు. శనగలు మాత్రం లింగాల మండలం చిన్న కుడాల సత్రం వద్ద టీటీడీ కళ్యాణ మండపం పక్కన ఉన్న గోడౌన్ వద్ద శనిగలు కొనుగోలు చేస్తారని ఆయన తెలిపారు.

అలాగే గత ప్రభుత్వంలో ఎకరానికి ఐదు కింటాలు మాత్రం కొనుగోలు చేసేవారు. ఈ కూటమి ప్రభుత్వంలోఏడు క్వింటాలు కొనుగోలు చేస్తూ రైతులకు 15 రోజుల నుండి 20 రోజుల్లో వారి ఖాతాలలో డబ్బులు జమ చేయబడుతుందని ఆయన తెలిపారు.లింగాల మండల అధ్యక్షులు యమ్మనూరి విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ కొనుగోలు విధానం రైతులు తమ పంటలను సమీప కొనుగోలు కేంద్రాలలో విక్రయించవచ్చు. ఇందుకు ముందుగా జపీూూూా ద్వారా నమోదు చేసుకోవాలని ఆయన వివరించారు.నమోదు చేసిన రైతులకు టోకెన్ విధానంలో ధాన్యం స్వీకరణ చేపడతారు. నిబంధనలురైతు పేరు మీద పంట సాగు నమోదు ఉండాలి.నిర్ణయించిన నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యం ఉండాలి.కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన మొత్తాన్ని నేరుగా రైతు బ్యాంక్ ఖాతాకు జమ చేస్తారు.రైతులు ఆధార్, బ్యాంక్ ఖాతా, భూమి వివరాలు సమర్పించాల్సి ఉంటుంది.కొనుగోలు కేంద్రాలలో తేమ శాతం, నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన తరువాతే ధాన్యం కొనుగోలు చేస్తారని ఆయన అన్నారు.పులివెందుల మార్కెట్ యాడ్ చైర్మన్ అమర్నాథ్ మాట్లాడుతూ రైతులకు లాభం వచ్చేలా మధ్యవర్తుల జోక్యం లేకుండా రైతులకు నేరుగా మద్దతు ధర లభించడం వల్ల ఆర్థికంగా లాభం చేకూరుతుందని ఆయన తెలిపారు. మార్కెట్‌లో ధరలు తగ్గినా ప్రభుత్వ కొనుగోలు ద్వారా రైతులకు కనీస ధర హామీ లభిస్తుందని అన్నారు.రైతులు తమ పంటలను ప్రభుత్వానికి విక్రయించాలని రైతులకు విన్నపించారు. పది రోజుల క్రితం సెనగలు 4800 దళారులు కొనుగోలు చేసేవారు. మార్కెట్లో కొనుగోలు కేంద్రాలు మొదలు పెట్టిన



తర్వాత 5000 నుండి 5400 వరకు కొనుగోలు చేస్తున్నట్టు ఆయన తెలిపారు. మార్కెట్కు వేయడం వల్ల రైతులకు అన్ని విధాల లాభం చేకూరు తుందని రైతులకు వివరించారు. లిమార్కెట్ యార్డ్ ఇన్చార్జి సా రెడ్డి గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ దళారులను నమ్మవద్దు,దళారులకు అమ్మవద్దు అని రైతులకు పిలుపునిచ్చారు. శనగ పంటకు ప్రేమ శాతం 14% వ్యర్థ పదార్థాలు 1% ఇతర పంట గింజలు 3% దెబ్బతిన్న గింజలు 3% పాక్షికంగా దెబ్బతిన్న గింజలు 4% రంగు మారిన మరియు విరిగిన గింజలు2% ముతక / పూర్తిగా తయారు కాని గింజలు 6% పురుగు పట్టిన గింజలు4% ఈ పర్సెంటేజీల ప్రకారం తరుగులు ఉంటాయని ఆయన తెలిపారు. అలాగే రైతు ఆధార్ తో అనుసంధానం కలిగిన బ్యాంక్ అకౌంటు నెంబర్, ఐఎఫ్సి కోడ్ తో పాటు రైతు పట్టాదార పాసుబుక్కు మరియు ఆధార్ కార్డు జిరాక్స్ లు రైతు తప్పనిసరిగా తీసుకురావాలి అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలోలింగాలమాజీ సర్పంచ్ అలవలపార్టీ మునిరెడ్డి, లింగాల సింగల్ ఎండ్ అధ్యక్షులు కర్ణ నవీన్ కుమార్ రెడ్డి, చిన్న కుడాల సింగలమెంట అధ్యక్షులు మాధవరెడ్డి,లింగాల టిడిపి నాయకులు పురుషోత్తం రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, నాయకులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.సహాయం కోసం కంట్రోల్ మొబైల్ నంబర్లు 7095621491, 9390011902కూడా అందుబాటులో ఉంటాయని ఆయన తెలిపారు.

# ప్రొద్దుటూరులో ఘనంగా శ్రీ శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని మిట్టమడి మూడవ వీధిలో సోమవారం వశ్రీ శివపార్వతుల కళ్యాణ మహోత్సవం భక్తి శ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. విశ్వవాస నామ సంవత్సర ఫాల్గుణ షష్ఠి సందర్భంగా జరిగిన ఈ దివ్య కార్యక్రమానికి పట్టణం నలుమూలల నుంచి భక్తులు భారీగా తరలివచ్చి శివపార్వతుల కళ్యాణాన్ని దర్శించి స్వామివారి ఆశీస్సులు పొందారు. గత ఏడాది నుంచి టీ. శివ స్వామి ఆధ్వర్యంలో ఈ కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తూ వస్తున్నారు.ఈ సంవత్సరం కూడా అదే ఉత్సాహం, భక్తి భావంతో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం పుణ్యకాలంలో వేదమంత్రాల నడుమ ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించగా, అనంతరం మంగళవాయిద్యాల మధ్య శాస్త్రోక్తంగా శివపార్వతుల దివ్య కళ్యాణం



జరిగింది. భక్తుల హర హర మహాదేవ నినాదాలతో ప్రాంతం మార్మోగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లోకాసంస్థ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇంటర్నేషనల్ లిబరేషన్ రాయలసీమ చైర్మన్ సి. శ్రీనివాసులు, రాయలసీమ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వై. రామిరెడ్డి, రాయలసీమ లీగల్ అడ్వైజర్ రాముడు, ప్రొద్దుటూరు జనరల్ సెక్రటరీ దుత్తలూరు శ్రీధర్, మహిళా విభాగం జనరల్ సెక్రటరీ అరుణ, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు. వారు స్వామివారి కళ్యాణాన్ని వీక్షించి ప్రత్యేక పూజల్లో పాల్గొని ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా శివ స్వామి రాయలసీమ చైర్మన్ శ్రీనివాసులు, రాయలసీమ ఎగ్జిక్యూటివ్ మెంబర్ రామిరెడ్డినిశాలువా కప్పి సత్కరించి, శివపార్వతుల చిత్రపటాన్నిఅందజేశారు. అతిథులు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు. కళ్యాణ మహోత్సవానికి హాజరైన భక్తులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం అన్నదానం ఏర్పాటు చేశారు. అదే విధంగా రాత్రి భక్తి గీతాలతో భజన కార్యక్రమాన్ని కూడా నిర్వహించనున్నారు.భజనలతో ఆధ్యాత్మిక వాతావరణం మరింత ఉత్సాహంగా మారనుంది. మొత్తం కార్యక్రమం భక్తి, ఐక్యత, సాంప్రదాయ వైభవాన్ని ప్రతిబింబిస్తూ విజయవంతంగా కొనసాగుతోంది.

# విద్యాశాఖలో జరుగుతున్న అవినీతిపై విచారణ జరపాలి

**– ఆర్ఎస్‌యు జాతీయ అధ్యక్షుడు రవి శంకర్ రెడ్డి**



**కడప మేజర్‌న్యూస్ :** విజయనగరం స్థానిక ప్రభుత్వ హౌసింగ్ కాలనీలో రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆర్ఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ అధ్యక్షతన రెండు రోజులపాటు జరుగుతున్న నేపథ్యంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన జాతీయ అధ్యక్షుడు రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యాశాఖ అవినీతిలో మునిగి తేలుతా ఉందని ఆరోపించారు. మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు డబ్బులు లేనిదే విద్యాశాఖ కార్యాలయాల్లో విద్యాసంస్థలకు అనుమతులు ఇవ్వడం లేదని అలాగే. రెన్యువల్ కావాలన్నా లేదా ఇతర అనుమతులు కొరకైన డబ్బులు ఇచ్చే తప్ప పని చేసే పరిస్థితి లేదని తెలిపారు. అందువల్లే రాష్ట్రంలో కార్పొరేట్ విద్యాసంస్థలు పుట్టగొడుగుల పుట్టుకొస్తున్నాయని వారు తెలిపారు. కుటుంబ ప్రభుత్వం విద్యాశాఖలో జరుగుతున్న అవినీతిపై దృష్టి పెట్టాలన్నారు. అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న అధికారులపై కఠినమైన చర్యలు తీసుకొని ప్రభుత్వ విద్యాశాఖను చక్కదుద్దాలని వారు తెలిపారు. డబ్బులు ఇస్తే ఎటువంటి అనుమతులు లేకపోయినాప్రైవేట్ విద్యా సంస్థలు నడుపుకోవచ్చు అన్న వాదన రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో విస్తృతంగా ప్రచారంలో ఉందని ఆయన అన్నారు. దీనివల్ల కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని విద్యాశాఖ మంత్రిగా ఉన్న లోకేష్ ఆలోచించాలని వారు తెలిపారు. విద్యార్థుల సమస్యలు పరిష్కారం తోపాటు కార్పొరేట్ ప్రైవేట్ విద్యకు వ్యతిరేకంగా ఆర్ఎస్యు పోరాటం కొనసాగిస్తుందని కార్యవర్గ సమావేశం సందర్భంగా వారు తెలిపారు..

## అనురాగ్ రెడ్డి, మోనికలకు వివాహ శుభాకాంక్షలు

**ఏపీ వైఎస్ఆర్సిపి కడప జిల్లా యువజన విభాగం జాయింట్ సెక్రెటరీ కుంట్లపల్లి వెంకటేశ్వర రెడ్డి**



**కడప మేజర్‌న్యూస్ :** సంగారెడ్డి జిల్లా నారాయణ్‌ఖేడ్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే పట్లోళ్ల డాక్టర్ సంజీవ రెడ్డి కుమారుడు అనురాగ్ రెడ్డి, మోనికాల వివాహం ఏ వన్ కన్వెన్షన్ హాల్ లో ఘనంగా జరిగింది ఈ వివాహానికి ఏపీ వైఎస్ఆర్సిపి కడప జిల్లా యువజన విభాగం జాయింట్ సెక్రెటరీ కుంట్లపల్లి వెంకటేశ్వర రెడ్డి హాజరై పెళ్లి కుమారుడు అనురాగ్ రెడ్డి, పెళ్లి కుమార్తె మోనికా లకు వివాహ శుభాకాంక్షలు తెలియజేస్తూ.. వారు నిండు నూరేళ్లు వివాహ బంధంతో ఒకటై ఉండాలని ఆ దేవుని కోరారు.

## పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన ఎస్సై గణ మద్దిలేటి



**తొండూరు మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం అవ్వడంతో తొండూరు ఎస్సై గణమద్దిలేటి పరీక్ష కేంద్రాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా గణ మద్దిలేటి మాట్లాడుతూ పరీక్ష కేంద్రం నందు ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తగా పోలీస్ బందోబస్తు నిర్వహించడం జరిగిం దన్నారు. అలాగే విద్యార్థులు భయభ్రాంతులకు గురికాకుండా మంచి వాతా వరణంలోపరీక్షలురాసిఉన్నతచదువులు అభ్యసించేందుకు ప్రయత్నించాలన్నారు.

# వాక్-ఇన్ ఇంటర్వ్యూ

**ప్రిన్సిపల్ ఆచార్య టి శ్రీనివాస్ వెల్లడి**

**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** యోగి వేమన యూనివర్సిటీ పి.జి.కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్సెస్ విభాగ గెస్ట్ ఫ్యాకల్టీ నియామకం కోసం వాక్ ఇన్ ఇంటర్వ్యూ ఈ నెల 25వ తేదీ ఉదయం 10.00 గంటలకు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఆచార్య టి.శ్రీనివాస్ తెలిపారు.ఏదైనా భారతీయ విశ్వవిద్యాలయాల నుంచి 55 శాతం మార్కులతో ఎం.పీ.ఈడీ /ఎం.పీ.ఈ ఉత్తీర్ణత పొంది ఉండాలన్నారు. వయస్సు 35 ఏళ్ల లోపు వయసు ఉండాలన్నారు. ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో నేషనల్ ఎలిజిబులిటి టెస్ట్/ స్టేట్ ఎలిజిబులిటి టెస్ట్ అర్హత సాధించిన వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. నేషనల్/నైరుతి జోన్/సౌత్ జోన్/ఆల్ ఇండియా ఇంటర్‌యూనివర్సిటీ/ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్‌లోపాల్గొనడం,స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నుండి కోచింగ్‌లో డిప్లొమా/ఆరు వారాల సర్టిఫికేట్ కోర్సు పూర్తి చేసిన వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు.ఆసక్తిగలఅభ్యర్థులుబయో–డేటా, సంబంధిత ఒరిజినల్ సర్టిఫికెట్లు, సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీల సెట్‌తో నేరుగా వాక్ ఇన్ ఇంటర్వ్యూకు హాజరు కావాలన్నారు. వివరాల కోసం www.yvu.edu.in ని సందర్శించాలన్నారు.

## 27న వారపుసంత,దినసరి మార్కెట్,ప్రైవేట్ బస్టాండ్లకు వేలం

**– నగర పంచాయతీ కమిషనర్ రమాదేవి వెల్లడి**



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** తంబళ్లపల్లె నియోజకవర్గం,బి.కొత్తకోట నగర పంచాయతీ పరిధిలో గల వారపుసంత,దినసరి మార్కెట్, ప్రైవేట్ బస్టాండ్లకు 2026- 27 సంవత్సరానికి గాను బహిరంగ వేలం పాటలు నిర్వహించనున్నట్లు నగర పంచాయతీ కమిషనర్ రమాదేవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 27వ తేదీ అనగా (శుక్రవారం) ఉదయం 11 గంటలకు బి.కొత్తకోట నగర పంచాయతీ కార్యాలయంలో ఈ వేలం పాటలు నిర్వహించబడునున్నారు.ఆసక్తి కలిగిన వారు వేలంపాటలకు నిర్ణయించిన ధరావత్తు చెల్లించివేలంలోపాల్గొనాలన్నారు.ఏడాది కాల పరిమితితో ఈ వేలంపాటలు నిర్వహించడం జరుగుతుందన్నారు.మరిన్ని వివరాలకు నగర పంచాయతీ కార్యాలయాన్ని పనివేళల్లో సంప్రదించాలని సూచించారు.




# దువ్వూరులో' రెవెన్యూ క్లినిక్'

▪ ప్రజల నుండి 43 అర్జీల స్వీకరణ ▪ జమ్మలమడుగు ఆర్డీవో సాయి శ్రీ

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమ వారం'రెవెన్యూక్లినిక్'కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని రైతుల రెవెన్యూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో అధికారులు నేరుగా ప్రజల నుండి వినతులను స్వీకరించారు.ఈ కార్యక్రమానికి జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దువ్వూరు తహసీల్దార్ సంజీవరెడ్డి తో కలిసి ఆమె ప్రజల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఉదయం నుండే మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలు, రైతులు తమ భూ వివాదాలు, పట్టాదారు పాస్ పుస్తకాలు మరియు ఇతర రెవెన్యూ అంశాలపై అర్జీలను సమర్పిం చారు.తహసీల్దార్ సంజీవరెడ్డి మాట్లా డుతూ..ఈ రెవెన్యూ క్లినిక్ నందు ఐదు కౌంటర్లను ఏర్పాటు చేశామని రెవిన్యూ క్లినిక్ ద్వారా మొత్తం 43 అర్జీలు అందినట్లు తెలిపారు. వీటిని త్వరితగతిన పరిశీలించి,చట్టపరంగా పరిష్కరిస్తా మని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయిఅధికారులు ,రెవెన్యూ సిబ్బంది డిప్యూటీ తాహసిల్దార్ వేణుగోపాల్, భూసర్వే డీపీ కరిముల్లా,ఆర్ఐ జాన్సన్‌దువ్వూరుమండలం వీఆర్వోలురెవెన్యూసిబ్బంది, అర్జీ దారులు పాల్గొన్నారు.



# పంటకాలువల స్లూయిసులు పరిశీలన

చాపాడు కాలువ ఏ ఈ ఆశాజ్యోతి



**రాజుపాళెం,మేజర్ న్యూస్;** చాపాడు కెసి కాలువ పరిధిలోని పంట కాలువల స్లూయిసుల స్థితిగతులను సోమవారం సంబంధిత ఏఈ ఆశాజ్యోతి పరిశీలించారు స్లూయిసుల వద్దగోడలు షెటర్లు లేకపో వడంతో వృధాగా కాలువల సాగు నీరు పోతుందనివాటికి మరమ్మతులు చేయాలని రైతుల తెలపగా ఆ మేరకు ఏ ఈ పరిశీలన చేశారు.రాజుపాళెంసమీపంలో మూడుగా దెగూడూరు వద్దరెండు స్లూయిసుల మరమ్మత్తు పనులు చేపడతామని ఏఈ తెలిపారు ఈ పరిశీలనలో సానా శ్రీనివాసులరెడ్డి చాపాడుకెసి కాలువ ఆయకట్టు రైతులు పాల్గొన్నారు

# బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో వేసవి తాగునీటి ఎద్దడి నివారణ పై సమీక్ష సమావేశం

మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ పురపాలక సంఘం పరిధిలోని ప్రజలువేసవి కాలంలో తాగునీటి ఎద్దడి నివారణ కొరకు ప్రత్యేక ప్రణాళిక చేపట్టాలని అదేవిధంగా వార్డు పరిధిలోవీధి దీపాల నిర్వహణపై ప్రత్యేక సమావేశం నిర్వహించినట్లు మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాబోయే వేసవి కాలం మార్చి నుండి జూన్ 2026దృష్ట్యా పట్టణ ప్రజలకు తాగునీటి ఇబ్బందులుకలగకుండా మరియు వీధి దీపాల సౌకర్యంలో అంతరాయం లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కమీషనర్ వి.వి. నరసింహారెడ్డి అధికారులకు మరియు సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో సుమన్ రెడ్డి , మహేష్ & మణి కంఠ మరియు వార్డ్ అమెనిటీ సెక్రటరీలు,వాటర్ బాయిస్, లైటింగ్ సిబ్బంది పాల్గొన్నారు. సమా వేశంలోని ప్రధాన అంశాలు:సమ్మర్ కంటింజెన్సీ ప్లాన్: జూన్ 2026 వరకు తాగునీటి ఎద్దడి కలగ కుండా పటిష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్లాలి. నిరంతర పర్యవేక్షణతో నీటి లభ్యతను ఎప్పటి కప్పుడుఅంచనా వేస్తూ, అవసరమైతే నీటి సరఫరా వేళల్లో మార్పులు చేసి అందరికీ నీరు అందేలా చూడాలి అన్నారు. మున్సిపల్ పరిధిలోని వార్లలో లీకేజీలఅరికట్టడంపైపులైన్‌లీకేజీలు మరమ్మతుల ను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలిఅని సిబ్బందికి తెలిపారు.మోటార్ల నిర్వహణ స్టాండ్‌బై మోటార్లతో సహా అన్ని నీటి సరఫరా మోటార్లను నిరంతరం పని చేసే స్థితిలో ఉంచాలి. క్లోరినే షన్ & నాణ్యత: నీటి ద్వారా వచ్చే వ్యాధులు ప్రబలకుండా నీటి ట్యాంకు లను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ, క్లోరినేషన్ ప్రక్రియను పక్కాగా నిర్వహించాలి.వీధి దీపాలనిర్వహణపట్టణంలోని అన్ని వార్డుల్లో వీధి దీపాలు వెలిగేలా చూడాలి అనిఎక్కడైనా బల్బులు మొరాయించినా లేదా వైరింగ్ సమస్యలు ఉన్నా వెంటనే పరిష్కరించి, రాత్రి వేళల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలి



అన్నా రు.నీటి వృథా నివారణ ప్రజలు నీటిని వృథా చేయకుండా అవగాహన కల్పించాలి. నీటి వృథానుఅరికట్టేందుకుతగిన చర్యలు తీసుకోవాలి. ట్యాంకర్ల ద్వారా సరఫరా: నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, చివరి ప్రయత్నంగా ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉండాలి.మునిసిపల్ సిబ్బందికి కమీషనర్ ఆదేశించారు.వార్డ్ ఆమెనిటీస్ సెక్రెటరీస్ మరియు వాటర్ బాయ్స్ క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి, నీటి సరఫరా మరియు వీధి దీపాల నిర్వహణలో ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని, మీడియాలో వచ్చే వార్తలపై తక్షణమే స్పందించిపరిష్కరించాలని కమీషనర్ ఆదేశిం చారు. మనం నీటిని పొదుపు చేద్దాం - వేసవి దాహాన్ని తీర్చుకుందాం అని మున్సిపల్ సిబ్బందికి తెలియజేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో ప్రజల సమస్యలు పరిష్కరించేదే రెవెన్యూ క్లినిక్ లక్ష్యం

మాజీ ఎమ్మెల్యే విజయమ్మ..




**బద్వేల్ మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతి ష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రెవెన్యూ క్లినిక్‌లో ప్రజల సమ స్యలు తక్షణమే పరిష్కరించడమే లక్ష్యమని బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ తెలిపారు. రెవెన్యూ క్లినిక్‌లో కార్యక్రమంలో భాగంగా బద్వేల్ ఆర్డిఓ ఆఫీస్ లో సోమవారం నిర్వహించిన కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బద్వేల్ మాజీ శాసనసభ్యురాలు విజయమ్మ మరియు కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బోజ్జా రోశన్న పాల్గొన్నారు. బద్వేల్ రెవెన్యూ డివిజన్ పరిధిలో రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలో ప్రతి మండల పరిధిలో రెవెన్యూ డివిజనల్ అధికారిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి రెవెన్యూ క్లినిక్ సదస్సులు మండలాల వారీగా రెవిన్యూ క్లినిక్ సదస్సులను ఏర్పాటు చేసి ఆయా మండలాల ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రెవిన్యూ పరంగా ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేయడం అభినంద నీయం అన్నారు. రెవెన్యూ క్లినిక్ లో తమ తమ సమస్యల పరిష్కారం కొరకు వచ్చిన ప్రజలు, రైతులసమస్యలనుఅడిగి తెలుసుకున్నారు. ముఖ్యం గా భూములకు సంబంధించి ఆన్‌లై న్‌లో ఉన్న సమస్యలపై రైతుల నుండి అర్జీలను స్వీకరిం చారు.అదేవిధంగారైతులు ఎదుర్కొంటు న్న రెవెన్యూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను కోరారు. అనంతరం కూటమి ప్రభుత్వములో నారా చంద్రబాబు నాయుడు పరి పాలనలోసామాన్యప్రజలకు ,రైతులకు ఇబ్బంది కలగకుండా పారదర్శకంగా సేవలు అందించాలని రెవెన్యూ సిబ్బందికి విజయమ్మ సూచిం చారు. గత వైసిపి ప్రభుత్వ నాయకులపరిపాలనలో రెవెన్యూ వ్యవస్థలో విచ్చలవిడిగా పేద ప్రజ లకు సంబ ంధించిన వారి అనుమతి లేకుండానే వారికి సంబంధించిన భూమి పత్రాలను వైసీపీ నాయకుల కనుసనలలో వారి బంధువుల పేరుతో వేలాది



ఎకరాలు పేద ప్రజలకు సంబంధించిన భూములను భూకబ్జాలు జరిగాయని వాటిని ప్రక్షాళన చేసే దిశగా నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమమే రెవెన్యూ క్లినిక్ అని ఆమె కొనియాడారు.రెవెన్యూ శాఖలో భూమికి సంబంధించిన సమస్యల పరి ష్కారంకోసంవచ్చినప్రజలసమస్యలను సానుకూ లంగా విని ఈ సమస్యల పరిష్కారం కోసమై తాగు చర్యలుచేపట్టాలనిఆర్డిఓ చంద్రమోహన్ కు సూచిం చారు. చంద్ర బాబు నాయుడు నాయకత్వంలో పేద ప్రజలు సమస్యలను పరిష్కరించే దిశగా రెవిన్యూ శాఖ అధికారులుసిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఈసందర్భంగా వారిని కోరారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి చంద్రమోహన్, తహశీల్దార్ ఉదయభాస్కర్ రాజు బద్వేల్ రూరల్ సీఐ కృష్ణయ్య డీఏ వో ఉదయ భారతి మండల రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోసం కృషి

రాష్ట్ర పెట్రోలు బంకు డీలర్ అసోసియేషన్ అధ్యక్షులు రవికుమార్



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** ఆయిల్ ట్యాంకర్ డ్రైవర్ల సమస్యలు పరిష్కారం కొరకు కృషి చేస్తామని రాష్ట్ర పెట్రోల్ బంక్ డీలర్ అసోసియేషన్ అధ్యక్షులు రవికుమార్ తెలిపారు మండలంలోని కడప చెన్నై జాతీయ రహదారి భాకరాపేట సమీపాన హిందుస్థాన్ పెట్రోలియం ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నందు ఆయిల్ ట్యాంకర్ల డ్రైవర్ల మౌలిక వసతులపై కృషి చేస్తానని తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్ ట్యాంకర్ల డ్రైవర్లకు త్రాగునీటి వసతి, భోజనము విశ్రాంతి గదుల సమస్యలపై ఆదివారం డి ఎం సమక్షంలో చర్చించామని వారి సమస్యలు మరో నాలుగు నెలల్లో సమస్యలు పరిష్కారం అయ్యేదానికి సమావేశం జరిగిందని తెలిపారు నెల్లూరు జిల్లా పెట్రోల్ బంక్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రసాద్ రెడ్డిమాట్లాడుతూ హిందుస్థాన్ పెట్రోలియం ప్రైవేట్ లిమిటెడ్ డిపో మేనేజర్ సతీష్ దృష్టికి డ్రైవర్ల సమస్యలు తీసుకెళ్లామని వారి సమస్యలు పరిష్కారం అయ్యేదానికి ఆయన చొరవ చూపుతామని హామీ ఇచ్చారని డ్రైవర్లు అందరూ కూడా ఎవరు ఆందోళన చెందవద్దని మౌలిక వసతులు ప్రతి ఒక్కటి పరిష్కారం అవుతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో భాకరాపేట యూనియన్ నాయకులు, హేమ రెడ్డి, రమణ నాయుడు, దస్తగిరి, రహిమాన్,ఆయిల్ ట్యాంకర్ల డ్రైవర్లు పాల్గొన్నారు.

# అత్యధిక మార్కులకు నజరానా

దాత మహేశ్వరరెడ్డి ప్రకటన



**రాజుపాళెం,మేజర్ న్యూస్:** వచ్చే మార్చి నెలలో జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించి ప్రతిభ కనబరిచిన విద్యా ర్థులకు దాత సహాయంతో నగదు బహుమతులు అందజేస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారులు ప్రసాదు,రామస్వామి రెడ్డి తెలిపారు. మండలం లోని ఎనిమిది జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల లో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రాయబోయే మొత్తం 187 మంది విద్యా ర్థుల్లో అత్యధిక మార్కులు సాధించిన వారికి వెలవలి గ్రామానికి చెందిన రిటైర్డ్‌ప్రొఫెసర్‌పొన్నపురెడ్డిమహేశ్వరరెడ్డి నగదుబహుమతులు అందిస్తార న్నారుప్రధమబహుమతి రూ25,000 వేలు ద్వితీయ బహుమతి రూ15,000 వేలు తృతీయ బహుమతి రూ10,000 వేలు అందజేస్తున్నట్లు దాత ప్రకటిం చడం జరిగిందన్నారు దాత కుమార్తె పొన్నపురెడ్డి సింధూర జ్ఞాపకార్థం ఈ బహుమతులు అందజేస్తామని తెలిపారు అన్నారు. విద్యార్థులు కష్టపడి బాగా చదివిపదవతరగతి పబ్లిక్‌పరీక్షల్లో అత్యధికమార్కులుసాధించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారులు ఆకాంక్షించారు

# ఘనంగా వైయస్ భాస్కర్ రెడ్డి 75వ జన్మదిన వేడుకలు

**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం సమీపంలో పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ వైయస్ భాస్కర్ రెడ్డి 75వ పుట్టినరోజు వేడుకలను నూర్ భాషా సంఘం మాజీ చైర్మన్ ఓతూరు రసూల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సర్వోత్తమ్ రెడ్డి, పులివెందుల పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ లు హాజరై వైఎస్ భాస్కర్ రెడ్డి పుట్టినరోజు కేకును కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ వైయస్ భాస్కర్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.ఈకార్యక్రమంలోవైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దేరంగుల చంద్రమౌళి, కో ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి, వైయస్సార్‌చారిటబుల్ ట్రస్ట్ యజమానివీరారెడ్డి,శ్రీనివాసులు యాదవ్, కనక, సంపత్,పులివెందులపట్టణ బీసీఅధ్యక్షుడు చెన్నూరుకార్తీక్, చప్పిడి మహేశ్వర్ రెడ్డిఈశ్వరయ్యానాయుడు తదితరవైకాపానాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

■ కాపీయింగ్ జరిగితే చట్టపరమైన చర్యలు తప్పవు ■ జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు వెల్లడి

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మార్చిలో జరుగబోవు పదవ తరగతి పరీక్షలను అత్యంత పగడ్బందీగా నిర్వహించాలని,కాపీయింగ్ జరిగితే చర్యలు తప్పవని,జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు అధికారులను ఆదేశించారు.సోమవారం మధ్యాహ్నం మదనపల్లి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు విద్య,వైద్య, విద్యుత్, పోలీస్,ట్రెజరీ తదితర శాఖల అధికారులతో మార్చి 16 నుంచి 01 ఏప్రిల్ వరకు జరగబోయే పదవ తరగతి పరీక్షలపై సమన్వయ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు విద్యార్థి జీవితంలో చాలా కీలక పాత్ర పోషిస్తాయని,వీటిని అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ముందుగా జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం,పదవ తరగతి పరీక్షలపై వివిధ అంశాలను జిల్లా రెవెన్యూ అధికారికి వివరించారు.జిల్లాలో 124 కేంద్రాలలో 22,149 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారన్నారు.వీరిలో 623 మంది ఇంతకు మునుపు ఫెయిల్ అయ్యి ఇప్పుడు రాయబోతున్నారన్నారు.11012 మంది అబ్బాయిలు,11137 మంది అమ్మాయిలు పరీక్షకు హాజరు కాబోతున్నారన్నారు.ఇదే తేదీలలో మధ్యాహ్నం రెండున్నర నుంచి ఐదున్నర వరకు ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ క్రింద పదవ తరగతి మరియు ఇంటర్ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ ఓపెన్ స్కూల్ పరీక్షలకు 2370 మంది విద్యార్థులు హాజరవబోతున్నారన్నారు.వీరిలో 648 మంది పదవ తరగతికి 1722 మంది ఇంటర్ పరీక్షలకు హాజరవుతున్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ ప్రశ్నాపత్రాలను పరీక్ష కేంద్రాలకు చేరవేయడంలో,విద్యార్థులు రాసిన ఆన్సర్ పత్రాలను స్ట్రాంగ్ రూములకు తరలించడంలోజాగ్రత్తలుపాటించాలన్నారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన పోలీసు శాఖ వారు తగుచర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్ష నిర్వహణలోఎటువంటిచిన్నతప్పును సహించనని,



కాపీయింగ్ జరిగితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు.పరీక్ష సమయంలో వీలైనన్ని ఎక్కువ బస్సులను నడపాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్ష సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.పరీక్షా కేంద్రాలలో 104 మరియు 108 వాహనాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు.పరీక్షలు వేసవికాలంలో నిర్వహిస్తున్నందున వడదెబ్బ తగలకుండావిద్యార్థులకుఓఆర్ఎస్ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలోజిల్లావిద్యాశాఖఅధికారిసుబ్రహ్మణ్యం,వివిధశాఖలజిల్లాఅధికారులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థినులకు పరీక్ష సామాగ్రి వితరణ

■ జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు మౌలాలి వెల్లడి ■ ముఖ్య అతిథిగా హాజరైన సివిల్ సప్లైస్ డిటి ఫిరోజ్ ఖాన్



**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ :** మదనపల్లె పట్టణంలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థినులకు పరీక్ష సామాగ్రిని అన్నమయ్య జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేశారు. సోమవారం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నందు అన్నమయ్య జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మౌలాలి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సివిల్ సప్లైస్ డిటి ఫిరోజ్ ఖాన్ హాజరయ్యారు.ఇందులో భాగంగా 131 మంది పదవ తరగతి విద్యార్థినులకు రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నాయకులు రఘు,చంద్ర,వేణు,చలపతి,డిటి పిరోజ్ ఖాన్,పాఠశాల ఉపాధ్యాయులు శంకర్,శివప్రసాద్, మంజుల,తదితరులు ప్రతి విద్యార్థినికి పరీక్ష రాసే ప్యాడ్,రెండు పెన్నులు,పెన్సిళ్లు,రబ్బరు, మెండర్, స్కేల్ తదితర వస్తువులను అందజేయడం జరిగింది. అనంతరం డిటి ఫిరోజ్ ఖాన్ మాట్లాడుతూ రేషన్ డీలర్లు రేషన్ కార్డు లబ్ధిదారులకు రేషన్ సరుకులు పంపిణీ చేయడం మాత్రమే కాకుండా సేవా కార్యక్రమాల్లో ముందుండి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాయబోతున్న విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలిపి,పరీక్ష సామాగ్రిని వితరణ చేయడం అభినందనీయమని కొనియాడారు. ఇదేస్ఫూర్తితో భవిష్యత్తులోను మరిన్ని సేవా కార్యక్రమాలకు ముందుండాలని ఆకాంక్షించారు. పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించి,ప్రతి ఒక్కరు ఉజ్వల భవిష్యత్తుకు,బాటలు వేసుకునే విధంగా కష్టపడి,పరీక్షలను ఇష్టంగా రాయాలని సూచించారు.రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షులు మౌలాలి మాట్లాడుతూ ప్రతి ఏటా అనవాయితీగా తమవంతు సేవా కార్యక్రమాల్లో భాగంగా ఇలాంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు.ఈ ఏడాది ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులను ప్రోత్సహించటం కోసం పరీక్ష సామాగ్రిని అందజేసి వారిని పరీక్షలు చక్కగా రాసే విధంగా ప్రోత్సహిస్తూ శుభాకాంక్షలు చెప్పడం జరిగిందన్నారు.ఇదే స్ఫూర్తితో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించడానికి ముందు ఉంటామని తెలిపారు.పాఠశాల ఉపాధ్యాయుడు శంకర్ మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థినిలను గుర్తించి,వారిని ప్రోత్సహించటం కోసం రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మౌలాలి ముందుకు వచ్చి విద్యార్థినులకు పరీక్ష సామాగ్రిని అందజేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.అలాగే విద్యార్థినులు,చక్కగాపరీక్షలురాసి ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.అనంతరం డిటి ఫిరోజ్ ఖాన్ ను శాలువాతో సన్మానించారు. అనంతరం ఇతర తరగతులు పాఠశాల విద్యార్థినులకు అసోసియేషన్ ఆధ్వర్యంలో స్కేలు,పెన్సిళ్లు,పెన్నులు ఇతర విద్యాసామాగ్రిని అందజేసి చక్కగా చదువుకొని మంచి మార్పులు సాధిస్తూ మంచి భవిష్యత్తును ఏర్పరచుకోవాలని సూచించారు.

# సర్వేనెంబర్ 1261/2 కొండపోరంబోకులో అక్రమ నిర్మాణాలు తొలగించండి

■ కోట్లలో రియల్ ఎస్టేట్ వ్యాపారం ■ ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలి ■ వైఎస్ఆర్సిపి జిల్లా సెక్రెటరీ చాపాటి లక్ష్మీనారాయణ రెడ్డి

**పోరుమామిళ్ల మేజర్న్యూస్** : కడప జిల్లా పోరుమామిళ్ల మండలం రంగసముద్రం గ్రామ రెవెన్యూ పొలం సర్వేనెంబర్ 1261/2 కొండ పోరంబోకులో వెంగమాంబ విద్యాలయం అక్రమ నిర్మాణాలు తొలగించాలని వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి చాపాటి లక్ష్మీనారాయణ రెడ్డి పేర్కొన్నారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రంగసముద్రం గ్రామ పంచాయితీ సర్వేనెంబర్ 1015లో ఆర్ ఎస్ ఆర్ ప్రకారం సర్వేనెంబర్ 445-89 సెంట్లు కొండగా కలదు. అయితే దీనిని కొందరు స్వార్థపరులు ఆక్రమించుకొని రెవెన్యూ వారిని వారి స్వార్థంతో తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. రంగసముద్రం గ్రామ పంచాయతీకి సంబంధించి ఆర్ ఎస్ఆర్ లో 1250 సర్వే నెంబర్ వరకు కలదు. ఆ తర్వాత 1251 నుంచి 1015 సర్వే నెంబర్లు లో 445.89 సెంట్లు నుంచి సబ్ డివిజన్లు కాబడినట్లుగా రంగసముద్రం గ్రామ రెవెన్యూ సూచిస్తుంది.ఇందులో 1261/2



లో పచ్చ అంకమ్మ భర్త చిన్న వెంగయ్య ఖాతా నెంబర్ 480 లో 4.24 సెంట్లు డీకేటి పట్టా ఇచ్చినట్లుగా కంప్యూటర్ అడంగల్ చూపిస్తుందన్నారు. కానీ వీరికి ఈ డీకేటి పట్టాలు ఇచ్చే ముఖ్య కారణం పొలాలు లేని నిరుపేదలైన వారికి భూములు సాగు చేసుకుని దాని సాయంతో జీవనోపాధి చేసుకోవాలన్న ముఖ్య కారణంతో ప్రభుత్వం మంజూరు చేసింది. కానీ సర్వేనెంబర్ 1261/2లో వెంగమాంబ విద్యాలయం స్థాపించుకొని అక్కడ దాదాపు 20 పెద్ద పెద్ద భవనాలు నిర్మించారన్నారు. వాటిని బయటి వ్యక్తులకు విక్రయాలు చేస్తూ 100 కోట్ల కు పైగా వారు ఎనలేని ఆస్తులు సంపాదించు కున్నారన్నారు. ఇందులో వెంగమాంబ పేరుతో విద్యాసంస్థలు పెట్టుకొని అక్రమంగా విద్యా వ్యాపారం చేస్తున్నారు. వారి పై జిల్లా కలెక్టర్ గానీ, బద్వేల్ రెవెన్యూ డివిజనల్ అధికారి గానీ, పోరుమామిళ్ల మండల తాసిల్దారు గాని దృష్టి పెట్టుకోకపోవడంతో వీరి అక్రమాలు మితిమీరి పోయాయి అన్నారు. కొండ పోరంబోకు స్థలంలో వెంగమాంబ విద్యాలయం కట్టుటకు జిల్లా విద్యాధికారి ఎలా అనుమతులు ఇచ్చారని ప్రశ్నించారు.ఈ సర్వే నెంబర్లో అక్రమ నిర్మాణాలు చేసిన ప్రతి ఒక్కరిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అనంతరం తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డికి చాపాటి అర్జీ సమర్పించారు ఈ విషయంపై మండల తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డిని వివరణ కోరగా ఈ విషయంపై సమగ్రంగా విచారించి ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తామన్నారు.

# చంద్రబాబు హామీలన్నీ గాలికి వదిలేశారు

ప్రజా సమస్యలు పరిష్కారం కోసమే ప్రజా దర్బార్



**పులివెందుల మేజర్న్యూస్:** పులివెందుల పట్టణంలోని భాకరాపురం సమీపంలో ఉన్న ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి నివాసంలో ప్రజాదర్బార్ నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూచంద్రబాబు నాయుడు అధికారంలోకి రాకముందు ఒక మాట వచ్చినాక మరొక మాట మాట్లాడి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా గాలికి వదిలేసారని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. సోమవారం బాకరాపురంలోని ఆయన నివాసంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల సమస్యల నుంచి వినతులు స్వీకరించి వాటిని పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల సమయంలోరాష్ట్ర ప్రజలకు అబద్ధపు హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. అబద్ధపు హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన ఘనత చంద్రబాబు నాయుడుదే అన్నారు. రాష్ట్రం వ్యాప్తంగా కూటమి సర్కారుకు బుద్ధి చెప్పేరోజులుదగ్గరలోనే ఉన్నాయన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్క రించడంలో విఫలమైందన్నారు. రాష్ట్ర ప్రజలుకూటమి నాయకులు చేస్తున్న పనులు అన్నింటిని ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు.ఎస్సీఎస్టీబీసీలకు50ఏళ్లకే పింఛన్ఇస్తామనిచెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి ప్రస్తావన గురించే ఎక్కడ మాట్లాడటం లేదన్నారు

# గుర్తుతెలియని వాహనం ఢీకొని జింక మృతి



**ఖాజీపేట మేజర్న్యూస్ :** ఖాజీపేట మండలం చెన్నముక్కపల్లె గ్రామ సమీపంలోని జాతీయ రహదారిపై సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ జింక మృతి చెందింది. స్థానికుల సమాచారం ప్రకారం కడప నుంచి మైదుకూరు వైపు వెళ్తున్న గుర్తు తెలియని కారు జింకను ఢీకొట్టింది. ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడిన జింక రోడ్డుపైకొన ఊపిరితో కొట్టుమిట్టాడింది. స్థానికులు వెంటనే స్పందించి జింకను రక్షించేందుకు ప్రయత్నించినప్పటికీ ప్రయోజనం లేకపోయింది. సంఘటనపై పోలీసులకు, సంబంధిత అధికారులకు మరియు టోల్గేట్ సిబ్బందికి సమాచారం అందించినప్పటికీ సకాలంలో సహాయం అందలేదని స్థానికులు తెలిపారు.ఈ ఘటనకు బాధ్యులైన వాహనదారులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# బంధం లేని బాటలో దేవుళ్ళై నిలిచారు

– మేఐహెల్ప్యు ఫౌండేషన్



**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** నాగులకట్ట వీదిలో సానా మంగమ్మ అనే వృద్ధురాలు అనారోగ్యం చేత మరణించగ అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరు ముందుకు రాకపోవడంతో స్థానికులు ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ అహమ్మద్ హుస్సేన్ ను సంప్రదించగా వారు వెంటనే స్పందించి సోమవారం సాయంత్రం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, టౌన్ ప్రెసిడెంట్ అహమ్మద్ హుస్సేన్, సుబహన్, వైస్ ప్రెసిడెంట్ మునీంద్రా, ఈశ్వర్ వర్ధన్ రెడ్డి, గంగాధర్ మరియు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. మా శ్రీ అమ్మ శరణాలయంలోనివృద్ధులకు సహాయం చేయదలచినఎవరైనా దాతలు ఉంటే ఈ నెంబర్లను సంప్రదించ వలసిందిగా కోరారు. 82972 53484, 9182244150.

# నాగర్‌కర్నూల్ కుమ్మెర జాతరలో చిన్నారి మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి



ఆర్ఎస్ఎఫ్ డిమాండ్

**కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర అధ్యక్షులు డి.యం. ఓబులేసు యాదవ్ నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లికార్జున స్వామి జాతరలో జరిగిన విషాద ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నారి మృతికి కారణమైన వారిని వెంటనే అరెస్టు చేసి, కఠిన చట్టాల ప్రకారం శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. అగ్రవర్ణ కుల ఉన్మాదం నశించాలన్నారు.వైవీయూ లో ఆర్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులు పోస్టర్లు ప్రదర్శిస్తూ నిరసన చేపట్టారు. చిన్నారి మృతికి కారణమైన వారిపై హత్యాయత్నం, హత్య కేసులు నమోదు చేసి వేగవంతమైన విచారణ చేపట్టాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఓబులేసు యాదవ్ మాట్లాడుతూ, 78 ఏళ్ల స్వాతంత్ర భారతదేశం లోనూ కుల వివక్ష ఇంకా కొనసాగడం దుందృష్టకరమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లికార్జున స్వామి జాతరలో రెండు నెలల చిన్నారి ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమని పేర్కొన్నారు. దైవ దర్శనం కోసం వెళ్లిన నిరుపేద కుటుంబంపై జరిగిన దాడి, తోపులాట, కుల వివక్ష ఆరోపణల మధ్య చిన్నారి మృతి చెందడం సమాజంలోని అమానుష పరిస్థితులకు నిదర్శనమని అన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన జాతర నిర్వాహకులు మరియు దాడికి పాల్పడిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పోలీసులు కేసు నమోదు చేసినప్పటికీ, త్వరితగతిన న్యాయం జరగాలని, బాధిత కుటుంబానికి తక్షణ సహాయం అందించాలని కోరారు. అలాగే జాతీయ మానవ హక్కుల కమిషన్ ఎన్‌హెచ్ ఆర్ సి విచారణ జరుగుతున్న నేపథ్యంలో పారదర్శక దర్యాప్తు జరపాలని తెలిపారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా కఠిన చట్టాలను అమలు చేయాలని, సమాజంలో కుల వివక్షకు పూర్తిగా ముగింపు పలకాలని పిలుపునిచ్చారు. చిన్నారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు వైష్ణవి, వనజ, శ్రీలక్ష్మి, సువర్ణ పుష్ప, అనూష, మమత, చంద్రిక తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతను ఆదుకోవాలి

ఏపీ రైతు సంఘం డిమాండ్



**పులివెందుల మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో పులివెందుల మండల తహసీల్దార్ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం పులివెందుల ఏరియా కన్వీనర్ సింగం మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతంగానికి మేలు చేసే విదంగా ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా బడ్జెట్‌లో తీరని అన్యాయం చేవీ సింది అన్నారు. ప్రాజెక్టులకు నిధులు కే టాయించ క పోవడమే నన్నారు. పండించిన పంట లకు గిట్టుబాటు ధర లేక రైతులు తమ పంటలు ఐన కాడికి దళారులకు అమ్ముకొని తీవ్రంగా నష్ట పోయారాన్నారు. ధరలస్తిరీకరణకు అవసరమైన నిధులు కేటాయించి వారిని ఆదుకోవాలన్నారు. అందుకు ఈక్రింది డిమాండ్స్ ను అమలు చెయ్యాలన్నారు. కార్యక్రమంలో శేఖర్ రెడ్డి గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. డిమాండ్స్ : 1 అన్నదాత సుఖీభవ పథకం గత ఏడాది బకాయిలు వెంటనే రైతుల ఖాతాలో జమ చెయ్యాలి. 2. రాష్ట్ర ప్రభుత్వం హామీ మేరకు కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయాలి. 3. ఉచిత పంటల బీమా పథకాన్ని పునరుద్ధరించాలి. 4. ధరల స్థిరీకరణకు కనీసం 3,000 కోట్ల రూపాయలు కేటాయించాలి. 5. ప్రకృతి విపత్తుల నిధికి 4000 కోట్ల రూపాయలు కేటాయించాలి. 6. వడ్డీ రాయితీకి 2000 కోట్లు కేటాయించాలి. 7. మైనర్ ఇరిగేషన్ పథకానికి కనీసం 5000 కోట్లు కేటాయించాలి. 8. ఇన్పుట్ సబ్సిడీలు, పంటల బీమా పరిహారాన్ని వెంటనేచెల్లించాలి. గ్రామీణఉపాధి హామీ పథకానికి నిధులు పెంచాలి. 9. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నూతన కౌలు చట్టం తీసుకురావాలి. 10. కౌలు రైతులకు ఆర్. బి. ఐ నిబంధనల ప్రకారం రూ రెండులక్షల వరకుషూరిటీ లేని పంట రుణాలు ఇవ్వాలి. 11వ్యవసాయ,అనుబంధరంగాల అభివృద్ధికి అ ధిక నిధులు కేటాయించాలి. అని సింగం మల్లికార్జునరెడ్డి ఏపీ రైతుసంఘంతరపున పులివెందులతాసిల్దార్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది

# దివ్యాంగుల బ్యాక్ లాగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలి

– వైఎస్ఆర్సిపి పులివెందుల నియోజకవర్గ దివ్యాంగుల అధ్యక్షులు చాగలేటి భాస్కర్



**పులివెందుల మేజర్ న్యూస్ :** మార్చి నెల నాటికి పెండింగ్‌లో ఉన్న దివ్యాంగుల బ్యాక్ లాగ్ ఉద్యోగాల భర్తీ, మూడు చక్రాల మోటార్ వాహనాలు, దివ్యాంగులకు ఏపీఎస్ఆర్టీసీ ఉచిత బస్సు పాస్ మంజూరు చేయాలని వైఎస్ఆర్ సీపీ పులివెందుల నియోజకవర్గం దివ్యాంగుల విభాగం అధ్యక్షులు చాగలేటి భాస్కర్ .సోమవారం నాడు పులివెందుల ఆర్డీవో చిన్నయ్యకు వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా చాగలేటి భాస్కర్ మాట్లాడుతూ. జిల్లాలోని అన్ని ప్రభుత్వ విభాగాలలో దివ్యాంగుల బ్యాక్ లాగ్ ఉద్యోగాల వెరఫికేషన్‌ను క్షుణ్ణంగా పరిశీలించి మార్చి నెలలో నోటిఫికేషన్ ఇవ్వగలరని విజ్ఞప్తి చేస్తూ, త్వరగా భర్తీ చేయగలరనిఆకాంక్షిస్తున్నానన్నారు. శారీరక దివ్యాంగుల సమాజం ఎక్కువగా ఉన్నందున వారి వయస్సును దృష్టిలో ఉంచుకొని న్యాయం చేయ గలరని ఆలాగే ఉద్యోగుల భర్తీలో అర్హత గల అభ్యర్థి లేనియెడల ఈ సంవత్సరం నోటిఫికేషన్ లోనే తదుపరి కేటగిరి గల అభ్యర్థులచే భర్తీ చేసే వెసులుబాటు కల్పించాలన్నారు. జిల్లాలోని మూడు చక్రాల వాహనాల ఉచిత మంజూరు విషయంలో అర్హత కలిగిన దివ్యాంగుల అందరికీ నియాజక వర్గానికి 25స్కూటీల చొప్పున 4375 మంది లబ్ధిదారులుగా గుర్తించి జిల్లా కేంద్రంలో ఉచితంగా లైసెన్స్ మేళాను నిర్వహించి ఆర్టీఈపో టూ వీలర్ చలానా 260రూపాయలు డ్రైవింగ్ లైసెన్స్ చలానా 770 రూపాయలు వెలసి మొత్తం రుసుము 1030 రూపాయలు ప్రభుత్వమే చెల్లించే విధముగా వెసులుబాటుకల్పించాలనివిజ్ఞప్తి చేసున్నామన్నారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఇంద్ర ధనస్సు 7వరాలు ప్రకటించినారు అందులో ఉచిత బస్సుప్రయాణంవెంటనే అమలు చేయవలసిందిగా కోరుచున్నాము. పై విన్నపాలను కలెక్టర్ దయతో చొరవ చూపి త్వరితగతినే దివ్యాంగులకు న్యాయం చేకూర్చగలరని కోరుతున్నాం. లేనిపక్షంలో వైయస్ఆర్సీపి రాష్ట్ర అధ్యక్షులు దృష్టికి తీసుకువెళ్లి దివ్యాంగులకు న్యాయం చేసేలా పార్టీ ఆదేశాల మేరకు ప్రజా ఉద్యమం చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సునీల్. ప్రసాద్ పుల్లయ్య, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే కోడూరు కళాశాలల్లో ఇంటర్ ఎగ్జామ్స్ వేళ విద్యార్థులకు త్రాగు నీరు కరువైపోయా?

ఎవరిది ఈ పాపం?

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలోని కొన్ని సంవత్సరాలుగా ప్రైవేటు కళాశాలలు నడుస్తున్నాయి. వీటిలో కొన్ని కళాశాలల్లో ఇంటర్ మిడియట్ ఎగ్జామ్ రాయుచున్న విద్యార్థులకు త్రాగు నీరు, నీటి వసతి,ఇతర సౌకర్యాలు కరువై నాయిని విద్యార్థులు , విద్యార్థునులు ఆవేదన వ్యక్తంచేశారు. సోమవారం నుండి ఇంటర్ మిడియట్ విద్యార్థులకు ఎగ్జామ్ ప్రారంభమైన విషయం విదితమే. విద్యార్థినీ, విద్యార్థులు ఉదయం 9 గంటలు నుంచి 12 గంటలు వరకు నిరవధికంగా త్రాగు నీరు లేక పోతే, కొంతమంది అనారోగ్యం వల్ల ఉండేవారు లేకపోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. సంబందిత అధికారులు సౌకర్యాలు ఉన్నాయా లేదా అనే విషయాన్ని గమనించే వారు లేరని,ప్రస్తుత పరిస్థితుల్లో ఎండలు విపరీతంగా ఉండటంతో విద్యార్థులు స్పృహ కోల్పోయే అవకాశాలు మెండుగా ఉన్నాయని విద్యార్థులు తల్లిదండ్రులు వాపోతున్నారు. ప్రభుత్వాలు, నాయకులు గొప్పలు చెప్పుకొంటున్నారని కొంతమంది మాత్రం భుజాలు తడుముకొంట్టున్నారని,విద్యార్థులకుఅసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు ప్రయత్నించాలని, తీవ్రంగా ఎండలు వస్తున్న తరుణంలో త్రాగు నీరు లేకుండా 3 గంటలు ఉండలేరని కళాశాల యాజమాన్యం అర్థం చేసుకోవాలని అన్నారు. ఏది ఏమైనప్పటికి విద్యార్థులకు త్రాగు నీటిని సరఫరా చేయాలని కళాశాలలు యాజమాన్యాన్ని కోరుతున్నారు.

# చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

ఎస్‌టియు రాష్ట్ర కౌన్సిలర్ పుల్లయ్య



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** ఎస్టీయు ఆధ్వర్యంలో 25వ తేదీ విజయవాడలో చేపట్టబోయే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్టియు రాష్ట్ర కౌన్సిలర్ కె. పుల్లయ్య పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా పోరుమామిళ్లలో సమర శంఖారావం పోస్టర్ ను ఆవిష్కరిస్తూ ఉద్యోగ, ఉపాధ్యాయులు పట్ల ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని ,పెండింగ్ లో ఉన్న డి ఏ లను విడుదల చేయాలని, 12వ పిఆర్సి కమిషన్ను వెంటనే నియమించి, వెంటనే 30% మధ్యంతర భృతి ప్రకటించాలని,పదవీ విరమణ చెందిన ఉపాధ్యాయులకు రావాల్సిన బెనిఫిట్స్ పదవీ విరమణ రోజే అందేటట్లు చూడాలని, కేంద్రప్రభుత్వం ఇచ్చిన మెమో నెం. 57 అమలు చేసి,2003 డీఎస్సీ– వారికి పాత పెన్షన్ అమలు చేయాలని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇదేవిధంగా వ్యవహరిస్తే భవిష్యత్తులో అసెంబ్లీ ముట్టడి కూడా వెనుకాడబోమని పిలుపునిచ్చారు కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు జి. రాజ, గౌరవ అధ్యక్షులు బి.ఆర్. యస్.చంద్రకుమార్,వెంగల్ రెడ్డి,బాషపి. వి. రమణకుమారి,ఓబులమ్మ,రామతులసిఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పరీక్షా కేంద్రాల పరిధిలో జిరాక్స్ షాపులను మూసివేయాలి

డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో పరీక్షా కేంద్రాల పరిధిలో ఉన్న జిరాక్స్ షాపులను పరీక్షా సమయం ముగిసే వరకు తాత్కాలికంగా మూసివేయాలని డొమెస్టిక్ యూత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత సంవత్సరం కూడా ఇంటర్ పరీక్షల సమయంలో జిల్లాలోని కొన్ని జిరాక్స్ షాపుల వద్ద నుంచి ప్రశ్నాపత్రాలు లీక్ అయిన సంఘటనలు చోటుచేసుకున్నాయని గుర్తు చేశారు. అలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవడం అత్యవసరమని పేర్కొన్నారు. పరీక్షల పారదర్శకతను కాపాడేందుకు విద్యార్థుల భవిష్యత్తును రక్షించేందుకు పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ షాపులనుపరీక్షల సమయం పూర్తయ్యే వరకు తాత్కాలికంగా మూసివేయాలని సంబంధిత అధికారులను కోరుతున్నామని తెలిపారు. అధికారులు తక్షణమే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# నేడు నారాయణ పాఠశాల ఎస్ఎల్‌సి -2.0 ప్రోగ్రాం

– జయప్రదం చేయాలని ప్రిన్సిపాల్ ప్రభాకర్ పిలుపు



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** నేడు బి.కొత్తకోట పట్టణంలోని నారాయణ పాఠశాల ఎస్.ఎల్.సి – 2.0 కార్యక్రమం విజయవంతం చేయాలని ప్రిన్సిపాల్ ప్రభాకర్ తెలిపారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీజీఎం కొండల రావు నారాయణ గ్రూప్,ఈ ఛాంప్స్ అతిథి ఏఆర్ ఫణి కుమార్,ఏజీఎం నారాయణ గ్రూప్,గౌరవ అతిథి నీలిమ,ఆర్ అండ్ ఏఎంపి ;డి హెడ్,ఈ – ఛాంప్స్ ప్రత్యేక ఆహ్వానితులుగా బి.ఆంజనేయులు ఆర్ఐ,పి.రెడ్డి శేఖర్ హెచ్.ఎస్. సి,కె.జ్యోతి ఈసీసీ,తహసీన్ ఈకేసి హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రిన్సిపాల్,సిబ్బందివిద్యార్థినులచే ఆహ్వానించడం జరిగిందన్నారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమై ఈ కార్యక్రమానికి విద్యార్థులు తల్లిదండ్రులు హాజరై జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# ప్లాస్టిక్ రహిత బద్వేల్ నిర్మాణంలో వ్యాపారులు,ప్రజలందరూభాగస్వా ములు కావాలి



## మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి



**బద్వేల్ మేజర్న్యూస్ :** ప్లాస్టిక్ రహిత బద్వేల్ నిర్మాణంలో వ్యాపారులు,ప్రజలందరూభాగస్వాములు కావాలిఅనిమున్సిపల్ కమిషనరసింహారెడ్డి కోరారు. సోమవారంమునిసిపల్ కమీషనర్ స్వర్ణ వార్డు శానిటేషన్ మరియు ఎన్విరాన్మెంట్ సెక్రటరీలతో కలిసి పట్టణంలోని పలు వ్యాపార సంస్థ ల్లో ప్లాస్టిక్ వినియోగంపై తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాపార సంస్థల యజమానులతో సిబ్బందితో మాట్లాడుతూప్లాస్టిక్కు ప్రత్యామ్నాయంగా, పర్యావరణానికి హాని కలిగించని బయో-డీగ్రే డబుల్ కవర్లు సంచులను ఉపయోగించాలని వారిని కోరారు తనిఖీలో భాగంగా ప్లాస్టిక్ వ్యతిరేకముగా బయో డీగ్రే డబుల్ కవర్లను వాడుతూ నిబంధనలు పాటించడంతో పాటు పర్యావరణ హితంగా వ్యాపారం చేస్తున్న లక్ష్మీనారాయణ రెడ్డి కీర్తన జనరల్ స్టోర్ అండ్ ఫ్యాన్సీ స్టోర్ రామకృష్ణ సిబ్బందిప్రదీప్ అపోలో ఫార్మసీ, మైదుకూరు రోడ్డు సూపర్వైజర్ ,సపోర్టింగ్ సిబ్బందిచిన్న గౌస్, మహబూబ్ బాషా, అబ్దుల్ రెహమాన్ నెల్లూరు రోడ్డు ఫ్రూట్ షాప్స్ వారిని కమీషనర్ అభినందించి శాలువాతో సత్కరించారు .ప్లాస్టిక్ రహిత బద్వేల్ నిర్మాణంలో వ్యాపారులు ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ వార్డు సెక్రటరీలు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దోచి ఘాట్ మంజూరు చేసి ఉపాధిని మెరుగుపరచాలి



## - అన్నమయ్య జిల్లా కలెక్టరుకి రజకుల వినతి

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లె సమీపంలోని బికే పల్లి గ్రామం,నీరుగట్టువారిపల్లిలో నివసించు రజకులు గత 25 సంవత్సరాల నుండి రజక వృత్తి చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామని జిల్లా కలెక్టరుకి విన్నవించారు.సోమవారం అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లె కలెక్టరేట్లో పిజిఆర్ఎస్ కార్యక్రమంలో రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ముసలికుంట నాగయ్య,రజక సంఘాల నాయకులు ముదిమడుగు రామ్మూర్తి,కలిచెర్ల రామ్మూర్తిల సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరుకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రజక వృత్తి కొనసాగించడానికి సరైన సదుపాయాలు లేక చాలా ఇబ్బంది పడుతున్నామని తెలిపారు.ఇందులో భాగంగా దోబీ ఘాట్ కావాలని పిజిఆర్ఎస్ ద్వారా పలుమార్లు ఆర్జీ పెట్టుకున్నామని గుర్తుచేశారు.దీనిపై స్థానిక తహసిల్దార్ తమ అభ్యర్థనపై సర్వే నెంబరు 440లో 2 ఎకరాల 55 సెంట్లు,మరో సర్వేనెంబర్ 579 ఒకటో లెటర్ 50 సెంట్లు మరియు 579 రెండో లెటర్ 50 సెంట్లు స్థలము సేకరించి,సబ్ కలెక్టరుకిప్రతిపాదనలుపంపియున్నారని తెలిపారు. సబ్ కలెక్టర్ ఈ స్థలాన్ని పరిశీలించి ఆమోదం తెలిపి అన్నమయ్య జిల్లాకలెక్టరుకి ప్రతిపాదనలు పంపియున్నారు.కలెక్టర్ పరిశీలించి దోబీ ఘాట్ మంజూరు చేసి రజకులకి ఉపాధి అవకాశాలకు మెరుగుపరచాలని,అలాగే బిసి కార్పొరేషన్ ఈడి జయ సింహకు వినతిపత్రం అందజేశారు.

రాష్ట్రంలో రజకులపై జరుగుతున్న దాడులు అరికట్టాలి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రజకులపై దాడులు రోజురోజుకు పెరుగుతున్నాయని ఈ నేపథ్యంలో ప్రభుత్వం రజకులకు బిసి రక్షణ చట్టం తీసుకొచ్చి,భద్రత కల్పించడంతో పాటు, బాధితులకు న్యాయం చేయాలని కొరుతూ మదనల్లె రజక సంఘాల నాయకులు ముది మడుగు రామ్మూర్తి, కలిచర్ల రామ్మూర్తిలు విజ్ఞప్తి చేశారు.కేవలం కుల వృత్తిని నమ్ముకుని జీవనం సాగిస్తున్న రజకులకు రాజకీయ అండదండలు కొరవడటంతో అభద్రత నడుమ,భయం గుపల్లో జీవనం సాహిస్తున్న పరిస్థితులు దర్పణం పడుతున్నాయి.ఇందుకు మహిళపై కత్తితో దాడి చేసిన సంఘటనతో పాటు, నాగర్ కర్నూల్ జిల్లా,కుమ్మెర గ్రామం రజకులపై రెడ్ల క్రూర దాడిలో నిందితులను వెంటనే అరెస్టు చేసి చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు బి.చంద్ర, డి.చంద్రశేఖర్, మోహన్, ఎం.చంద్రశేఖం ్,శ్రీనివాసులు ,మునిరత్నంలు పాల్గొన్నారు.

# రైతాంగానికి బడ్జెట్ నందు ప్రాధాన్యత ఇవ్వకుండా మోసం చేసిన కూటమి ప్రభుత్వం

## సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి టి.కృష్ణప్ప



**బి.కొత్తకోట,మేజర్న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిపయ్యావుల కేశవ్ ఫిబ్రవరి 14న అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్ నందు రైతాంగానికి ప్రాధాన్యత నివ్వకుండా, ముఖ్యంగా కౌలు రైతులకు తీవ్ర నిరాశకు గురి చేయడాన్ని నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సమితి పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా, సిపిఐ,రైతుసంఘం ఆధ్వర్యంలో సోమవారం బి. కొత్తకోట మండల కార్యాలయం ముందర నిరసన తెలిపి,తహాసిల్దార్ బావా జన్కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి టి.క్రిష్ణప్ప ,నియోజకవర్గపు కార్యదర్శి ఎస్. మనోహర్ రెడ్డిలు మాట్లాడుతూ; మొత్తం రూవ 3.33 లక్షల కోట్ల రాష్ట్ర బడ్జెట్లో వ్యవసాయ,వ్యవసాయ అనుబంధ రంగాలకు కేవలం రూవ 53,752 కోట్లు మాత్రమే కేటాయించడం గ్రామీణ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసే విధంగా ఉందని అన్నారు. అలాగే అన్నదాత సుఖీభవ' పథకానికి గతంలో రూవ 9,400 కోట్లు ఉండగా, ప్రస్తుతం రూవ 6,660 కోట్లకు తగ్గించారని,రాష్ట్రంలో మెజారిటీ భూములు సాగు చేస్తున్న కౌలు రైతుల ప్రస్తావనే ఈ బడ్జెట్లో లేకపోవడం దురదృష్టకరమన్నారు. వడ్డీ రాయితీకి రూవ 2,000 కోట్లు అవసరమైతే కేవలం రూవ 250 కోట్లు, ధరల స్థిరీకరణ నిధికి రూవ 3,000 కోట్లుఅవసరమైతే కేవలంరూవ500 కోట్లు మాత్రమే కేటాయించారని ఆవేదన చెందారు. ఉచిత పంటల బీమాను ఎత్తివేయడం, ప్రకృతి విపత్తుల సహాయ నిధికి నిధులు సున్నాగా వుండటం వల్ల రైతులు అభద్రతకు గురవుతున్నారని,పశుసంవర్ధక, మత్స్య,ఆక్వా, సెరికల్చర్ వంటి ఉపాధినిచ్చే రంగాలకు ఆశించిన ప్రాధాన్యత లభించలేదన న్నారు.రాష్ట్ర మొత్తం బడ్జెట్లో వ్యవసాయ, అనుబంధ రంగాలకు 50%, వ్యవసాయరంగానికే ప్రత్యేకంగా కనీసం 10% నిధులను కేటాయించాలని,గత మరియు ప్రస్తుత సంవత్సర అన్నదాత సుఖీభవ పథకం బకాయిలు సుసుమారు రూవ27,500 కోట్లు తక్షణమే విడుదల చేయాలని,భూమి లేని కౌలు రైతులకు రావాల్సిన సుమారు రూవ 3,500 కోట్ల బకాయిలను వెంటనే వారి ఖాతాల్లో జమ చేయాలని,ఎన్నికల వాగ్దానం మేరకు నూతన కౌలు చట్టాన్ని తీసుకురావాలని, ధరల స్థిరీకరణకు రూవ 3,000 కోట్లు,వడ్డీ రాయితీకి రూవ 2,000 కోట్లు మరియు ఉచిత పంట బీమాకు రూ॥ 2,000 కోట్లు కేటాయించాలని,మైనర్ ఇరిగేషన్ పనులకు కనీసం రూవ 5,000కోట్లుకేటాయించాలని,రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని, నిర్వాసితుల సమస్యలు పరిష్కరించేందుకు నిధులుకేటాయించాలని, ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలకు తక్షణమే ఎక్స్ గ్రేషియా చెల్లించి వారిని ఆదుకోవాలని,కేంద్ర బడ్జెట్లో వ్యవసాయరంగానికి నిధులు పెంచేలా ఒత్తిడి తేవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రైతు సంఘం మండల నాయకులు పి. నారాయణస్వామి, గంగన్న,శంకర, నరసింహులు,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

**సంబేపల్లి మేజర్న్యూస్ :** సంబేపల్లి మండలం ఎర్రగుంట సమీపంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల విద్యాలయంలో జరిగిన ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు చీఫ్ సూపర్డెంట్ సునీత తెలిపారు. సోమవారం జరిగిన ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షకు 363 మంది విద్యార్థులకు గాను 360 మంది హాజరయ్యారని ముగ్గురు విద్యార్థులు గైరహాసురైనట్లు తెలిపారు. సంబేపల్లి మండలం లోని నాలుగు కళాశాలల విద్యార్థులు చిన్నమండెం మండలంలోని రెండు కళాశాలల విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. విద్యార్థులు సరైన సమయానికి పరీక్షలకు హాజరయ్యే విధంగా ప్రభుత్వం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించారు.పరీక్ష కేంద్రంలో తాగునీటి వసతి ఏర్పాటుచేసి వైద్యం కోసం ఆరోగ్య కార్యకర్తస్త్ర అందుబాటులో ఉంచారు.

# గాలేరు నగరి ప్రాజెక్టుకు నిధులు కేటాయించకపోవడం గర్హనీయం



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :** గాలేరు - నగరి సుజల స్రవంతి పేరు మాత్రం ఉచ్చరిస్తూ, ప్రాజెక్టు రెండవ దశ నిర్మాణంలో భాగమైన రాజంపేట, కోడూరు నియోజకవర్గాల పరిధిలోని నిర్మాణ పనులకు 2026-27 రాష్ట్ర వార్షిక బడ్జెట్లో కూడా నిధులు కేటాయించకపోవడం అత్యంత గర్హనీయ మని సాగునీటి రంగం విశ్లేషకులు తుంగా. లక్ష్మీనారాయణ విమర్శించారు. చిట్వేలి మండలం వెంకట్రాజుపల్లిలో మలిశెట్టి జతిన్ అధ్యక్షతన జరిగిన రైతుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. గాలేరు - నగరి ప్రాజెక్టును 1989లో రూ.1,296 కోట్ల వ్యయం అంచనాతో రూపొందించి, నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కడప జిల్లా బాకరాపేట సమీపంలో ఉద్దిమడుగు సాగరంకు, నాటి చిత్తూరు జిల్లా కరకంబాడి వద్ద శ్రీనివాస సాగరం కు పునాది రాళ్ళు వేశారని, 35 సంవత్సరాలు గడిచినా ఉద్దిమడుగు, కరకంబాడి మధ్య భాగంలో ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రభుత్వం పూర్తిగా విస్మరించడం దుర్మార్గమని లక్ష్మీనారాయణ వ్యాఖ్యానించారు. కోడూరు నియోజకవర్గం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సొంత జిల్లా తిరుపతి పరిధిలోనే ఉన్నది. శాసనసభ్యుడు జనసేన - ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, అధికారంలో ఉన్న కూటమి లో భాగస్వామి బిజెపి, పార్లమెంటు సభ్యుడు మిథున్ రెడ్డి వైఎస్సార్సిపి, రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలన్నింటినీ ఈ ప్రాంత ప్రజలు అంద`రిస్తూనేఉన్నా అభివృద్ధి మాత్రం శూన్యం అన్నారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మంగంపేట గ్రే బెరైటీస్ మైన్ మాఫియా దోపిడీకి కేంద్రంగా మారిందని, ఈ ప్రాంతంలో పుష్కలంగా లభించే ఎర్రచందనం మాఫియా గ్యాంగ్స్ దోపిడీకి నిలయం అన్నారు. ఒకనాడు భూగర్భ జలాలు పుష్కలంగా లభించే కోడూరు ప్రాంతం పండ్లతోటలు, వాణిజ్య పంటలతో పచ్చగా కళకళలా దేదని, అడవులు పలచబడి, పర్యావరణ మార్పుల వల్ల వర్షాలు సకాలంలో కురవడం లేదు అన్నారు. అకాల వర్షాలు, ఈ ప్రాంతానికి జీవనాధారమైన గుంజన నదికి ప్లాస్ ఫ్లండ్స్ సమస్యలతో పాటు భూగర్భ జలాలు దారుణంగా క్షీణించిపోయాయి అన్నారు. కొన్ని గ్రామాల పరిధిలో వెయ్యి అడుగుల లోతున బోర్లు వేసినా నీళ్లు పడని దుస్థితి నెలకొన్నదని, అత్యధిక ప్రజానీకానికి వ్యవసాయమే జీవనధారం అన్నారు. సేద్యం చేసుకుని జీవనం సాగించడం దుర్లభంగామారడంతో గణనీయమైన సంఖ్యలో గల్ఫ్ దేశాలకు వలస వెళ్లారని తెలిపారు. ఈ సమస్యలు రాష్ట్ర, కేంద్రప్రభుత్వాలకుపట్టకపోవడం ప్రజాస్వామ్య వ్యవస్థకే తీరని అపచారమని లక్ష్మీనారాయణ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నగరిపాడు గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్మలిశెట్టిరాహుల్,వెంకటయ్య పాల్గొన్నారు.

# సంపతికోటలో శ్రీ చౌడేశ్వరి దేవి విగ్రహ ప్రతిష్ఠ పూజలు

**పెద్ద తిప్ప సముద్రం, మేజర్ న్యూస్ :** పెద్దతిప్ప సముద్రం మండలం సంపతి కోట గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి ఆలయంలో సోమవారం మంగళవారం రెండు రోజులు పాటు వైభవంగా పూజా కార్యక్రమాలునిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. సోమవారం జరిగినపూజా కార్యక్రమంలో భాగంగా మొదట గణపతి పూజ. గంగపూజ తో పాటు వివిధ పూజలను నిర్వహించారు. అదే విధంగా మంగళవారం బ్రహ్మ ముహూర్తంలో విగ్ర ప్రాణ ప్రతిష్ట. స్వస్తి పుణ్య హవాచకం. ఆలయ ప్రవేశం. రక్షాబాంధనం. నవగ్రహ కలస స్థాపన. నవగ్రహ హోమం. కలశా భిషేకం. అమ్మవారికి అమృతాభిషేకం ఈ సంద ర్భంగాఅమ్మవారికి వివిధ పుష్పాలతో అలంకరించి విశేష పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు. వైభవంగా జరిగే విగ్రహ ప్రతిష్ట పూజా కార్యక్రమాలకుహాజరైనభక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ కార్యనిర్వహకులు తెలిపారు.



## వైయస్ భాస్కర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు



తొండూరు మేజర్ న్యూస్ : తొండూరు మండలం మల్లెల గ్రామానికి చెందిన గౌరీగాళ్ల పుల్లయ్య వైఎస్ఆర్సిపి నాయకుడు వై య స్ భాస్కర్ రెడ్డి జన్మదిన సందర్భంగా సోమవారం హైదరాబాదులో వైయస్ భాస్కర్ రెడ్డి నివాసంలోకలిసి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## బిల్ గేట్స్‌ను దూషించి రాక్షసానందం పొందుతున్న వైసీపీ

### – టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లెల లింగారెడ్డి




ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బిల్ గేట్స్ బిల్ గేట్స్ ను దూషించి రాక్షసానందం పొందుతున్నారని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే మల్లెల లింగారెడ్డి విమర్శించారు. సోమవారం స్థానిక ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆహ్వానం మేరకు మైక్రోసాఫ్ట్ అధినేత, ఫౌండేషన్ ద్వారా సహాయం అందిస్తున్న బిల్ గేట్స్ ఆంధ్రప్రదేశ్ పర్యటనకు వచ్చిన నేపథ్యంలో ఆయన వ్యక్తిగత జీవితం గురించి వైసీపీ వారు విమర్శలు చేయడం వారి అవివేకమన్నారు. ఈ చర్యలను ఖండిస్తున్నామన్నారు. అదే విధంగా ఇటీవల శాసనమండలి లో వైసీపీ ఎమ్మెల్సీలు వారి పాలనలో జరిగిన తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారాన్ని తప్పు దోవ పట్టించే క్రమంలో వెంకటేశ్వర స్వామి వారి చిత్రపటాన్ని చెప్పులు, బూట్లతో పట్టుకోవడం, నిరసన అనంతరం ప్రక్కకు స్వామి వారి ఫోటోను విసిరేయడం దుర్మార్గమన్నారు. అదేవిధంగా హెరిటెజ్ కు తిరుమల లడ్డూ కు ఎటువంటి సంబంధం లేదని గుర్తు చేశారు. హెరిటేజ్ సంస్థ అవినీతి పెట్టుబడులతో ఎదగలేదని వివరించారు. హెరిటేజ్ సంస్థ తిరుమల తో పాటు మరే ఇతర ఆలయాలకు పాలు కానీ నెయ్యి కానీ సరఫరా చేయదని గుర్తుంచుకోవాలన్నారు. కేవలం కులాల, మతాల మధ్య చిచ్చుపెట్టే ధోరణి లో వైసీపీ రాజకీయాలు చేస్తోందని ప్రజలు గమనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు టప్పా మహబూబ్ బాష తదితరులు పాల్గొన్నారు.

## లింగాలలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు



లింగాల మేజర్ న్యూస్ :- లింగాల మండలంలోని లింగాల గ్రామంలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు మాట్లాడుతూ, విద్యార్థులు మొత్తం 120 మంది విద్యార్థులు ఉండగా, వారిలో1 11 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. మరో 9 మంది విద్యార్థులు గైర్హాజరైనట్టు వెల్లడించారు. విద్యార్థుల పరీక్షల నిర్వహణకు సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా తగిన చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. జూనియర్ కాలేజీ పరీక్షల సందర్భంగా వైద్య శిబిరాన్ని కూడా ఏర్పాటు చేసినట్లు సిహెచ్‌ఓ రంగనాథ్ తెలిపారు. పరీక్షలు ప్రారంభమైన మొదటి రోజు కాలేజీని సందర్శించి, మెడికల్ ఆఫీసర్ (ఎంఓ) నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని పరిశీలించారు. లింగాల డీడీఓ ఆదేశాల మేరకు కాలేజీ ప్రాంగణంలో కొనసాగుతున్న శిబిరాన్ని పర్యవేక్షించి, విద్యార్థులకు అవసరమైన ఓఆర్ఎస్ ప్యాకెట్లు మరియు మెడికల్ కిట్ అందుబాటులో ఉండేలా అలాగే 108 వాహనం కూడా అందుబాటులో ఉంచామని తెలిపారు.

## ప్రారంభమైన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: ఇంటర్ మీడియట్ పరీక్షలు సోమవారం ప్రొద్దుటూరు పట్టణంలో ప్రారంభమయ్యాయి. పరీక్షల కోసం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాల, శ్రీ విద్యా జూనియర్ కళాశాల, విజ్ఞాన్ జూనియర్ కళాశాల, శ్రీదీప్తి జూనియర్ కళాశాల, అభ్యాస్ జూనియర్ కళాశాల, శ్రీగీతం మహిళా జూనియర్ కళాశాల, నారాయణ జూనియర్ కళాశాల లను సెంటర్లను ఏర్పాటు చేశారు. కాగా ఈ పరీక్షలు మార్చి 18వ తేది వరకు పరీక్షలు జరగనున్నాయి. మొదటి రోజు తెలుగు, సంస్కృతం, ఉర్దూ పరీక్షలు నిర్వహించారు. పరీక్షలను పురస్కరించు కుని పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షా కేంద్రాల వద్ద గట్టి పోలీసు భద్రత ఏర్పాటు చేశారు.



# పెరుగుతున్న ఉష్ణోగ్రతలు..

### – శీతల పానీయాలను ఆశ్రయిస్తున్న ప్రజలు – జాగ్రత్తలు తీసుకుంటే ఉపశమనం

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** శివరాత్రి నుండి చలి పరారై, ఎండలు పెరుగుతాయని పెద్దలు చెప్పే తరహాలోనే ప్రస్తుతం శివరాత్రి పూర్తయిన 10 రోజుల నుండే ఎండలు మండిపోతున్నాయి. వేడిగాలులు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఎండ వేడిమికి జనాలు అల్లాడి పోతున్నారు. ఉదయం తొమ్మిది గంటలు దాటితే ఉక్కపోత చికాకు తెప్పిస్తున్నది. అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండడం ఆందోళనకు గురిచేస్తున్నది. ఎండవేడిమితో కరెంటు లేకుండా ఇండ్లు, కార్యాలయాల్లో ఉండలేని పరిస్థితి నెలకొన్నది. ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొందడానికి వినియోగించే వస్తువులకు డిమాండ్ పెరిగి పోయింది. గతంలో లాగానే ఈ ఏడాది కూడా ఏసీలు, కూలర్లు, ఫ్యాన్లకు భలే గిరాకీ ఏర్పడింది. పండ్లు, జ్యూస్‌లకు ప్రజలు ఎక్కువ మొత్తం వెచ్చిస్తున్నారు. మరోవైపు వేసవి కాలం ప్రారంభంలోనే ఉష్ణోగ్రతలు దాదాపు 35 డిగ్రీలకు చేరుకోవడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఏప్రిల్, మే నెలల్లో సుమారు 45 నుంచి 48 డిగ్రీల గరిష్ఠానికి ఉష్ణోగ్రతలు చేరుకోవచ్చని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. ఎండ తీవ్రత ఇలాగే ఉంటే ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాలు, ప్రజలకు ఓఆర్ఎస్ ద్రావణాన్ని అందుబాటులోకి ఉంచేందుకు ఏర్పాట్లు చేస్తున్నది.

### తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

వదులు దుస్తులు వేసుకోవాలి. తెలుపురంగు దుస్తులు వేసుకోవడంతో వేడిమి గ్రహించదు. ప్రతి రోజూ ఐదు నుంచి 6 లీటర్ల నీటిని తాగాలి. వీలైనంత వరకు నీడలో ఉండే ప్రయత్నం చేయాలి. వడదెబ్బ తగిలి సొమ్మసిల్లి పడిపోయి నప్పుడు వెంటనే శరీరాన్ని తడిగుడ్డతో తుడిచి దగ్గరలో ఉన్న దవాఖానలో ప్రథమ చికిత్స చేయించాలి..చంటి పిల్లలను బయటికి తీసుకువెళ్లేటప్పుడు గొడుగు, తాగునీటిని అందుబాటులో ఉంచుకోవాలి. ఎక్కువగా చల్లని పదార్థాలను తీసుకోవద్దు. బయటి పదార్థాలను తినడంతో డయేరియాకు దారి తీస్తుంది. కొబ్బరి నీళ్లు, మజ్జిగ, పండ్ల రసం తీసుకోవాలి.

### ద్రవ పదార్థాలు తీసుకోవాలి..

రోజు రోజుకూ ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు ద్రవ పదార్థాలను తీసుకోవడం చాలా మంచిది. పండ్లు, జ్యూస్‌లు ఎక్కువగా తీసుకోవాలి. వీలైనంతగా నీడ పట్టున ఉండాలి. రోజు కనీసం 5 నుంచి 6 లీటర్ల నీటిని తాగాలి. నల్లటి దుస్తులు ధరించొద్దు. చిన్న పిల్లలకు ఎక్కువగా ద్రవపదార్థాలను అందించాలి.

### మేలు చేసే కీరదోస..

వేసవికాలం వచ్చిందంటే చాలు శరీరానికి చలువ చేసే వాటిపై జనం



ఎక్కువగా దృష్టి సారిస్తుంటారు. ప్రస్తుతం ఎండలు మండుతున్నాయి. ఎండవేడిమి నుంచి ఉపశమనం కోసం పండ్లు, పండ్ల రసాలను తీసుకుంటున్నారు. వీటితోపాటు దోసకాయల వైపు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు. కీరదోస.. ఆరోగ్యానికి భరోసానిచ్చే దివ్య ఔషధం. దోసలో పుష్కలమైన పోషకాలు ఉండడంతో శరీరానికి ఎంతో మేలు చేస్తుంది. పొటాషియం, మెగ్నీషియం అధికంగా ఉండడంతో రక్తపోటు తో బాధపడే వారి శరీరానికి నీటిని, లవణాలను అందించడంలో చక్కని పాత్ర పోషిస్తుంది. కీరదోసలో 95శాతం నీరు ఉండడంతో డీహైడ్రేషన్ సమస్య రాదు. వాతావరణం వేడిగా ఉన్న రోజుల్లో ఏవైనా ఆకుకూరల రసంలో కలిపి జ్యూస్ తీసుకుంటే చలువ చేస్తుంది. తీవ్రమైన ఎండతో చర్మం కమిలిన చోట రాస్తే చల్లగా ఉంటుంది.

### – మార్కెట్లోకి పేదోడి ఫ్రిజ్

ఎండాకాలం ప్రారంభమైందంటే ప్రతి ఒక్కరికీ చల్లనినీరు కావాల్సిందే. ధనవంతులు, మధ్యతరగతి వారు రిఫ్రిజిరేటర్‌లోని నీరు తాగడం సర్వసాధారణం. కానీ పేదవారికి చల్లని నీరు కావాలంటే పేదోడి ఫ్రిజ్ అయిన మట్టికుండలను ఆశ్రయించాల్సిందే. ఎండలు మండుతున్న నేపథ్యంలో మార్కెట్‌లో మట్టికుండల విక్రయాలు జోరందుకున్నాయి. కుండలతోపాటు మట్టి గ్లాసులు, మట్టి బాటిళ్లు, రాజస్థానీ, ఆదిలాబాద్ రంజాన్లు అందుబాటులో ఉన్నాయి.

### కొబ్బరి బొండాలకు భలే గిరాకీ..

ఎండతాపాన్ని తట్టుకునేందుకు ప్రజలు వివిధ రకాల పానీయాలను సేవిస్తున్నారు. అందులో కొబ్బరిబొండాలు అంటే ఇంకా చెప్పనక్కర్లేదు. ఎండాకాలం మొదలుకావడంతో కొబ్బరిబొండాలకు గిరాకీ అమాంతం పెరిగింది. నిజామాబాద్ నగరంలోని మార్కెట్ నుంచి బస్టాండ్ రోడ్డులో వెలసిన కొబ్బరి బొండాల దుకాణాల వద్ద సందడి మొదలైంది. డీహైడ్రేషన్ బారినుంచి కాపాడే కొబ్బరిబొండాన్ని తాగేందుకు ప్రజలు మక్కువ చూపుతున్నారు.

# అఖిల భారత రెడ్డి సంఘంలో పలువురు నియామకాలు...

- అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు ఏ.సి. వెంకటరమణారెడ్డి
- జమ్మలమడుగు నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులుగా సిరమ్మగారి గోపాల్ రెడ్డి
- తొండూరు మండలరైతు విభాగం అధ్యక్షులుగా కంబం వెంకటకృష్ణారెడ్డి
- జమ్మలమడుగు మహిళా విభాగం అధ్యక్షురాలుగా కర్నాటి లక్ష్మీదేవి
- రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి
- రాష్ట్ర రైతు విభాగం ఉపాధ్యక్షులు మంచాల సుధాకర్ రెడ్డి

దువ్వూరు, మేజర్ న్యూస్ : అఖిల భారత రెడ్డి సంఘంలో పలువురిని నియమించినట్లు అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర రైతు విభాగం ఉపాధ్యక్షులు మంచాల సుధాకర్ రెడ్డి లు తెలిపారు.సోమవారం వారు మాట్లాడుతూ అఖిల భారత రెడ్డి సంఘంలో పలువురిని నియమించి వారికి నియామక పత్రాలు అందజేసినట్లు తెలిపారు.అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులుగా ఏ.సి. వెంకటరమణారెడ్డి,జమ్మలమడుగు నియోజకవర్గం రైతు విభాగం అధ్యక్షులుగా సీరమ్మ గారి గోపాల్ రెడ్డి , తొండూరు మండలం రైతు విభాగం అధ్యక్షులుగా కంబం వెంకట కృష్ణారెడ్డి , జమ్మలమడుగు మహిళా విభాగం అధ్యక్షురాలుగా కర్నాటి లక్ష్మీదేవి లను నియమించినట్లు జగన్మోహన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి లు తెలిపారు.ఈ సందర్భంగా రెడ్డి సంఘం రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ వివిధ పదవులు పొందిన వారికి అఖిల భారత రెడ్డి సంఘం తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తమ నాయకత్వంలోరాష్టంలో రెడ్డి యువత, మహిళాలు ఐక్యంగా ముందుకు సాగి, సమాజాభివృద్ధి దిశగా మరింత కృషి చేస్తారని



మనస్ఫూర్తిగా ఆశిస్తున్నామని తెలిపారు. రెడ్డి సమాజం ఐక్యమే మన బలం మన సేవా ప్రయాణం విజయవంతం కావాలని హృదయ పూర్వకంగా కోరుకుంటున్నానని తెలిపారు. పదవులు పొందిన వారు మాట్లాడుతూ మా మీద నమ్మకంతో పదవులు ఇచ్చినందుకు రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురుకూటి రామభూపాల్ రెడ్డి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పొన్నపురెడ్డి శకుంతలరెడ్డి, రాష్ట్ర రైతులువిభాగం ఉపాధ్యక్షులు మంచాల సుధాకర్ రెడ్డి, రాష్ట్ర, జిల్లాల, నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.




## కార్పొరేషన్ అధికారులు చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలి

కడప మేజర్ న్యూస్ : దీక్షలో కూర్చున్న కార్మికులకు ఏమి జరిగినా కార్పొరేషన్ అధికారులు బాధ్యత వహించాలి. మున్సిపల్ కార్మికుల న్యాయబద్ధమైన సమస్యలను పరిష్కరించాలి. ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం.ఓబులేసు యాదవ్ డిమాండ్ 4వ రోజుకు చేరిన మున్సిపల్ కార్మికుల ఆమరణ నిరాహార దీక్షలకు ఆర్ఎస్ఎఫ్ సంఘీభావం కార్పొరేషన్ అధికారులు చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని,దీక్షలో కూర్చున్న కార్మికులకు ఏమి జరిగినా కార్పొరేషన్ అధికారులు బాధ్యత వహించాలని,కార్మికుల న్యాయబద్ధమైన సమస్యలను పరిష్కరించాలని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం.ఓబులేసు యాదవ్ డిమాండ్ చేశారు . సోమవారం కడప కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న మున్సిపల్ కార్మికులకు ఆర్ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సాయి, జిల్లా అధ్యక్షులు వంశీ యువ న్యాయవాది వర కుమార్ సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా డి.యం.ఓబులేసు యాదవ్ మాట్లాడుతూ అకారణంగా విధుల నుండి తొలగింపబడిన మున్సిపల్ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని,60 సంవత్సరముల వయస్సు పైబడిన వారి స్థానంలో వారి వారసులకు ఉద్యోగం కల్పించాలని,ఆప్కాస్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రతతో పాటు కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ గత నెలలో 23 రోజులపాటు రిలే నిరాహార దీక్షలు కొనసాగించారని, ప్రభుత్వం ఏమాత్రం స్పందించకపోవడంతో గత మూడు రోజులుగా ఆమరణ నిరాహార దీక్షలో చేస్తున్నారని తెలిపారు.ఈ ఆమరణ నిరాహార దీక్షల్లో ఒక మున్సిపల్ కార్మికురాలు తీవ్ర అనారోగ్యానికి గురైన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం సబబు కాదని, కడప నగరంలోని 5 లక్షలకు పైన ఉన్న ప్రజల మానప్రాణాలను ఆరోగ్యాలను కాపాడుతూ ప్రధాన భూమిక పోషిస్తున్న కార్మికుల పట్ల కమిషనర్ ఇతర ఉన్నతాధికారులు వివక్షను చూపడం సరికాదని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ వెంటనే కార్మికులతో చర్చలు జరిపి వారి న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరించాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమంగా చెప్పడతామని దానికి బాధ్యత కడప కమీషనరే వహించాలని హెచ్చరించారు

## సాయి డిగ్రీ కళాశాలలో ఫైనలియర్ విద్యార్థులకు మార్గదర్శక శిక్షణ

రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్. ఆంధ్ర రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నాంది ఫౌండేషన్ సహకారంతో సాయి డిగ్రీ కళాశాలలో ఫైనల్ ఇయర్ విద్యార్థుల కోసం ఒక వారం పాటు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో విద్యార్థులకు ఇన్ట్రా పర్సనల్ స్కిల్స్, కమ్యూనికేషన్ , సాఫ్ట్ స్కిల్స్, అలాగే పర్సనాలిటీ డెవలప్మెంట్ వంటి అంశాలలో ప్రాయోగికంగా, అనుభవాధారితంగా శిక్షణ అందిస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు ఉద్యోగావకాశాలకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవడంతో పాటు, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు , వృత్తిపరమైన ప్రవర్తనలో మెరుగుదల సాధిస్తారని నిర్వాహకులు తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఏపీ ఎస్ ఎస్ డి సి వారు మా కళాశాలను ఎంపిక చేసి, మా విద్యార్థులకు శిక్షణ అందించడం గర్వకారణమని కళాశాల ప్రిన్సిపాల్ ముత్యాల పెంచలయ్య తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమం ఈ సోమవారం నుంచి ప్రారంభమై వారం రోజుల పాటు కొనసాగుతుందని ఆయన వివరించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం అకాడమిక్ జ్ఞానం మాత్రమే కాకుండా, కమ్యూనికేషన్, వ్యక్తిత్వ వికాసం , ప్రవర్తనా నైపుణ్యాలలో కూడా దృఢంగా ఉండాలి. అలాంటి సమగ్ర అభివృద్ధి కోసం ఈ శిక్షణ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. మా కళాశాల విద్యార్థులు ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకొని తమ భవిష్యత్తును మరింత విజయవంతంగా తీర్చిదిద్దుకుంటారని ఆశిస్తున్నామని అన్నారు.



# జిల్లా పోలీస్‌శాఖ అభివృద్ధి పనులకు ఆర్థిక సహకారం

### - ప్రముఖ రియలర్టర్ టీకేఎన్ రూ.10 లక్షల విరాళం

### - ఏఎస్పి వెంకటాద్రికి చెక్కు అందజేసిన కృష్ణప్ప నాయుడు

మదనపల్లె,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి పట్టణ పరిధిలో పోలీస్ శాఖకు సంబంధించి జరుగుతున్న అభివృద్ధి పనుల కోసం ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి టి.కృష్ణప్పనాయుడు (టీకేఎన్) రూ.10 లక్షల విరాళాన్ని అందజేశారు.సోమవారం డీఎస్పీ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ వెంకటాద్రిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.అన్నమయ్యజిల్లా కేంద్రంగా మదనపల్లి ఏర్పాటయ్యాక,పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై చర్చించారు.ఈ సందర్భంగా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో చేస్తున్న నిర్మాణాలు,అభివృద్ధి పనులకు తనవంతు సహకారంగా రూ.10లక్షలు ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు టి.కృష్ణప్పనాయుడు తెలిపారు.అక్కడికక్కడే రూ.10లక్షల చెక్కును,టూ టౌన్ సీఐ మహమ్మద్ రఫీ,సీఐ మోహన్ సమక్షంలో అడిషనల్ ఎస్పీ వెంకటాద్రికి అందజేశారు.ఈ సందర్భంగా టీకేఎన్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా కేంద్రంగా మదనపల్లిను ఏర్పాటు చేసినందుకు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా కేంద్రంలో ప్రభుత్వశాఖల



కార్యాలయాలు,ట్రాఫిక్ నియంత్రణ కోసం,రోడ్లు వెడల్పు,శాంతి భద్రతల కోసం అవసరమైన సీసీ కెమెరాలు,డ్రోన్ కెమెరాలు,ఇతర అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్న నేపథ్యంలో సామాజిక బాధ్యతతో తనవంతు ఆర్థిక సహాయం అందించినట్లు టీకేఎన్ తెలిపారు.శాంతి భద్రతల పరిరక్షణ,ప్రజల శ్రేయస్సు కోసం పోలీస్ శాఖ ముఖ్య భూమిక పోషిస్తుందని ఆయన స్పష్టం చేశారు.

# వాట్సాప్ ప్రభుత్వ సేవలపై ప్రజలలో అవగాహన కల్పించాలి

### - అభివృద్ధి పథకాలు,పనులను నాణ్యతతో అమలు చేయాలి

### - అధికారులకు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ దిశా నిర్దేశం

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : వాట్సాప్ ద్వారా ప్రజలకు అందించే సేవలపై ప్రజలను అవగాహన పెంచాలని,ప్రభుత్వం అమలు చేసే అభివృద్ధి పథకాలు,పనులను త్వరితగతిన,నాణ్యతతో అమలు చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు.సోమవారం సాయంత్రం మదనపల్లి కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో వివిధ మండలాల తహశీల్దార్లు,మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులతో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రజల నుండి వివిధ రకాల సేవలపై తీసుకున్న అభిప్రాయాలు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర,పిజిఆర్ఎస్ ద్వారా అందిన అర్జీలు,వాట్సాప్ ద్వారా సేవలు,సమగ్ర కుటుంబ సర్వే,పీఎం కుసుం,పీఎం సూర్య ఘర్,స్వామిత్వ,వికసిత్ భారత్ జి రామ్ జి పనులు,హౌసింగ్,రీసర్వే స్వర్ణాంధ్ర కేపిఐలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ త్వరితగతిన పూర్తిచేయాలని రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. జిల్లాలో అమలు చేస్తున్న ఎంఎస్ఎంఈ పార్కులు,పర్యాటక సంబంధిత ప్రధాన ప్రాజెక్టులు మరియు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు సంబంధించి పెండింగులో ఉన్న భూసేకరణను త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు.జాతీయ రహదారులకు సంబంధించిన భూసేకరణలో పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు.పిజిఆర్ఎస్ ద్వారా అందే ఫిర్యాదులపై త్వరితగతిన చర్యలు చేపట్టి నాణ్యతతో పరిష్కరించాలని ఆదేశించారు.హౌసింగ్ శాఖపై సమీక్షిస్తూ ఎన్టీఆర్ హౌసింగ్- ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద నిర్మిస్తున్న ఇళ్లను త్వరితగతిన పూర్తి చేయాలని హౌసింగ్



శాఖ అధికారులను మరియు సిబ్బందిని ఆదేశించారు.వాట్సాప్ ద్వారా ప్రజలకు అందించే సేవలపై ప్రజల్లో అవగాహన పెంచాలని ఆదేశించారు.సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమంలో మంచి పురోగతి సాధించాలని జిఎస్ డబ్ల్యూఎస్ శాఖ అధికారులను మరియు సిబ్బందిని ఆదేశించారు.ప్రజల నుంచి వివిధ అంశాలపై తీసుకున్న అభిప్రాయాలను సమీక్షించుకొని ప్రజలకు అందించే సేవల నాణ్యతను పెంచాలని ఆదేశించారు.పీఎం సూర్య ఘర్ మరియు పిఎం కుసుం కార్యక్రమంలో పురోగతి సాధించాలని విద్యుత్ శాఖ మరియు ఎంపీడీవోలు సమన్వయంతో పనిచేసి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు.రీసర్వే ఫేస్ -2,ఫేస్ -3 పనులలో జాయింట్ ఎల్ పిఎం సమస్యలు తలెత్తకుండా నాణ్యతతో పూర్తి చేయాలన్నారు. స్వామిత్వ పనులలో పురోగతి సాధించాలని ఆదేశించారు.వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉల్లాస్ అక్షర ఆంధ్ర కార్యక్రమంలో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో డిఆర్ఓ మధుసూదన్ రావు,వివిధ శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన

కడప క్రైమ్ మేజర్ న్యూస్ : కడప నగరం చిన్నచౌక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్టీసీ బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్ వద్ద సోమవారం చిన్నచౌక్ ఎస్ఐ రాజరాజేశ్వర్ రెడ్డి రోడ్డు భద్రత పై వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీట్ బెల్ట్ ధరించాలని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు. మైనర్ లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వకూడని, మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వాహనాలు సీజ్ చేయడంతో పాటు వారిపై కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. కంపెనీ ఫిట్టెడ్ సైలెన్సర్లు కాకుండా మార్చివేసి అధిక శబ్దం వచ్చి ధ్వని కాలుష్యం కలిగించే ఇతర సైలెన్సర్లు బిగించి నడిపే ద్విచక్ర వాహనదారులు పట్టుపడితే స్వాధీనం చేసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. యువత ఓవర్ స్పీడ్, ర్యాష్, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసి ప్రమాదాల బారిన పడుతున్నారని, డ్రైవింగ్ లో సెల్ ఫోన్ మాట్లాడటం ప్రమాదకరమని తెలిపారు. మద్యం



సేవించి వాహనాలు నడపకూడదని చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత గా రోడ్డు ప్రమాదాల నియంత్రణ కు సహకరించాలని ఎస్.ఐ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.




# వైయస్ భాస్కర్ రెడ్డి 76వ జన్మదిన సందర్భంగా దివ్యాంగులకు జమ్మలమడుగు హృషికేశవరెడ్డి గృహోపకరణాల వితరణ

## పులివెందుల నియోజకవర్గ ప్రగతి రథసారథి వైయస్ భాస్కర్ రెడ్డి మహోన్నత వ్యక్తి

### – మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్

పులివెందుల మేజర్ న్యూస్: పులివెందుల పట్టణంలోని ముద్దనూరు రోడ్డు నందు ఉన్న వికలాంగుల కమ్యూనిటీ భవనం నందు వైయస్ భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మాట్లాడుతూ ,, అందరికీ ఎప్పుడూ అందుబాటులో ఉండే నిరాడంబరుడు, నిత్యకృషీవలుడు, పులివెందుల ప్రగతి ప్రదాత వైయస్ భాస్కర్ రెడ్డి ఆయురారోగ్యాలతో జీవించి, మరింతమంది బడుగు, బలహీన వర్గాలు, నిరుపేదల, అభాగ్యుల వికలాంగుల ఆశాజ్యోతి గా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని, ఆయన అన్ని విఘ్నాలు వీడి, త్వరలోనే పులివెందుల ప్రజాక్షేత్రంలో అడుగు పెట్టాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నట్లు, భాస్కర్ రెడ్డి జన్మదినశీ, పులివెందుల నియోజకవర్గంలోని, ప్రతి కార్యకర్తకు పర్వదినంలాంటిదని, ఆయన సేవాతత్పరతను అందరూ స్ఫూర్తిగా తీసుకొని, నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని మున్సిపల్ చైర్మన్ వలెపు వరప్రసాద్ పేర్కొన్నారు.

వైఎస్ఆర్సిపి సీనియర్ నేత వైయస్ భాస్కర్ రెడ్డి 76వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జమ్మలమడుగు హృషికేశవరెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని ముద్దనూరు రోడ్డులో గల వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ తదితరులు భాస్కర్ రెడ్డి జన్మదినోత్సవ కేక్ కట్ చేసి దివ్యాంగులకు అందించారు. అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జమ్మలమడుగు సీనియర్ నాయకులు, పార్టీ జిల్లా మున్సిపల్ కన్వీనర్ వల్లంబాయి హృషికేశవరెడ్డి ఆర్థిక సహకారంతో 25 మంది దివ్యాంగులకు గృహోపకరణాలైన స్టీల్ క్యారియర్లు ప్లేట్లు వితరణగా అందించారు. ఈ సందర్భంగా కడప ఎంపీ తండ్రి భాస్కర్ రెడ్డి జన్మదిన కానుకగా దివ్యాంగులకు చేయూత నందించిన హృషి కేశవరెడ్డిని పలువురు అభినందించారు. ఈకార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, కార్యదర్శి సునీల్, వైయస్సార్సీపి దివ్యాంగుల విభాగం నియోజకవర్గ కన్వీనర్ చాగలేటి భాస్కర్, బీసీ విభాగం నాయకులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆక్కులగారిపల్లెలో విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

లింగాల మేజర్ న్యూస్ :- లింగాల మండలంలోని ఆక్కులగారిపల్లె గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన సాకలి వృత్తిదారుడు తొండూరు వీరప్ప (56) ఆదివారం రాత్రి దోబీఘాట్‌కు వెళ్లి పనిచేస్తున్న సమయంలో స్టార్టర్ బాక్స్ పగిలి విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. వీరప్ప రాత్రి దోబీఘాట్ వద్దనే నిద్రపోయి ఉంటాడని భావించిన కుటుంబ సభ్యులు పెద్దగా పట్టించుకోలేదు. అయితే సోమవారం ఉదయం దోబీఘాట్ వద్ద



అతను కదలికలేక పడి ఉండటాన్ని గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న కుటుంబ సభ్యులు మృతదేహాన్ని చూసి కన్నీరుమున్నీరుగా విల పించారు. సమాచారం అందుకున్న ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డి ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. గ్రామంలో ఈ ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.

# ఆంబోతు రాంబాబు అంటూ కేకే చౌదరి ఫైర్

## – రైల్వే కోడూరు కు వచ్చి నువ్వా మాట్లాడేది ప్రజలు బుద్ధి చెప్పిన మీరు మారరా

## – ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖాది చైర్మన్ కేకే చౌదరి..

చిట్వేలి, మేజర్ న్యూస్ ; ఆంబోతు రాంబాబు అంటూ కేకే చౌదరి ఘాటుగా ఫైర్ అయ్యారు. రైల్వే కోడూరు నియోజకవర్గంలో వైసీపీ మాజీ నేత రాంబాబు చేసిన ప్రతికూల ప్రచారానికి టిడిపి నేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖాదీ చైర్మన్ ఘాటు విమర్శలు చేశారు. సోమవారం, చిట్వేలి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కస్తూరి కోటేశ్వర చౌదరి, మాట్లాడుతూ అభివృద్ధిలో పోటీ పడాల్సిన నేతలు పెద్దంతరం లేకుండా ఇస్తాను చారంగా నోటికొచ్చిన మాటలు మాట్లాడే సంస్కృతి రాంబాబు నేర్చుకోవడం శోచనీయమన్నారు. రాష్ట్రం అభివృద్ధి వైపు వెళ్లాలని అహర్నిశలు కృషి చేసే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎక్కడ మీరు ఎక్కడ అనే ప్రశ్నించారు. రాజధాని అమరావతి అభివృద్ధి వైపు వెళుతుంటే ఓర్వలేని బుద్ధి మీ వైసీపీ వారిదని విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అని ఆలోచించకుండా ఆయన తల్లిని రిసెప్షన్ రహితంగా మాట్లాడడం నోటి విరోచనాలు వచ్చినట్లుగా మాట్లాడింది కాక తప్పు చేస్తే నేను తప్పు చేశానని పశ్చాత్తాప పడాలి అలాంటిది రైల్వే కోడూరు మాజీ ఎమ్మెల్యే రైల్వే కోడూరు నియోజకవర్గానికి పిలిపించి మరి మాట్లాడిస్తే ఎన్డీఏ ప్రభుత్వం భయపడుతుం దనుకున్నారా భయపడదు ఆనాడు మీరు దాడి చేసినప్పుడు అప్పట్లో ఉన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, అది తప్పు అని చెప్పాల్సింది పోయి మీరు మాట్లాడండి అని చెప్పేటువంటి నాయకుడు మీ నాయకుడు జగన్మోహన్ రెడ్డి, అని అలాంటి సంస్కృతి మా నాయకుడు చంద్రబాబు నాయుడు, కు లేదని సంస్కారం నేర్పించి చిన్న కార్యకర్తకు కూడా మంచి అన్న పదానికి మారుపేరుగా పార్టీలో అందరికీ క్రమశిక్షణతో కూడిన మాటలు చెప్పిన నాయకుడు చంద్రబాబు నాయుడు, అని ఆయన అన్నారు. విచ్చలవిడిగా నోరు పారేసుకుంటే రాష్ట్ర ప్రజలు మీకు రెండు ఒకట్లు ఇచ్చారు. ఇలాగే మీ ప్రవర్తన రాష్ట్రంలో కొనసాగితే 2029కి మీకు ఒక్కటే దిక్కు అవుతుందని ఘాటుగా విమర్శించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకువెళ్లాలని రాష్ట్ర ముఖ్యమంత్రి, చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, సూపర్ సిక్స్ చెప్పిన హామీలను నెరవేర్చేందుకు కృషి చేస్తుంటే రాష్ట్ర ప్రజలు ఆనందంగా పరిపాలన ఉంది అని ప్రతి ఒక్క అధికారి



ప్రతి ఒక్క కుటుంబంలోని ప్రజలు ప్రశాంతంగా ఉన్న రాష్ట్రాన్ని అలజడి చేస్తూ మీ మాటల గారడీతో రాష్ట్ర ప్రజలను తప్పుదారి మళ్లించే విధంగా మీ ప్రయత్నాలకు చెక్ పెట్టే రోజు దగ్గర్లోనే ఉందన్నారు. మంత్రి నారా లోకేష్ రెడ్బుక్ అంశంపై స్వష్ఠత ఇచ్చారు. రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకువెళ్లాలని ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు రోడ్ మ్యాప్ అని ముందుకు వెళుతుంటే లేస్తే నోటికి వస్తే రెడ్బుక్కు తప్ప మరి ఏది మీకు గుర్తుకు రాదా అని విమర్శించారు. అవునులే నిజం ఎందుకంటే మీరు ఎప్పుడైనా నిజం మాట్లాడితే కదా మీ నాయకుడు కానీ మీ సహకర నాయకత్వం నడవడికల్లో మార్పు రావడానికి ముందున్న నాయకుడు మంచివాడు అయితే మీ నోటి గుండా మంచి మాటలు వచ్చేవి అలాంటివి మాట్లాడండి అని ప్రోత్సహించే మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, పరిస్థితి రాష్ట్ర ప్రజలే బుద్ధి చెబుతారని తెలియజేశారు. మా ఇంటి పై దాడి చేశారు. మాపై దాడి చేశారు. మా ఆడవాళ్ళ పై దాడి చేశారు. అని చెబుతున్నావే మీ నాయకుడు దాడులు చేయించిన నాడు ఈ మాటలు ఎక్కడికి వెళ్లాయని ఆయన ప్రశ్నించారు. మాట జారేటప్పుడు ఎవరిని మాట్లాడుతున్నాం తల్లి ఎవరికైనా తల్లి అన్న కనీస జ్ఞానం కూడా లేని ఆంబోతు రాంబాబు, మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఎద్దేవ చేశారు. ఈ పాత్రికేయుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కాకర్ల నాగార్జున నాయుడు, ప్రధాన కార్యదర్శి అనంత యాదవ్, మండల ఉపాధ్యక్షులు కొండా వెంకటేష్, మండల టిడిపి కమిటీ సభ్యులు టిడిపి నాయకులు ఏదోటి రాజశేఖర్ , టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

## – అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సూచనలు

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : మదనపల్లి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం,పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ తోపాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి,జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు,రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్,ఏడి సర్వే భరత్ కుమార్,జిఎస్ డబ్ల్యూఎస్ లక్ష్మీపతి ఆయా శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.ఇందులో భాగంగా ప్రజల నుండి 348 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి పిజిఆర్ఎస్ అర్జీలకు సంబంధించి ఉన్నతాధికారులతో సమీక్ష చేస్తున్నారన్నారు.జిల్లా అధికారులు అర్జీలను సకాలంలో పరిష్కరించాలని,ఆయా శాఖల పరిధిలో పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ పై ఆడిట్ నిర్వహించాలన్నారు. అర్జీదారులతో నేరుగా మాట్లాడాలని,పెండింగ్ ఆడిట్ పూర్తి చేయాలన్నారు.జిల్లా అధికారులు వారి పరిధిలో ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.డివిజన్, నియోజకవర్గ,మండల స్థాయి ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన మండలాలను,గ్రామాలలో పర్యటించి అక్కడి సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు.జిల్లాలోని ఆయా శాఖల అధికారులు వారికి కేటాయించిన లక్ష్యాలను చేరుకునే విధంగా అధికారులు క్రమశిక్షణతో పని చేయాలని తెలిపారు.



### ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు..

చౌడేపల్లి మండలం దిగువపల్లి పంచాయతీ పరిధిలోని అప్పినేపల్లి గ్రామానికి చెందిన ఎం.చిన్న రెడ్డప్ప నాయుడు తన భూమికి సంబంధించి సాంకేతిక లోపం వల్ల సమస్య వచ్చిందని మెట్టకు బదులు పట్టాగా మార్చి వన్ బి,అడంగల్ మంజూరు చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ కు విన్నవించుకున్నారు.కురబల కోట మండలం నందిరెడ్డి గారి పల్లి పంచాయతీకి చెందిన యస్.ముంతాజ్ ఇంటికి దారి లేక అవస్థలు పడుతున్నామని న్యాయం చేయాలని విన్నవించుకున్నారు.పెద్దతిప్ప సముద్రం మండలం కందుకూరు గ్రామపంచాయతీ పరిధిలో సర్వేనెంబర్ 1469లో గల సాగుభూమిలో బోరు వేసి 18 హెచ్.పి విద్యుత్ కనెక్షన్ ట్రాన్ఫర్ కొరకు ఏపీ ఎస్పీడీసీఎల్ మదనపల్లి వారి పేరిట డబ్బులు చెల్లించడం జరిగిందని,అధికారులు ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేయలేదనిఈ విషయమై మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు.ఈ సమస్యలన్నీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా,మండల స్థాయి అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రామానాయక్ తండా సంఘమిత్ర చేతివాటం

### - గ్రూపు సభ్యుల నుండి అదనపు వసూళ్లు

### - ఏపీఎంకి ఫిర్యాదు చేసిన పలువురు మహిళలు

పెద్దమండ్యం,మేజర్ న్యూస్ : తంబళ్లపల్లె నియోజకవర్గం,పెద్దమండ్యం మండలం,రామానాయక్ తండా సరస్వతి వీవో సంఘమిత్ర బుక్కే తిరుపాల్ నాయక్ చేతివాటం ప్రదర్శిస్తున్నారని పలు మహిళా సంఘాల సభ్యులు ఆరోపించారు.ఇందులో భాగంగా సోమవారం వెలుగు ఏపీఎంకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2002 సంఘమిత్రగా పనిచేస్తున్నాడని ఇతని ఆధ్వర్యంలో 22 గ్రూపులు ఉన్నాయి.ఇతను చదువు రాని వారిని గ్రూప్ లీడర్లుగా పెట్టుకొని పొదుపు డబ్బులు కట్టకుండా ఎన్నో సంవత్సరాలుగా అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు.ఇక్కడ నివసించే వారందరూ చదువురాని గిరిజన మహిళలని,ఇతని మీద పెద్దమండ్యం మండలం సిసి,ఏపీఎంకి ఎన్నోసార్లు ఫిర్యాదు చేశామన్నారు.ఇతను రామ నాయక్ తాండా వివో అధ్యక్షురాలిగా పాపులమ్మ అనే మహిళను నియమించి చాలా రోజులుగా అవినీతి చేస్తున్నాడన్నారు.ఇతని మీద ఒక కమిటీ వేసి సభ్యురాలు అందరితో విచారణ చేయిస్తే అతని అవినీతి భాగోతం బయటపడుతుందని పేర్కొన్నారు.లోన్ తీసుకున్న ప్రతి మహిళ 2000 ఇవ్వాలని,ఆఫీసులో డబ్బులు కట్టాలని ప్రతిమహిళ దగ్గర మరోసారి రూ.2 వేలు డబ్బులు వసూలు చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేస్తారు.చదువురాని మహిళలు గ్రూప్ డబ్బులు కట్టాలని వెళితే వాళ్ల దగ్గర డబ్బులు తీసుకొని డబ్బులు కట్టకుండా స్వాహా చేశాడన్నారు.ఇతను గ్రూపులో ఏదైనా బీమా పథకాలు మహిళలు కట్టుకుంటే వాటికి నామినీగా వాళ్ల కుటుంబం వారి పేరు ఇతను పెట్టుకుంటాడన్నారు.రామా నాయక్ తండా చెందిన ఒక వ్యక్తికి చంద్రన్న బీమా వస్తే ఆ డబ్బులు వీరి కుటుంబం పేరు మీద నామినీ పెట్టుకొని ఆ డబ్బులు స్వాహా చేశాడన్నారు.గోనుపోతులల్లి లో భార్యాభర్తలిద్దరూ చనిపోతే అప్పుడున్న ప్రభుత్వం భీమ మంజూరు చేస్తే నామిని వీరి తమ్ముడు అకౌంట్ పెట్టి డబ్బులు డ్రా చేశారని,ఇతని కూతురు పెండ్లి అయిపోయి వారి సొంత ఊరు ఎన్ఓపల్లి తండాలో అడ్రస్ అన్ని ఉన్న రామానాయక్ తాండ శ్రీలక్ష్మి గ్రూపులో లోన్ తీసుకున్నాడన్నారు.ఇలాంటివి ఎన్నో బయటపడని అవినీతులకి పాల్పడుతున్నాడని,ఇతని మీద తగిన చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు.

## అర్హులకు 2 ఎకరాల భూమి, ఇంటి స్థలం ఇవ్వాలి

### - అట్లూరు ఎమ్మార్వోకు వినతి పత్రం అందించిన వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు



అట్లూరు, మేజర్ న్యూస్: అట్లూరు మండల తహసీల్దారు కార్యాలయ ఆవరణం లో సోమవారం అట్లూరు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండలంలోని అర్హులైన పేదలకు ప్రభుత్వ వ్యవసాయ ఇవ్వాలని కోరుతూ ధర్నా నిర్వహించారు అనంతరం అట్లూరు మండల తాహసీల్దారు సుబ్బలక్షుమ్మ ను కలిసి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి చాంద్ భాషా , అట్లూరు మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు స్వప్న , రమణయ్య లు మాట్లాడుతూ అట్లూరు మండలంలో అనేక సర్వే నంబర్ల లలో ప్రభుత్వ భూములు ఖాళీగా వందలాది ఎకరాలు ఉన్నాయని ఈ ప్రభుత్వ భూములు మండలంలోని అర్హాత గల గ్రామాలైన వేమలూరు , దేవనగర్, ఎస్ వెంకటాపురం , ఉప్పుటూరు , తూడూరు , చెండువాయి , మలినేని పట్నం, మద్దూరు , చెన్నేపల్లి ,గుజ్జులవారిపల్లి , బెడుసుపల్లి , కోనపల్లి ,జొన్నవరం ,గంగా నగరం ,కుంభగిరి ,తంబలగొంది , వరికుంట , ముత్తుకూరు ,కొండూరు , కమలకూరు ,వలసపాలెం , కామసముద్రం ,కాటంవారి పల్లి , దిన్నేమీద పల్లి తదితర గ్రామాలలో ఉన్న అర్హులైన పేదలందరికీ వ్యవసాయ భూమి ,ఇంటి స్థలాలు ఇవ్వాలని తహసిల్దారును కలిసి కోరడం జరిగిందని సమస్యను విన్న తహసీల్దారు అర్హులైన ప్రజలందరికీ తప్పకుండా వ్యవసాయ భూములు ఇంటి స్థలాలను ఇవ్వడం జరుగుతుందని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సరస్వతి ,ఆదిలక్షమ్మ , మౌనిక , సంధ్య , లక్ష్మీదేవి సుభాషిని , రామసుబ్బయ్య, బాలయ్య, ఎల్లయ్య , మండల ప్రజలు పాల్గొన్నారు

## మద్యం తాగి వాహనాలు నడిపితే.. జైలుకే

కలసపాడు మేజర్ న్యూస్ : స్థానిక తెల్లపాడు క్రాస్ రోడ్డు దగ్గర కలసపాడు ఎస్సై సుభాన్ మరియు సిబ్బంది తో వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా నెంబర్ ప్లేట్ లేని వాహనాలు, మైనర్ పిల్లల డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, రికార్డులు లేని వాహనాలను పై చలానాలు విధించడం అయినది. . ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నాగార్జున కానిస్టేబుల్ ,సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ,ఎస్టీల ఆత్మగౌరవ సంక్షేమ చైతన్య సభను జయప్రదం చేయండి

### - ముస్లిం సమైక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ సలావుద్దీన్

### - ఎస్సీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎన్ రాజా

కడప టౌన్, మేజర్ న్యూస్: ఎస్సీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 12 వ తేదీన కడప లో జరగబోయే ఎస్సీ, ఎస్టీల ఆత్మగౌరవ సంక్షేమ చైతన్య సభ కరపత్రాలు నగరంలోని డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ విగ్రహం వద్ద సోమవారం విడుదల చేశారు.ఈ సంధర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ సంఘ సేవకులు, ముస్లిం సమైక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ సలావుద్దీన్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు గడిచిన ఎస్సీ, ఎస్టీలు ఇప్పటికీ కూడా కూడు,గూడు,గుడ్డ కోసం పోరాటాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అన్ని కులాలు, జాతులు, వర్గాల వారు అభివృద్ధి చెంది, వివిధ రంగాలలో, రాజకీయాల్లో ముందు వుంటూ ఆదిపత్యం వహిస్తున్నారన్నారు. మన యస్సీ,యస్టీలు మాత్రం ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నట్టు ఊరికి దూరంగా అభివృద్ధికి నోచుకోని విధంగా ఉన్నారని తెలిపారు.ఎన్నో సమస్యల కొరకు తరతరాల నుండి పోరాడి పోరాడి అలసిపోతున్నారని, ఇప్పటికీ యస్సీ,యస్టీల కుల వివక్షత పోలేదన్నారు.దళితుల ఆరాధ్య దైవం ప్రపంచ మేధావి అయిన మహనీయులు డా.బాబా సాహెబ్ అంబేద్కర్ అన్ని కులాలతో సమానంగా యస్సీ, యస్టీలు విద్యా, ఉద్యోగం, రాజకీయం అన్ని రంగాలలో అభివృధి చెందాలని భారత రాజ్యాంగంలో యస్సీ, యస్టీలకు ప్రతీకగా రిజర్వేషన్లు కల్పించారన్నారు. ఎస్సీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎన్.రాజా మాట్లాడుతూ యస్సీ, యస్టీల అభివృద్ధి సంక్షేమం కాగితాల మీదే కాకుండా, జీవితాలలో కనిపించాలి. అందరి తరుపున యస్సీ సంక్షేమ సంఘం ప్రతి విషయంలో మీతో కలసి పోరాటాలు చేయటానికి సిద్దంగా ఉన్నామని ఈ సందర్భంగా తెలిపారు. యస్సీ, యస్టీ ల సంక్షేమ అభివృద్ధి కోసం, ప్రభుత్వ



పథకాల కోసం, రాజకీయ హక్కుల అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడటానికి సిద్ధంగా ఉందన్నారు.ఎస్సీ సంక్షేమ సంఘం ఆద్వర్యంలో యస్సీ, యస్టీల ఆత్మగౌరవ సంక్షేమ చైతన్య సభను కడప నగరంలో నిరవ్వహించబోతున్నామని చెప్పారు. జిల్లాలోని మేధావులు, ప్రజలు, విద్యార్థులు, యువత, యస్సీ, యస్టీ ల సంఘాల నాయకులు ఆర్టీసి బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్ నుండి హరితా హట్నటల్ వరకు జరగబోయే ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కలమిట్టల విలియం, దళిత భూసాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు పెద్దులపల్లి ఓబుళపతి, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు నరసింహ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కొట్టం సుబ్బారావు, ఎస్సీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఉపాధ్యక్షులు వెంకటసుబ్బయ్య కనకరాజు, యువజన నాయకులు పైఇంటి సునీల్, యస్సీ సంక్షేమ సంఘం నాయకులు, నరసయ్య, శంకర్,కృష్ణ, సుధీర్, కుమార్, రాము, యాదయ్య, భూషణం, పాల్గొన్నారు.

## ప్రజల ప్రశాంతతే ప్రధానం

### - రూరల్ సీఐ నాగభూషణం



రాజుపాళెం, మేజర్ న్యూస్; గ్రామాల్లో ప్రజల ప్రశాంతత ముఖ్యమని ఫ్యాక్షన్ వల్ల కలిగే నష్టాలను ప్రజలు తెలుసుకోవాలని జిల్లా ఎస్పీ ఆదేశాలు మేరకు డిఎస్పివిభు కృష్ణ ఆధ్వర్యంలో పోలీసు కళాజాత ప్రదర్శనను నిర్వహిస్తున్నట్లు ప్రొద్దుటూరు రూరల్ సిఐ నాగభూషణం పేర్కొన్నారు సోమవారం రాత్రి కొర్రపాడు గ్రామంలో కడప పోలీస్ కళా జాగృతి బృందం ఫ్యాక్షన్ వల్ల నష్టాలు సైబర్ నేరాలపై నాటక ప్రదర్శను నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ ప్రజలను ఉద్దేశించి సిఐ మాట్లాడుతూ ఎలాంటి గొడవలు జోలికి పోకుండా ప్రజలు ప్రశాంతంగా ఉండాలని కోరుకుంటున్నామన్నారు అందుకు పోలీస్ శాఖ కృషి చేస్తుందన్నారు చిన్నచిన్న వాటికి తగాదాలు పడకుండా సమాజం అభివృద్ధికి పాటుపడాలన్నారు సైబర్ నేరాలు పట్ల ప్రజల జాగ్రత్తలు అవసరమన్నారు ఈ కార్యక్రమంలో రాజుపాళెం ఎస్ఐ ప్రణయ్ కుమార్ రెడ్డి ఏఎస్ఐ సిద్దయ్య పోలీస్ , ఫ్యాక్షన్ జోన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా ఏపీ ఎన్జీవోస్ జిల్లా మహిళా విభాగం ఎన్నికలు




కడప టౌన్, మేజర్ న్యూస్: కడప ఏపీ ఎన్జీవోస్ కార్యాలయం నందు జిల్లా అధ్యక్షులు బి. శ్రీనివాసులు ఆధ్వర్యంలో మహిళా విభాగం ఎన్నికలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా నందు వివిధ శాఖల్లో పనిచేయుచున్న మహిళలు హాజరు కావడం జరిగింది. మార్చి 8వ తేదీ ప్రపంచ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళలకు గేమ్స్, ఎనిమిదో తారీకు కార్యక్రమం చేసుకొనుట కొరకు జిల్లా మహిళా విభాగమును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.చైర్ పర్సన్ బి. కృష్ణకుమారి,కో చైర్ పర్సన్ డి. విజయనిర్మల దేవి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు వైస్ చైర్ పర్సన్స్ లుగా ఏకే పద్మజ,జ్యోతి మనీ,బి మెర్సీ,బి రాణి,ఎం శాంతి,ఎస్ రాధా,ఎన్ షాహిదా బేగం లు ఎన్నికయ్యారు.కన్వీనర్ సునీత,కో కన్వీనర్ యం.ఈశ్వరమ్మ,జాయింట్ కన్వీనర్ లుగా బి ఈశ్వరమ్మ,ఏ విజయభారతి,ఎం సునీత కుమారి,హిమజ, పి సంటెమ్మ,ఏ మేరీ లు ఎన్నికయ్యారు.ట్రెజరర్ కె.పి ముంతాజ్ బేగం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా చైర్పర్సన్ బి కృష్ణకుమారి మాట్లాడుతూ చైర్ పర్సన్ గా ఎన్నుకున్నందుకు జిల్లా అధ్యక్షులు బి శ్రీనివాసులు,రాష్ట్ర అధ్యక్షులు జేఏసీ చైర్మన్ అలపర్తి విద్యాసాగర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,డిప్యూటీ సెక్రటరీ జనరల్ డివి రమణ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి శ్రీనివాసులు,ఉపాధ్యక్షులు పోలిరెడ్డి ,జిల్లా సంయుక్త కార్యదర్శులు యన్ రాజశేఖర్, డి పద్మనాభ రావు కడప సిటీ అధ్యక్షుడు కె.చిన్నయ్య కార్యదర్శి జి సాంబశివరావు ట్రెజరర్ విజయ్ కుమార్ నవీన్ ఆచారి పాల్గొన్నారు

## రైల్వేకోడూరు నూతన ఎస్సైగా రాజశేఖర్ రెడ్డి



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :తిరుపతిజిల్లా రైల్వేకోడూరు ఈరోజు పోలీస్ స్టేషన్లో సిఐ గారిని కలిసి తదుపరి పదవి బాధ్యతలు స్వీకరించిన రాజశేఖర్ రెడ్డి ఆయన మాట్లాడుతూ రైల్వే కోడూరు మండలంలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మీడియా పరంగా తెలియజేయడం జరిగినది.

# పుల్లంపేట వాసికి డా. ఏ.పి.జె. అబ్దుల్ కలాం అవార్డు

## – ఉత్తమ ఆసుపత్రి పరిపాలనలో రామసుబ్బారెడ్డి కొమ్మన కి గౌరవం

పుల్లంపేట, మేజర్ న్యూస్; ఆరోగ్య రంగంలో విశిష్ట సేవలు అందిస్తూ సమర్థవంతమైన పరిపాలనలో తన ప్రతిభను పుల్లంపేట మండలం బమ్మన వారి పల్లికి చెందిన కొమ్మన వెంకటరమణారెడ్డి కుమారుడు రామసుబ్బా రెడ్డి కొమ్మన చాటుకున్నారు. ప్రతిష్టాత్మకమైన డా. ఏ.పి.జె. అబ్దుల్ కలాం అవార్డు -- బెస్ట్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ ప్రదానం చేయబడింది. భారతదేశ మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తిదాయక జీవితం, దేశసేవ, విజన్ మరియు నిజాయితీకి గుర్తింపుగా ఈ అవార్డు ప్రదానం చేయబడుతుంది. సమాజానికి అంకిత భావంతో సేవలందించే నాయకత్వాన్ని ప్రోత్సహించడమే ఈ పురస్కార లక్ష్యం గా ప్రధానం చేశారు. రామసుబ్బారెడ్డి కొమ్మన ఆసుపత్రి పరిపాలనలో సమర్థవంతమైన నిర్వహణ, రోగి సేవల మెరుగుదల, నాణ్యతా ప్రమాణాల అమలు, సిబ్బంది సమన్వయం మరియు సంస్థ అభివృద్ధి దిశగా విశేష కృషి చేసి ఈ గౌరవాన్ని అందుకున్నారు. వారి నాయకత్వంలో ఆసుపత్రి సేవల ప్రమాణాలు



మరింత మెరుగుపడినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా రామసుబ్బా రెడ్డి కొమ్మన మాట్లాడుతూ, ఈ అవార్డు తమపై మరింత బాధ్యతను ఉంచిందని, ఆరోగ్య రంగంలో మరింత నిబద్ధతతో, క్రమశిక్షణతో , సేవాభావంతో ముందుకు సాగుతానని తెలిపారు. ఈ విజయానికి మార్గదర్శకులైన గురువులు, కుటుంబ సభ్యులు, సహచరులు మొత్తం బృందానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ పురస్కారం ఆరోగ్య సేవల అభివృద్ధికి మరియు సమాజానికి నాణ్యమైన వైద్య సేవలను అందించడంలో మరింత ప్రేరణనిచ్చే గుర్తింపుగా నిలిచింది. ప్రస్తుతం లెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ హైదరాబాద్లో సేవలందిస్తూ, ఆసుపత్రి పరిపాలన రంగంలో తన అనుభవం మరియు నైపుణ్యాలతో సంస్థ అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్నారు.